సాహితీ గత వారం రోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం






: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 290 పేజీలు: 16 వెల: 6.50


## రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధించలేం



### బిల్లుల ఆమోదంపై స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

### రాష్ట్రపతి రిఫరెన్స్‌పై విచారణ జరిపిన ధర్మాసనం

### బిల్లులు దీర్ఘకాలం పెండింగ్ సరికాదు.. పునః పరిశీలనకు పంపకుండా నిలిపివేయరాదు.. అత్యవసరమైతేనే సుప్రీం జోక్యం: సిజెఐ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** పార్లమెంట్ లేదా అసెంబ్లీలు తీర్మానం చేసిన బిల్లులను ఆమోదించడానికి రాష్ట్రపతి లేదా గవర్నర్లకు నిర్దిష్ట గడువు విధించలేమని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. రాష్ట్ర శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో గవర్నర్లకు, రాష్ట్రపతికి న్యాయస్థానం గడువు విధించడంపై.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలకు సుప్రీంకోర్టు సమాధానమిచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200/201 కింద బిల్లులకు అనుమతి ఇవ్వడంపై రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయాలకు న్యాయస్థానం >>2

## పద్మావతి అమ్మవారిని దర్శించిన రాష్ట్రపతి ముర్ము

**తిరుచానూరు, నవంబరు 20 ప్రభాతవార్త :** తిరుచానూరు పద్మావతి అమ్మవారిని భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయ శాఖ కార్యదర్శి శ్రీహరి జవహర్‌లాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు, జెఇఒ వీరబ్రహ్మం, సివిఅండ్ఎస్ఒ మురళీకృష్ణ, అర్చకులు బాబుస్వామి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతంపలికారు. ముందుగా ధ్వజస్తంభానికి నమస్కరించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. తర్వాత ఆశీర్వాద మండపంవద్ద దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ రాష్ట్రపతికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అనంతపురం డిఐజి సీమోషీ ఘోష్, టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, డిఎస్పీ ప్రసాద్, సిఐ సునీల్ కుమార్, ఎవియస్ ధాకృష్ణమూర్తి ఎస్సై సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.




గురువారం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ముర్ము

## టెండర్లు ఎలా కేటాయించారు?

### కల్తీనెయ్యి వచ్చినా కేసు ఎందుకు నమోదు చేయలేదు?

### మాజీ చైర్మన్ సుబ్బారెడ్డిని ప్రశ్నించిన సిట్




**తిరుపతి,నవంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో లడ్డూల తయారీకి 2020-24మధ్యకాలంలో టెండర్లు ఏ ప్రాతిపదికన పిలిచారు,టెండర్లలో పాల్గొన్న డెయిరీ యాజయాన్యం, కాంట్రాక్టర్లు ఎవరు అనే కోణంలో టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సిబిఐ సిట్ అధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఇప్పటికే నిందితుల రిమాండ్ రిపోర్టు ఆధారాలతో గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో సుబ్బారెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించడంవిశేషం. లడ్డూప్రసాదంతయారీలో కల్తీనెయ్యి >>2

# 24 నుంచి 'రైతన్నా.. మీకోసం'

### వ్యవసాయంలో పంచసూత్రాలపై ఏడురోజులపాటు కార్యక్రమాలు

### అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తెద్దాం


### వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



**విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీరైతు ఇంటికి ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది.


ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. "17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకుచెల్లించాం. బిందుసేద్యానికి అధిక ప్రాధాన్యంఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటి >>2



21-11pg2fTV.qxd:21-11pg2fTV.qxd 1/1/02 6:58 AM Page 1





గురువారం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించడానికి వచ్చిన రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలకటానికి వచ్చిన హోంమంత్రి అనిత, మంత్రి రామనారాయణ రెడ్డి, టిటిడి ఇఒ సింఘాల్ తదితరులు

# సమర్థ నాయకుడు మోడీ

## ఆయన సహకారంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

## నితీష్ నేతృత్వంలో బీహార్ కూడా అదే తీరు

### కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారానికి హాజరైన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్



గురువారం పాట్నాలో ఉత్తర ప్రదేశ్ ముఖమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోదీ సహకారంతో ఏపి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని సిఎం చంద్ర బాబునాయుడు అన్నారు. మోడీ బలమైన నాయకుడు అనే భావన ప్రపంచ మంతా ఉందన్నారు.. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది, పెట్టుబడులు పెట్టొచ్చనే ధైర్యాన్ని పారిశ్రా మికవేత్తల్లో కలిగించారన్నారు. బీహార్‌లో ప్రజలు ఇటీవల ఇచ్చిన ఎన్నికల తీర్పు ప్రధాని నాయక త్వాన్ని మరింత బలపరుస్తుందన్నారు.ప్రధాని సహకారంతో నితీష్‌కుమార్ నేతృత్వం బీహార్ అభి వృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలన్ని పర స్పర సహకారంతో అభివృద్ధి సాధిస్తాయనే ఆశా భావాన్ని వ్యక్తం చేసారు. 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. విధ్వంస పాలనకు చరమగీతం పలికారు. 94శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి ప్రభుత్వాన్ని గెలిపిం చారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నారు. బీహార్ సిఎంగా నితీష్ కుమార్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల సిఎంలు, కేంద్ర మంత్రులు, బిజెపి అగ్రనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సిఎంలు యోగి ఆదిత్యనాథ్, దేవేంద్ర ఫడ్నవిస్ లను మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి అర్జున్ రాం మేఘువాల్, బిజెపి అగ్ర నేత రవిశంకర్ ప్రసాద్, బీహార్ రాష్ట్రంలోని బిజెపి, జెడియూకు చెందిన పలువురు నేతలతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎపి అభివృద్ధిలో అందరి సహకారం అవసరమన్నారు.సిఐఐ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ను జయప్రదమైందన్నారు.

45 దేశాల్లో మన సమ్మిట్ చర్చనీయాంశమైందంటే, విశాఖ పేరు మార్మోగుతోందంటే టీం వర్క్‌తోనే ఇది సాధ్యమైంది. ఈ సదస్సులో అర్థవంతమైన, విజ్ఞానవంతమైన చర్చలు జరిపామన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే పారిశ్రామికాభివృద్ధి మీద దృష్టిపెట్టి పనిచేస్తున్నామన్నారు.వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సుతో సంబధం లేకుండానే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎపిపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.. వివిధ దేశాల వారు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలను 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయిందని సిఎం చంద్రబాబు అన్నారు.ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు పాల్గొన్నారు.

# 24 నుంచి 'రైతన్నా.. మీకోసం'

>> వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు సిబ్బందికి కూడా నిర్దేశించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో 'యాక్షన్ ప్లాన్ చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ప్రకృతి సేద్యం... అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలను వివరించాలి**

"రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్దతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసారం రక్షణతో పాటు ఆరోగ్యం కూడా కాపాడుకుంటుంది. ఇప్పటికే ఏపీ ఆహార ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలి. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు ఫలితాలు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతులు ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, 'సేంద్రియ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గడువు విధించలేం

>> ఎటువంటి గడువులను విధించలేమని పేర్కొంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.ఎస్. నరసింహా, జస్టిస్ ఎ.ఎస్. చందూర్‌కర్ ధర్మాసనం.. బిల్లుల ఆమోదంపై గడువును విధించడం రాజ్యాంగానికి వ్యతిరేకం అవుతుందని స్పష్టం చేసింది. బిల్లులను ఆమోదించే విషయంలో గవర్నర్ల చర్యలు న్యాయ సమీక్ష పరిధిలోకి రావని, ఆ బిల్లు చట్టంగా మారిన తర్వాతే న్యాయ సమీక్షను అభ్యర్థించవచ్చని కోర్టు ఉద్ఘాటించింది.తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం గతంలో ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ రాజ్యాంగపరమైన చిక్కులు తలెత్తాయి. ముఖ్యంగా ఆ తీర్పు ద్వారా రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లులు ఆమోదించడానికి గడువు విధించింది. దీంతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరుతూ రిఫరెన్స్ పంపారు. ఆర్టికల్ 361 ప్రకారం రాష్ట్రపతి లేదా గవర్నర్‌లు తమ అధికారాల నిర్వహణ విషయంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరని ఉదహరించారు. అలాగే ఆర్టికల్ 200 కింద బిల్లును తన ముందు ఉంచినప్పుడు.. మంత్రుల మండలి అందించే సహాయం, సలహాకు గవర్నర్ కట్టుబడి ఉంటారా? అని కోర్టును ప్రశ్నించారు.

**గవర్నర్లకు విచక్షణ.. కానీ అపరిమిత అధికారం కాదు**

దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గురువారం రోజు కీలక తీర్పును ఇచ్చింది. ముఖ్యంగా సుప్రీంకోర్టు తన తీర్పులో.. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించి గడువు విధించడం రాజ్యాంగానికి విరుద్ధమని తేల్చి చెప్పింది. అలాగే గవర్నర్ల అధికారాలపై పూర్తి స్పష్టతను ఇచ్చింది. కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని ధర్మాసనం వివరించింది. "గవర్నర్లు తమ అపరిమిత అధికారాలను వినియోగించలేరు. ఆర్టికల్ 200 కింద వారికి విచక్షణ అధికారం ఉంటుంది. కానీ ఆ విచక్షణ హేతుబద్ధంగా ఉండాలి" అని కోర్టు వివరించింది.

# టెండర్లు ఎలా కేటాయించారు?

>> వినియోగించారనే సంచలనంపై సిట్ చేపట్టిన లోతైన విచారణలో క్లైమాక్స్‌లో మాజీ ఛైర్మన్ వైవిని ప్రశ్నించారు. ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్లతో ఎలా పరిచయాలు, ఆ తరువాత కల్తీ నెయ్యి వచ్చిందని తెలిసినా ఎందుకు కేసు నమోదు చేయలేదు అనే కోణంలో ప్రశ్నలు వేసి సమాచారం రాబట్టినట్లు తెలిసింది. ఇప్పటికే సిట్ బృందం టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగం నుండి సేకరించిన సమాచారంతోబాటు వైవి పిఎ చిన్నఅప్పన్న నుండి రాబట్టిన కీలక ఆధారాలతో ఆరుగంటలకుపైగా విచారణ చేశారు. కొన్ని వివరాలు సేకరించారనేది తెలిసింది. చిన్నఅప్పన్నను టిటిడి వ్యవహారాల్లో ఎందుకు కలగజేసుకో మ్మన్నారు, దాని వెనుక లబ్ధి ఏపాటిది అనేవిచారణ చేయడంతో సుబ్బారెడ్డి సాధారణ సమాధానాలు ఇచ్చారనేది తెలిసింది. లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసరఫరా చేయాల్సిన సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది తెలిసినా ఎందుకు ఉదాసీనంగా ఉన్నారనే ప్రశ్నలకు అధికారులు పర్యవేక్షించే వాటిపై బోర్డు కలగజేసుకోలేదనేది ట్విస్ట్ వచ్చిందనేది తెలుస్తోంది. మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించాల్సిన అవసరం ఏముందనేది విచారణ చేపట్టినట్లు సమాచారం.మరీ ఇప్పుడు సిట్ తీసుకోబోయే చర్యలు ఏంటనేది ఉత్కంఠగా మారింది.



సిబిఐ కోర్టునుంచి బయటకు వస్తున్న జగన్ అభిమానులకు అభివాదం చేస్తున్న దృశ్యం

# హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైదారాబాద్‌లోని సిబిఐ స్పెషల్ కోర్టుకు విచారణ కోసం హాజరయ్యారు. గన్న వరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఆయన నేరుగా అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు చేరుకున్నారు. జగన్ కోర్టు హాల్‌లో కేవలం ఐదు నిమిషాలు మాత్రమే కూర్చున్నారు. న్యాయమూర్తి ముందు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీరేమైనా చెప్పదల్చు కున్నారా అని జగన్‌ను సిబిఐ కోర్టు న్యాయమూర్తి అడిగారు. అందుకు జగన్ తరఫు న్యాయవాది నో అని జవాబు చెప్పారు. ఆపై జగన్ వ్యక్తిగత హాజరును న్యాయస్థానం రికార్డు చేసింది. అటెండెన్స్ పూర్తి అయిన తరువాత కోర్టు నుండి జగన్ బయటకు వెళ్లిపోయారు. జగన్ రాక నేపథ్యంతో హైదరాబాద్ నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీగా భద్రత ఏర్పాటు చేశారు. కోర్టుకు వచ్చే 2 మార్గాలను ఆధీనంలోకి తీసుకుని.. న్యాయవాదులకు మాత్రమే లోపలికి అనుమతించారు. కోర్టు ప్రక్రియ పూర్తి కావడంతో ఆయన లోటస్‌పాండ్‌కు బయల్దేరారు. ఈ కేసులో 2013 సెప్టెంబరు నుంచి జగన్ మధ్యంతర బెయిల్‌పై ఉన్న విషయం తెలిసిందే. కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని జగన్ చేసిన అభ్యర్థనను సిబిఐ తీవ్రంగా వ్యతిరేకించింది.

# కోర్టు తీర్పులను కేంద్రం ఉల్లంఘించడం సరికాదు

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకురావడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. కోర్టు తీర్పులను పక్కనబెట్టే అధికారం పార్లమెంట్ కు లేదని పేర్కొంది. ఈమేరకు 2021 లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చట్టంతో ఫిల్మ్ సర్టిఫికేషన్ ట్రైబ్యునల్‌తో పాటు పలు ట్రైబ్యునళ్లు రద్దయ్యాయని మద్రాస్ బార్ అసోసియేషన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ట్రైబ్యునళ్ల సంస్కరణ చట్టం అమలును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో న్యాయస్థానం కొట్టివేసిన చట్టాలకు వాటి నిబంధనల్లో స్వల్ప మార్పులు చేసి కొత్త చట్టాలు తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కేసును విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది కోరగా సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు ప్రాధాన్యతను బట్టి అవసరమైతే తామే విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తామని చెప్పారు. దీంతో ప్రభుత్వ న్యాయవాది విచారణకు వాయిదా కోరగా సిజెఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను పదవీ విరమణ పొందే వరకూ ఈ కేసులో తీర్పు రావద్దని కోరుకుంటున్నారా?' అంటూ ప్రభుత్వ న్యాయవాదిని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను ఉల్లంఘించడం సరికాదని పేర్కొంటూ.. ట్రైబ్యునళ్ల సంస్కరణ 2021 చట్టంలోని కీలక నిబంధనలను కొట్టివేస్తూ సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ తీర్పు వెలువరించారు.

# కట్టలు తెంచుకున్న జగన్ మద్దతుదారుల అభిమానం

**బేగంపేట నవంబరు 20,ప్రభాతవార్త:** అక్రమాస్తుల కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం నగరానికి వచ్చిన వేళ బేగంపేట విమానాశ్రయం వద్ద వైఎస్సార్సీ శ్రేణులు పెద్ద ఎత్తున హంగామా చేసారు.కట్టలు తెంచుకున్న అభిమానంతో వారు విమానాశ్రయానికి ఊహించని స్థాయిలో చేరుకోవడం, సిఎం, సిఎం అంటూ నినాదాలు చేస్తూ విమానాశ్రయంలోనికి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించడంతో ముందుగా పోలీసులు,వైఎస్సార్సీ శ్రేణుల మధ్య తోపులాట చోటు చేసుకుంది.అయినా వైఎస్సార్సీ శ్రేణులు రెచ్చిపోవడంతో పోలీసులు స్వల్పంగా లాఠీ ఛార్జి చేయాల్సి వచ్చింది.గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్న వైఎస్ జగన్ గురువారం ఉదయం గం 10.51నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.ఆయనతో పాటు ప్రత్యేక విమానంలో మాజీ మంత్రులు పేర్నివెంకట్రామయ్య(నాని),ధర్మాన కృష్ణదాస్ తదితరులు రాగా బేగంపేట విమానాశ్రయంలో మాజీ మంత్రులు రామచంద్రారెడ్డి,మేరుగ నాగార్జున,విడదల రజనీ,ఎంపీ ఎస్ వి మోహన్ రెడ్డి,ఎమ్మెల్యేలు పి.రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తదితరులు జగన్‌కు ఘన స్వాగతం పలికారు. జగన్ నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానానికి హాజరవుతున్నారంటూ వైసీపీ నాయకులు క్యాడర్‌కు సమాచారం అందించడంతో పెద్ద ఎత్తున శ్రేణులు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని జై జగన్,సీఎం,సీఎం,రప్పా రప్పా వంటి నినాదాలు చేసారు. ఉదయం గం 10.51నిలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉదయం గం11.11నిలకు బేగంపేట విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానానికి బయలు దేరి వెళ్లారు.

# చుక్కా రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నిరూపించిన విద్యావేత్త చుక్కా రామయ్య అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఐఐటి శిక్షణ ద్వారా దశాబ్దాల పాటు ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ఐఐటి రామయ్యగా గుర్తింపు పొందారన్నారు. చుక్కా రామయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సిఎం శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని ఆకాంక్షించారు.

# దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి మా వద్ద లేరు

## హైకోర్టుకు తెలిపిన పోలీసులు

**విజయవాడ, నవంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** మావోయిస్టులు దేవ్‌జీ,మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుర్చేలా పోలీసులను ఆదేశించాలంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటీషన్‌పై హైకోర్టుకు విచారణ జరిగింది. వారిద్దరూ తమ వద్ద లేదని పోలీసులు ఉన్నత నాయస్థానానికి తెలిపారు. అరెస్ట్ చేసిన ఇతర మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ఆధారాలను కోర్టు ముందు ఉంచాలని పిటీషనర్లను హైకోర్టు ఆదేశించింది. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్ స్టేట్ మెంట్ ఇచ్చారని పిటీషనర్‌తరపు న్యాయవాది తెలిపారు.ప్రెస్ స్టేట్‌మెంట్‌ను కోర్టు ముందు ఉంచుతామన్నారు. ఇరువైపులా వాదనలువిన్న హైకోర్టు తదుపరివిచారణను శుక్రవారం వాయిదా వేసింది.

# నేడు పుట్టపర్తి రానున్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్

**పుట్టపర్తి, నవంబరు 20, ప్రభాతవార్త:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాలుపంచుకునేందుకు శుక్రవారం పుట్టపర్తికి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఆయన ప్రత్యేక విమానంలో ఉదయం 09:15 గంటలకు పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయంకు చేరుకుంటారని, అక్కడి నుండి ప్రత్యేక కాన్వాయ్‌లో 09:25 గంటలకు సత్యసాయి ప్రశాంతి నిలయం చేరుకుంటారన్నారు. 09:30 గంటలకు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకొని ముంబాయికి తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

# రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం!

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి తుఫాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని విజయవాడ (అమరావతి) వాతా వరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత 48గంటల్లో ఇది పశ్చిమ వాయవ్యదిశగా కదులుతూ వాయు గుండంగా బలపడే అవకాశముందని పేర్కొంది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగు తోంది. దీని ప్రభావంతో గురువారం ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో శుక్ర,శని ఆదివారాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు, వచ్చే మంగళవారం కొన్ని చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# కెటిఆర్‌పై విచారణకు అనుమతించిన గవర్నర్

## ఫార్ములా ఇ-కార్ రేసులో ఎ-1గా కెటిఆర్, ఎ-2గా అర్వింద్ కుమార్

### విచారణ అనంతరం చార్జిషీటు దాఖలు

**హైదరాబాద్,నవంబర్20:** ఫార్ములా ఈకార్ రేసు కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించడానికి గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ గురువారం అనుమతి ఇచ్చారు. నిధుల దుర్వినియోగంపై విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏసీబీ త్వరలో కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేయనుంది. విచారణ తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేటీఆర్ ప్రజాప్రతినిధిగా ఉన్నందున్న ఆయనపై చర్యలకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సానుకూలంగా స్పందించారు. కేటీఆర్‌పై విచారణకు అనుమతి ఇచ్చారు.కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ అరెస్ట్‌పై మీడియాతో మాట్లాడుతూ..2018లో ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్‌ను అమెండ్ చేశారు. ఏ మంత్రిమీద విచారణ చేయలన్నా.. విచారణకు ముందు గవర్నర్ అనుమతి తీసుకోవాలి. విచారణ తర్వాత ఛార్జ్‌షీట్ వెయ్యాలన్నా గవర్నర్ అనుమతి తీసుకోవాలి. విచారణకు ముందు గవర్నర్ అనుమతి తీసుకున్నాం. ఛార్జ్‌షీట్ ఫైల్‌చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం పంపించాం. 3 నెలలు అవుతున్నా గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. గవర్నర్ అనుమతి లేకుండా కెటిఆర్‌ను అరెస్ట్‌చేసినా.. కేసుపెట్టినా పది నిమిషాలల్లో ఆయనకు బెయిల్ దొరుకుతుంది. కేసు నుంచి తప్పించుకోవడానికి దారి దొరుకుతుంది అని అన్నారు. ఇప్పుడు కెటిఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి లభించింది.ఫార్ములా ఈకార్ రేసింగ్‌పై 2022 అక్టోబరు 25న ఒప్పందం కుదిరింది. ఫార్ములాఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్ జెన్, మున్సిపల్ శాఖలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు హైదరాబాద్‌లో నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్ర వరి 10,11 తేదీల్లో నెక్లెస్‌రోడ్‌లో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. తదుపరి ఏడాది 10వ సీజన్ నుంచి ఏస్ నెక్ట్స్ జెన్ అకస్మాత్తుగా తప్పుకుంది. దాంతో ప్రమోటర్ గా హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)నే పాత్ర పోషించాలని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు.ఈ నేపథ్యంలో 2023 అక్టోబరు 54.88 కోట్లను ఫార్ములాఈ ఆపరేషన్స్ సంస్థకు హెచ్‌ఎండీఏ నేరుగా బదిలీ చేసింది. ఈ వ్యవహారమే ఇప్పుడు ఈ మొత్తం వివాదానికి తెరలేపింది.

## రాష్ట్రంలో ఫిన్లాండ్‌లోని 'ఆట ఆధారిత అభ్యాసం'

# ప్రయోగాత్మకంగా అమలు

## జిల్లాకో అంగన్‌వాడీలో చేపట్టనున్న విద్యాశాఖ

### ఫిన్లాండ్‌లో పర్యటన వివరాలు వెల్లడించిన ఐఎఎస్ అధికారుల బృందం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఫిన్లాండ్ లోని 'ఆట ఆధారిత అభ్యాసం' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. జిల్లాకు ఒక అంగన్‌వాడీలో ఫిన్నిష్ పూర్వ శిశువిద్య అమలుకు సహకారం అందించేందుకు ఫిన్నిష్ నేషనల్ ఏజెన్సీ ఫర్ ఎడ్యుకేషన్(ఈడీయూఎఫ్ఐ)ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ కార్యదర్శి కోన శశిధర్ అధ్వర్యంలో ఐఎఎస్‌లు నారాయణ, భరత్‌గుప్తా, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, గణేష్‌కుమార్‌లతో కూడిన బృందం ఇటీవల ఫిన్లాండ్ పూర్వ శిశువిద్య విధానం అమలుతో భవిష్యత్ తరాలకు మెరుగైన పునాదులు వేయడానికి మార్గం సుగమం అవుతుందని అధికారుల బృందం పేర్కొంది. ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు ఈ విధానం దోహదపడుతుందని వెల్లడిం చింది. 'ఫిన్లాండ్‌లో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఐదేళ్ల మాస్టర్ డిగ్రీ విద్యార్హత తప్పనిసరి. తనిఖీలు, ర్యాంకింగ్ లాంటి వ్యవస్థలు ఉండవు. ఉపాధ్యాయులు తమ భోధనా విధానాలు,మూల్యాంకనాలను వారే నిర్ణయించుకునే స్వయం ప్రతిపత్తి ఉంది. ప్రామాణిక పరీక్షలు లేని మూల్యాంకన విధానం లాంటి అంశాలు విధ్యార్థి మనోవికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. హెల్సింకి విశ్వవిద్యాలయం లోని ప్లేపుల్ లెర్నింగ్ సెంటర్,వర్జియోక్యూలా డేకేర్ సందర్శనలు'ఆట అనేది అభ్యాసానికి మాధ్యమం,విరామం కాదు.'అనే సూత్రాన్ని రుజువు చేశాయి. పూర్వ శిశువిద్యలో 'డాన్సింగ్ మౌస్ ఎమోషన్ బోర్డు' లాంటి సాధనాలు పిల్లల భావోద్వేగ పరిశీలనకు అద్భుతంగా ఉపయోగపడుతున్నాయి.

ప్రిన్సిపల్‌కు పూర్తి పరిపాలనా అధికారం ఉంటుంది. మున్సిపాలిటీలు కేవలం నిధులు, మౌలిక సదుపాయాలకే పరిమితమవుతాయి'అని పేర్కొంది. 'హెల్సింకిలోని ఊడి గ్రంథాలయం అమరావతిలో ఏర్పాటు చేసే నాలెడ్జ్ హబ్‌కు ఒక బెంచ్ మార్కుగా నిలుస్తుంది.ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ఇన్నోవేషన్ స్ప్రింట్‌లు, డిజైన్ ఫ్యాక్టరీ నమూనా ఆధారంగా ప్రయోగాత్మకంగా ప్రోటోటైపింగ్ హబ్‌లన ఏర్పాటు చేయడానికి సంస్థలను గుర్తించాం.

ఫిన్నిష్ నేషనల్ ఏజెన్సీ ఫర్ ఎడ్యుకేషన్ మద్దతుతో అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధిలో మార్పులు తీసుకురానున్నాం. యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ హెల్సింకిలో కళల విద్యలో ఉత్తమ పద్దతులు,స్టూడియో ఆధారిత భోధన,మెంటార్‌షిప్ శిక్షణ,ఆల్టో యూనివర్సిటీలో డిజైన్ ఫ్యాక్టరీలో విభాగాల అనుసంధానం, ఓపెన్ ప్రోటోటైపింగ్ ల్యాబ్స్,స్టార్టప్‌లకు మెంటారింగ్ వ్యవస్థలపైన అధ్యయనం చేశాం' అని తెలిపింది.

## వారం - వర్జ్యం

21-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
కృ.పాద్యమి మ.2.47
అనూరాధ మ.1.55, అనూరాధ కార్తె
వర్జ్యం : రా.9.11-9.58
దు.ఉ.8.14-8.59,
2) మ.12.17-1.02
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రత్యర్థి వర్గం బలహీనపడుతుంది. భూవివాదాల నుండి బయట పడతారు. వస్త్రలాభం కల్గుతుంది.

**వృషభం:** కొత్త వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రులతో ఇష్టా గోష్ఠిని సాగిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** వివాహ యత్నాలు ఫలిస్తాయి. పెద్దవారికి సంబంధించిన విషయాలను పునః పరిశీలించుకుంటారు.

**కర్కాటకం:** సెంటిమెంట్లకు ప్రాధాన్యత నిస్తారు. దీర్ఘకాలిక సమస్యలకు గాను పరిష్కార మార్గాలు లభిస్తాయి.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ముఖ్యమైన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. వాహన సౌఖ్యం కల్గుతుంది.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి పథంలో ఉంటాయి. ఉద్యోగులకు కార్యాలయంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన ప్రయత్నాలలో పురోగతి ఉంటుంది.

**వృశ్చికం:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. నిష్కారణమైన చికాకులు తప్పకపోవచ్చు. మిత్రుల నుండి సాయం పొందుతారు.

**ధనుస్సు:** నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు సమర్థవంతంగా ఎదుర్కొంటారు. పన్నులను సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** అహంభావ ధోరణిని విడనాడి సహోద్యోగులతో స్నేహభావంతో మెలగండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం:** వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. సమయానికి నిద్రహారాలు వుండవు. కొన్ని నిబంధనలను అతిక్రమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-11Pg3exHMNWJQECTLKR.qxd:21-11Pg3exHMNWJQECTLKR.qxd 1/1/02 7:13 AM Page 1





## సికింద్రాబాద్ నుండి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మీదుగా సికింద్రాబాద్ నుంచి అయోధ్య కాశీ బైద్యనాథ్ ధామ్ పుణ్యక్షేత్ర పేరుతో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. పూరీ కోణార్క్ గయ వంటి ప్రఖ్యాత పుణ్య క్షేత్రాలు ఈ ప్యాకేజీలో ఉన్నాయి. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. తొమ్మిది రాత్రులు/ 10 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది.జనవరి 21వ తేదీన సికింద్రాబాద్ నుండి ఈ భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 714 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్ 237, 3ఏసీ 425, 2ఏసీ 52. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ కు ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్‌లల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.తొలుత పూరీ జగన్నాథుడిని దర్శించుకోవచ్చు. అక్కడ ప్రత్యేక పూజలు చేయవచ్చు. కోణార్క్ సూర్య దేవాలయాన్ని సందర్శించవచ్చు. అనంతరం గయాకు వెళ్తుంది ఈ ఎక్స్ ప్రెస్. ఇక్కడ విష్ణుపాద ఆలయాన్ని దర్శించుకునే వెసులుబాటు ఉంది. ఆ తర్వాత వారణాశి వెళ్తుంది. కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి , అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ సందర్శనం కూడా ఈ టూర్ ప్యాకేజీలో ఉంది. సాయంత్రం గంగా హారతిని తిలకించవచ్చు. దీని తర్వాత అయోధ్య. చారిత్రాత్మక బాలరాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను దర్శించవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు.

# సాయి సన్నిధిలో ఘనంగా 11వ ప్రపంచ సదస్సు

### పాల్గొన్న 125 దేశాల ప్రతినిధులు

### ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరి




మహా సమాధిని దర్శిస్తున్న కేంద్ర మంత్రి గడ్కరీ

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి సేవా సంస్థల 11వ ప్రపంచ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకలకు కేంద్ర జాతీయ రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి పాల్గొని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సదస్సు రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల నుంచి ప్రశాంతి నిలయం చేరుకున్న ప్రతినిధులు వారి దేశ పతాకాన్ని చేత పట్టుకొని సత్యసాయి మహాసమాధి చెంతకు ఊరేగింపుగా వచ్చి దర్శనం చేసుకున్నారు. అనంతరం ధన్యవాదములు శ్రీ సత్యసాయి అను గీతాన్ని బృందంగా చేరి ఆలపించారు. అనంతరం సదస్సు కార్యాచరణను మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ , ట్రస్టు సభ్యులు ఎస్ఎస్ నాగనంద్, డాక్టర్ మోహన్‌లతో కలిసి ప్రారంభించారు. స్వాగత ఉపన్యాసాన్ని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్ మాట్లాడుతూ శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా నేషనల్ లీడర్షిప్ ప్రోగ్రాంలో యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ,పీజీ, నేపాల్, శ్రీలంక, చైనా, జపాన్, ఇండోనేషియా, యూరోప్ , మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా మొదలకు దేశాలలో సేవాదళ్ సభ్యులు ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలలో, ప్రకృతి విలయ సమయాలలో అనేక సేవలను నిర్వహిస్తున్నారన్నారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండ్య మాట్లాడుతూ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని 10 జోన్ల నుండి 135 దేశాల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథి అయిన నితిన్ గడ్కరీ పాల్గొని సత్యసాయి చేస్తున్న నిస్వార్థ సేవలను గురించి ప్రసంగించారు. కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఈ సదస్సు పూర్ణచంద్ర ఆడిటోరియంలో కొనసాగింది. ఈ సదస్సుకు విదేశాల నుండి దాదాపు 3000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. తిరిగి సాయంత్రం సాయి కుల్వంత్ సభ మండపంలో గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని యువతి యువకులు అద్భుతమైన సంగీత గాన కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూరోప్ భక్తులు ఆలపించిన “శివ.. శివ.. శివ... వినరాద..‌ అను గీతం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

## దివిసీమ వికృతతాండవ ఘటన జీవితాన్నే మార్చేసింది

### - హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** దివిసీమ తన కర్మ భూమి అని, ఇక్కడ పొందిన ప్రేరణ మరువలేనిదని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. కృష్ణాజిల్లా అవనిగడ్డలో ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ అధ్వర్యంలో 1977 దివిసీమ ఉప్పెన 48వ వార్షిక సంస్మరణ సభ,మానవతామూర్తులకు దివ్యవందన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దత్తాత్రేయ విచ్చేశారు. మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భంగా స్థానిక వంతెన కూడలి లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారంతా 1977 ఉప్పెన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా గాంధీక్షేత్రంలో ఏర్పాటు చేసిన సభలో దత్తాత్రేయ మాట్లాడుతూ...ఉప్పెన సమయంలో నాగాయలంక మండలం పర్రచివర,దిండి.సొర్లగొంది, మూలపాలెం,కోడూరు మండలంలో చేసిన సేవల జ్ఞాపకాలు తన హృదయానికి దగ్గరగా ఉంటాయని చెప్పారు. సహాయక చర్యల కోసం 6 నెలలు గడిపిన కాలం తన జీవితంలో గొప్ప మార్పు తెచ్చిం దన్నారు. ఆ ప్రేరణ మరువలేనిదన్నారు.ఎక్కడ చూసినా కుప్పలుగా ఉన్న శవాలు చూసి చలించి పోయానని, సామూహిక శవ దహన కార్యక్రమం నిర్వహించానని చెప్పారు. మండలి వెంకట కృష్ణారావు మంత్రిహోదాలో ఉన్నా రోజూ ముళ్ళబాటలో నడిచి,...కాళ్ళకు పుండ్లు పడినా లెక్కచేయకుండా సహాయక కార్యక్రమాల్లో ప్రజలకు అండగా నిలిచారు.

## రాష్ట్రంలో మద్యంపై గణనీయంగా తగ్గుతున్న ఆదాయం

**విజయవాడ,నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి** :రాష్ట్ర ఖజానాకు మద్యం ద్వారా వచ్చే ఆదాయం భారీగా తగ్గుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారాన్ని అనుసరించింది, ఈ ఏడాది మద్యం ఆదాయం అక్టోబర్లో 56 శాతం తగ్గినట్లు తేలింది.ఆయా ఆదాయార్జన వర్గాలకు సంబంధించి ప్రభుత్వం తాజా విడుదల చేసిన సమాచారాన్ని అనుసరించి మద్యం విక్రయాలపై గత నెలల్లో ఆదాయం తక్కువగా ఉంది.గత ఏడాది అక్టోబర్లో రు.4,409 కోట్లు రాగా, ఈ అక్టోబర్లో కేవలం రు. 1,956 కోట్లు మాత్రమే రావడం గమనార్హం. ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ఏడు నెలల్లో రు. 16,288 కోట్లు రాగా, ఈ ఏడాది అదే ఏడు నెలల్లో రు. 15,275 కోట్లు ఖజనాకు చేరాయి. అంటే, అంటే ఆరు శాతం తక్కువగా వచ్చినట్లు తేలింది. ఇలా భారీగా ఆదాయం తగ్గడానికి గల కారణాలను కూడా అధికారులు విశ్లేషిస్తున్నారు. ఇక మొత్తం ఆదాయం కూడా ఆందోళన కలిగించేదిగానే కనిపిస్తోంది. గతేడాది అక్టోబర్ వరకు రు. 57,528 కోట్లు రాగా, ఈ ఏడాది అక్టోబర్ వరకు కేవలం మూడు శాతం వృద్ధితో రు. 57,392 కోట్లు వచ్చింది. అయితే ఒక్క అక్టోబర్ నెల గణాంకాలు పరిశీలిస్తే 20 శాతం తక్కువగా వచ్చినట్లు తేలింది. గత ఏడాది అక్టోబర్లో రు. 10,235 కోట్లు రాగా, ఈ ఏడాది అక్టోబర్ లో రు. 8,203 కోట్లు మాత్రమే రావడం విశేషం. మిగిలిన ఆదాయ విభాగాలను పరిశీలిస్తే వాణిజ్య పన్నుల విభాగంలో గతేడాది కన్నా కేవలం నాలుగు శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. వాహనాల పన్నుద్వారా కూడా నాలుగు శాతమే వృద్ధి కనిపించింది.

## గ్రామపంచాయతీలు, జిల్లా పరిషత్తులకు నిధులు విడుదల చేయండి

### - సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు



రామ్‌ప్రతాప్‌కు వినతి పత్రం ఇస్తున్న జాస్తి వీరాంజనేయులు

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లోని గ్రామపం చాయ తీలు, మండల జిల్లా పరిషత్తులకు 15 వ ఆర్థిక సంఘం నిధులు 998 కోట్లు విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రామ్ ప్రతాప్‌కు అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్య క్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్ట ర్ జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేసారు.ఢిల్లీలోని కేజీ మార్గ్ లో గల ఆయన కార్యాలయంలో ఆయనను గురువారం కలిసి వినతిపత్రాన్ని జాస్తి అందించారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు రాజీవ్ రంజన్ లలన్ సింగ్ కార్యాలయ ఆఫీసర్ ఆన్ డ్యూటీ బీరేంద్ర కుమార్ మిశ్రా కు కూడా అందించారు కేంద్రం 2025-2026 వ ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులు రెండవ విడత 998 కోట్ల రూపాయలను గత నెల అక్టోబర్ లో విడుదల చేయవలసి ఉన్నదని ఆ నిధులను త్వరగా విడు దల చేయాలని వినతి పత్రాన్ని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అం దించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13, 340కి పైగా గ్రామపం చాయతీలు, స్థానిక సంస్థలు ఉన్నాయి చాలా గ్రామపం చాయ తీలకు ఆదాయ వనరులు నిధులు లేక జీతాలు, అంబాసిడర్ జీతాలు విద్యుత్ బకా యిలు చెల్లించలేకుండా ఉన్నారన్నారు.

## పరకామణి చోరీ కేసులో వీడని ట్విస్ట్

### -కీలక ఫిర్యాదుదారుడు మృతితో తర్జనభర్జనలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో సమర్పించుకునే కానుకల్లో అమెరికన్ డాలర్ల చోరీకేసులో తొలిసారి నమోదైన కేసు విచారణలో తాజాగా ట్విస్ట్‌నెలకొంది. 2023 ఏప్రిల్‌లో జరిగిన 920 అమెరికన్ డాలర్ల చోరీ కేసుపై పరకామణి పూర్వ ఏవిఎస్‌ఒ వైవి సతీశ్‌కుమార్ భౌతికంగా లేకపోవడం, దర్యాప్తు సాగుతున్న ఈ కేసులో అడ్డంకులు రాకుండా కొత్తగా మరో కేసును నమోదు చేయాలని టిటిడి బోర్డు ఇటీవల నిర్ణయించింది. గత కేసు నమోదు అంత పటిష్టంగా లేదనే వాదనలతో క్రిమినల్ కేసుగా తిరుమల పోలీసులకు మళ్ళీ తాజాగాఫిర్యాదు చేయాలని భావించారు. అయితే ఇప్పుడు ఎవరిచేత ఈ కేసు పై ఫిర్యాదిచేయించాలి అనేది ఇప్పుడు సందిగ్ధతనెలకొందని తెలుస్తోంది. అదేగాక ఇప్పటికే ఈ చోరీ కేసుపై 2023లో తిరుమల వన్‌టౌన్ పోలీసులు 24/2023గా ఎఫ్ఐఆర్ కూడా చేశారు. ప్రధాన నిందితుడు సివి రవికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేయకున్నా కోర్టు వరకు వెళ్ళింది. ఆ తరువాత కొన్ని పరిణామాలతో ఈ కేసును అదే ఏడాది సెప్టెంబర్‌లో లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వం ద్వారా రాజీకుదుర్చుకున్నారు. ఇందుకుగాను రవికుమార్‌నుండి 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను వెంకటేశ్వరస్వామికి విరాళంగా అందించామని గత బోర్డులో తీర్మానం చేయడం జరిగింది. ఈకేసు పూర్తిగా పక్కదారిపట్టి నిందితుడినుండి పెద్దలు లబ్ధిపొందారనే ఆరోపణలతో హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు గత రెండు వారాలుగా సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు కూడా. ఇప్పుడు హైకోర్టు పరిశీలనలో ఉన్న కేసుపై మళ్ళీ కేసు ఎలా నమోదు చేయాలనే అంతర్మథనం పోలీసుల్లో వ్యక్తమవుతోంది. అదేగాక కీలకమైన టిటిడి బోర్డు ఫిర్యాదు చేస్తే ఎలా కేసు నమోదు చేయాలని తర్జనభర్జనలు పడుతున్నట్లు తెలుస్తోంది.

## సాంస్కృతిక కళా సంపదను కాపాడుకుందాం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**.విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షి ంచుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించేలా జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్షీ ్మశ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కొహిన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో కలెక్టర్ లక్షీ ్మశ గురువారం కలెక్టరేట్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్షీ ్మశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను ప్రోత్సహించేందుకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కథలు, కవితలు, కార్టూన్ల విభాగంలో పోటీలు కూడా నిర్వహించడం జరిగిందని.. 500కు పైగా ఎంట్రీలు వచ్చాయని, ఉత్తమ రచనలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల యువతకు సరైన దిశానిర్దేశం లభిస్తుందని, సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లేందుకు చేయూత, నూతనోత్సాహం లభిస్తుందన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి జిల్లాలో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. ఇందులో భాగంగా మరో ముందడుగుగా సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ సాహితీవేత్తల ప్రసంగాలు, సాహితీ సేవామూర్తులకు సత్కారాలు, కథ, కవిత, కార్టూన్ల పోటీ విజేతలక నగదు బహుమతుల ప్రదానం తదితరాలు ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్షీ ్మశకోరారు నిరంతర సాధనకు పుస్తక పఠనం ఏకైక మార్గం.గ్రంథాలయాలు జీవన వికాసం సామాజిక పురోగతికి సోపానాలు ప్రజల జీవన వికాసం సమాజిక పురోగతికి గ్రంథాలయాలు సోపానాలుగా నిలుస్తాయని, గ్రంథాలయ విశిష్ఠతను నేటి తరానికి చాటి చెప్పి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్షీ ్మశ అన్నారు. 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా స్థానిక ఠాగూర్ స్మారక జిల్లా గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్షీ ్మశ హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ గ్రంథాలయ ఉద్యమ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధునిక దేవాలయాలైన గ్రంథాలయాల అవశ్యకతను నేటి తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉ ందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈబుక్స్, ఆడియో బుక్స్ వంటివి ప్రజలకు అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరూ కంప్యూటర్, మొబైల్స్, ల్యాప్టాప్ వంటి అధునాతన పరికరాల ద్వారా కావాల్సిన సమాచారాన్ని పొందగలుగుతున్నప్పటికి గ్రంథాల ద్వారా అందే సమాచారానికి మించినది లేదన్నారు. పుస్తక పఠనం మేధో వికాసానికి దోహదపడుతుందన్నారు. కంప్యూటర్ పఠనం ద్వారా నేత్రాలు త్వరగా దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. పుస్తక పఠనం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. పుస్తక పఠనం ద్వారా పొందే విజ్ఞానం, సమాచారం ఎల్లపుడు గుర్తు ఉండిపోతుందన్నారు. పుస్తక పఠనం నిరంతర అధ్యాయనం వంటిందని, గ్రంథాలయ అవశ్యకతను నేటి తరానికి చాటిచెప్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# మావోయిస్టు అగ్రనేతలు హిడ్మా, టెక్ శంకర్‌లు ఎదురు కాల్పుల్లోనే మరణించారు

### - వారిని వేరే చోట చంపామనడం నిజం కాదు, మిగిలిన 11మంది ఆ పార్టీ కీలకనేతలే:డిజిపి హరీష్‌కుమార్



**(విజయవాడ. నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మావోయిస్టు పార్టీ అగ్రనేతలు హిడ్మా,టెక్ శంకర్‌లను ముందుగానే అదుపులోకి తీసుకుని చిత్రహింసలు పెట్టి చంపామంటూ పోలీసులపై దుష్ప్రచారం చేయడం సరికాదని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు.వారు మారేడుమిల్లి ప్రాంతంలో ఎదురుకాల్పుల్లో మరణించారన్నారు.వీరితో 13మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని తెలిపారు. మృతుల దగ్గర లభించిన డైరీ ఆధారంగా 50మందికిపైగా మావోయిస్టు లను అరెస్ట్ చేసామన్నారు.ఆంధ్ర ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, పార్టీ టెక్నికల్ టీమ్‌కు ఇన్‌ఛార్జి, ఇంప్రువైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ లు, మందు పాతరల తయారీలో దిట్టని టెక్ శంకర్ అని వివరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోని జీఎంవలస వద్ద బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందిన మెట్టూరు జోగారావు ఎలియాస్ టెక్ శంకర్ ఎలియాస్ బాబు పరిచయమిది. కొన్ని ఏళ్లలో దేశ వ్యాప్తంగా మావోయిస్టులు అమర్చిన అనేక ల్యాండ్‌మైన్లు, ఐఈడీల తయారీలో కీలక భాగస్వామిగా మంగళవారం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన అగ్ర నేత హిడ్మా జరిపిన దాడులు, ఆపరేషన్లు అన్నింటిలో సాంకేతిక పాత్రధారిగా శంకర్ వ్యవహరించారు.ఏవోబీలో సుదీర్ఘకాలం పాటు శంకర్ పని చేశారు. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని మాడ్ ప్రాంతానికి వెళ్లారు. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి ఎలియాస్ ఉదయ్ మరణించిన తర్వాత మావోయిస్టు పార్టీ పునర్నిర్మాణానికి టెక్ శంకర్ చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో రాష్ట్రపతి ముర్ము

### - అత్యంత భద్రత నడుమ పద్మావతిలో బస - నేటి ఉదయం దర్శనం



**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులందుకోవడానికి భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. అత్యంత భద్రత నడుమ ఘాట రోడ్డు మార్గంలో సాగిన రాష్ట్రపతి ముర్ముపర్యటన తిరుమలలో పద్మావతిఅతిధిగృహంకు విచ్చేశారు. ఇక్కడ టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ముర్ము పద్మావతిఅతిధిగృహం గదికి వెళ్ళి విశ్రాంతి తీసుకున్నారు. రాత్రికి తిరుమలలోనే బసచేస్తున్న ఆమె శుక్రవారం ఉదయం తొలుత వరాహస్వామిని అనంతరం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. రాష్ట్రపతి రాకతో తిరుమల పూర్తిగా భద్రత వలయంలో ఉంది. తిరుమలలో రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్రమంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామ నారాయణ రెడ్డి, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, జానకీదేవి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ ఉన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శుభాలు కలగాలి: మంత్రి అచ్చెన్నాయుడు



**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తున్నారని, ప్రజలకు అవసరమైన ఆర్థిక, సామాజిక మౌళిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలి పారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి అచ్చెన్నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తప్పుదోవపట్టించే సంస్థలకు విరాళాలివ్వొద్దు

### - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు విజ్ఞప్తి



**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాల పేర్లతో తిరుమలతిరుపతిదేవస్థానం పేరును వినియోగించుకుని భక్తులను తప్పుదోవపట్టిస్తున్న సంస్థలకు విరాళాలివ్వొద్దని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆ సంస్థలకు ఎట్టిపరిస్థితుల్లోనూ భక్తులు నమ్మవద్దని కోరారు. గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్, సేవ్‌టెంపుల్స్. ఓఆర్‌జిపేర్లతో వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు తిరుమల, తిరుపతి,తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు నవంబర్ 29న ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు.ఈ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారిపట్టిస్తున్నారని టిటిడి దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విధమైన అనుమానాస్పద సంస్థలకు విరాళాలివ్వకుండా, వారి మోసపూరిత వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు,భక్తుల విశ్వాసం నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ నాయుడు స్పష్టం చేశారు.

## తిరుమలలో అన్యమతచిహ్నాం స్టిక్కర్ వాహనం

### -వాహన డ్రైవర్ ,యజమానిపై కేసు నమోదు




**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో అన్యమత స్టిక్కర్ ఉన్న వాహనం గురువారం ఉదయం రావడంతో పెద్ద కలకలం రేగింది. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని ఈ వాహనంలో భక్తులను తీసుకురావడంతో పెద్ద అపచారం జరిగింది. తిరుమలలో ఈ వాహనం రామ్‌భగీచా బస్టాండ్ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం కార్యాలయం సమీపంలో పార్కుచేయడంతో స్థానికులు గుర్తించారు. ఏకంగా వాహనం ముందుభాగంలో పైన అన్యమత లోగోలు ఉండటం, వెనుకభాగంలో అన్యమత స్టిక్కర్‌అతికించడం, డ్రైవర్ భాగంలో అన్యమతానికి సంబంధించిన మరోలోగో దండ ఉండటంతో భక్తులు ఆందోళన చెందారు. ఈ విషయంపై స్థానికులు టిటిడి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. తమిళనాడురాష్ట్రానికి చెందని వాహనంగా గుర్తించడం, అన్యమత స్టిక్కర్లు, లోగోలు అతికించిఉండటంతో ఆ వాహనాన్ని అలిపిరి తనిఖీ కేంద్రం 9వ లేన్‌లో గమనించకుండా పంపేశారు.తిరుమలలో విజిలెన్స్ సిబ్బంది ఆ స్టిక్కర్లను తొలగించారు. తిరుమల 2టన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమిళనాడు కరూర్ జిల్లాకు చెందిన వాహనడ్రైవర్ గోబి, యజమానిపై ఏపి ఛారిట బుల్‌ట్రస్ట్, హిందూ మత సంస్థల ,దేవాదాయశాఖ చట్టం 1987క్రింద కేసు నమోదు చేశారు.

## జీతాలకోసం కార్మికుల నిరసన

### - కాంట్రాక్టర్ కారు అడ్డగింత

**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** చేసిన పనికి మూడునెలలుగా జీతాలు ఇవ్వలేదని ఆందోళనతో కార్మికులు నిరసన చేశారు. ఏకంగా ఆ సంస్థ కాంట్రాక్టర్ కారును అడ్డగించి కార్మికులు రోడ్డుపై ధర్నాచేయడంతో సమస్య ఎదురైంది. తిరుమలలో పారిశుధ్యపనులు చేపట్టే ఎస్ఎంఎస్ ఏజెన్సీ సంస్థ కార్మికులకు మూడునెలలుగా జీతాలు ఇవ్వలేదు. దీంతో కార్మికులు ఒక్కసారిగా గురవారం ఉదయం తిరుపతిలోని కపిలతీర్థం మార్గంలో ఆ కాంట్రాక్టర్ కారును అడ్డగించారు. తమకువేతనాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్రపతి పర్యటన రోజు ఈనిరసనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే కార్మికులకు సర్దిచెప్పి నిరసన విరమించడంతో ఆందోళన తగ్గింది.


NOTICE

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 10-30-13 | NPKS 10-05-31-7 |
|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 10 | 10 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 30 | 5 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 13 | 31 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 7 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 |
| 8 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.
www.mahadhan.co.in

వార్త


మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

-జాకబ్ బ్రౌడీ

# సంక్షోభంలో యువజనం!


యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు, యువతీయువకులే రేపటి దేశభవిత నిర్ణేతలు. యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ, కోట్లాది రూపాయలు వారి సంక్షేమం,అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లోరోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాలు, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశ ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోలేని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అర్థాకలితో అల్లాడిపోతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ చివరకు ఇంజినీరింగ్‌లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన విద్యార్థులు సైతం గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ,ఇన్నీ కావు. నగరాలకు చేరుకొని ఒక పూటే తింటూ పోటీ పరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. పని చేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులుచేసిన యువతీయువకులు నిన్నమొన్నటివరకు విదేశీ బాటపట్టేవారు. ఇప్పుడు రానురాను అవి కూడా ముగిసిపోతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు రెండోసారి స్వీకరించిన తర్వాత దాదాపు దారులు మూసేశారనే చెప్పొచ్చు. ఇందులో బాగానష్టపోయింది, పోతున్నది భారతదేశం నుంచి వెళ్లిన, వెళ్తున్నవారేనని చెప్పొచ్చు. వాస్తంగా అక్కడికి వెళ్లి చదువును మరింత పెంచుకొని, జీవనోపాధి సంపాదించాలని మనస్ఫూర్తిగా వారికి లేదు. కేవలం డబ్బు సంపాదన కోసమే అధికశాతం మంది వెళ్తున్నారు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి, ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడడంలో ఉన్న అంతర్థానాన్ని అర్థం చేసుకోవాలి. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో భారతదేశం అగ్రస్థానంలోఉంటే అందులో తెలుగురాష్ట్రాలు మొదటి వరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. వీరంతా ఒకవేళ ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్రప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఫలితంగా ఏదో ఒక జీవనోపాధి కోసం విదేశీ బాటలు పడుతున్నారు.ఇలా పడుతున్నవారిని మోసం చేసేవారు ఇటీవలకాలంలో పెరిగిపోతున్నారు. లక్షలాది రూపాయలు తలతాకట్టుపెట్టి అప్పుతెచ్చి దళారులకు ఇచ్చి మోసపోయిన నిరుద్యోగులు దేశంలో లక్షల్లోనేఉంటారు. ఇక నిరుద్యోగుల కోసంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధిపథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతోశాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగమిస్తున్నాయి.ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంపాదించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని తెలియనివారు ఎవరూ లేరు. నవ భారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపవలసిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉన్నదని సమాజాన్ని ముందుకు నడిపేది, కొత్త మార్గాలకు జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేననేది నిర్వివాదాంశం. ఇలాంటి ఉపన్యాసాలు వింటూనే ఉంటాం.ఆ ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆశ్చర్యం గొలిపేలా పయనిస్తున్నదని భావిస్తాం. ఇన్నికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగాపనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా ఇంతటి నిరుత్సాహం, నిస్పృహల్లో ఎందుకు యువజనులు మునిగిపోతున్నారనే అనుమానాలు రాకతప్పదు.అటు గ్రామాల్లో యువత,ఇటు నగరాల్లోని యువజనం కుల,మత, వర్గ,బేధాలులేకుండా అందరిలోనూ ఈ అసంతృప్తులు వ్యక్తమవుతూనే ఉన్నాయి.ఇవి పాలకులకు తెలియవని అంటే నమ్మశక్యంకాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్నపథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఇలాంటి కారణాలు ఎన్నో నిజమైన అర్హులకు దూరం చేస్తున్నాయి. అటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నవారు లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి.యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. పాలకుల వైఖరిలో మార్పురావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిర్దిష్టమైన కాలపరిమితిలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ కార్యక్రమాలు త్రికరణశుద్ధిగా అమలు చేయాలి.

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి.



ఐన్‌స్టయిన్

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్లే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహాఫలితాలనిస్తుంది.



కె. స్టాన్ స్లావిన్స్కి

# అభివృద్ధికి తూట్లు పొడుస్తున్న అవినీతి

**చట్టాలు బలహీనంగా ఉంటే, నిఘా సంస్థలు నిద్రపోతే, ప్రజలు మౌనంగా ఉంటే అవినీతి పెరుగుతుంది. దీనికి నివారణ ఒకటే సామాజిక మేలుకొలుపు. దేశం మారాలంటే ప్రజల్లో సహనం పెరగాలి.రాజకీయ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం పూర్తిగా తగ్గాలి. దర్యాప్తు సంస్థలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇవ్వాలి.కఠినశిక్షలు తప్పనిసరి చేయాలి. పారదర్శక పాలన వ్యవస్థలను ప్రతిష్టించాలి. విద్యార్థులకు బాల్యంనుంచే నీతిపాఠాలు బోధించాలి. లంచం తీసుకున్నవారే కాదు, ఇచ్చిన వారికీ శిక్షలుండాలి. ఎన్నికల సమయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై పటిష్ఠ నిఘా ఉంటే ఓట్ల కు డబ్బుపంచడం ఆగిపోతుంది.అధికారులు తమను తాము శుభ్రపరుచుకుంటే వ్యవస్థ మెరుగుపడుతుంది. ప్రజలు నిరసిస్తే పాలకులు వణికిపోతారు. అవినీతి రహిత భారతదేశం ఒక కలగానే మిగిలిపోతుంది అనేది ఒక నగ్న సత్యం. అందుకే మార్పు మన దగ్గర నుంచే ప్రారంభం కావాలి.**



మన్నారం నాగరాజు

ప్రపంచం మొత్తం క్యాన్సర్‌లా వ్యాపించిన ఒక వ్యాధి ఉంది శరీరానికి కాదు, సమాజానికి.రక్తప్రసరణకు కాదు,పరిపాలనకు.దేశాల భవిష్యత్తును క్షీణింపజేసే ఓ భయంకర జాడ్యం అదే అవినీతి. నాగరికతలు అభివృద్ధి చెంది,ప్రజాస్వామ్యాలు బలపడుతున్నాయని మనం చెప్పుకుంటున్నా, ఈ దుర్భందానికి ప్రపంచంలో ఇప్పటికీ శాశ్వత ఔషధం దొరకలేదు. దేశం ఎంత అభివృద్ధి చెందినదైనా, ప్రజాస్వామ్యం ఎంత పెద్దదైనా, నిబంధనలు ఎంత కఠినమైనా ఈ కలుషిత లావా మన వ్యవస్థలను మన కళ్ల ముందే కాల్చేస్తూనే ఉంది. 2003లో ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయం ప్రపంచ దేశాల పాలనలో పారదర్శకత అవసరాన్ని స్పష్టంగా చెబుతోంది. అవినీతి తాకిడికి విపరీతంగా బాధపడుతున్న ప్రపంచ ప్రజలకు ఓ మేల్కొలుపు పిలుపు. డెన్మార్క్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, సింగపూర్ వంటి దేశాలు అధిక పారదర్శకతతో, కఠిన చట్టాలతో అవినీతిని చాలా వరకు అదుపులో పెట్టాయి. మరో వైపు సిరియా, దక్షిణ సూడాన్, సోమాలియా, నార్త్ కొరియా వంటి దేశాలు అవినీతి అగాధంలో పూర్తిగా కూరుకుపోయి ప్రపంచ దృష్టిలో అత్యంత అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ 1995 నుంచి ప్రకటిస్తున్న అవినీతి సూచీలో భారత్ స్థానమే మనకు అత్యంత చేదు నిజాన్ని చెబుతోంది. 180 దేశాల్లో మన దేశం 85వ స్థానంలో మాత్రమే ఉంది. ఇది మన అభివృద్ధి లక్ష్యాలకు పెద్ద అడ్డంకే కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థకు దెబ్బకు దెబ్బ. అవినీతి భారతదేశంలో నిన్న మొన్నటి సమస్య కాదు. స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్లకే 1948లో జీపుల కుంభకోణం వెలుగుచూసింది. అప్పటి మన హైకమీషనర్ వి.కె.కృష్ణమీనన్, అన్ని ప్రభుత్వ ప్రోటోకాల్స్‌ను పక్కనబెట్టి 80 లక్షల రూపాయల విలువైన జీపుల కొనుగోలుకు విదేశీ కంపెనీతో అక్రమ ఒప్పందం చేసుకోవడం దేశంలో అవినీతి వ్యవస్థకు తొలి అధ్యాయం అయింది. ఆ రోజు నుంచే మన దేశంలో అవినీతి కేసులు వరదలా వస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం మారినా, నాయకులు మారినా, ఆశలు మారినాకానీ అవినీతి మాత్రం ప్రతి కాలంలో రెక్కలు విప్పి ఆకాశంలో ఎగిరింది. భారతదేశ చట్టాలు, న్యాయ వ్యవస్థ, పరిపాలనలో అనేక లోపాలు ఉండటం వల్ల ఈ అవినీతి రాక్షసానికి మరింత బలం వచ్చింది. ఉన్నతాధికారులకు ఇచ్చిన విస్తృత విచక్షణాధికారాలు, నిఘా సంస్థల నిద్రలేపకపోవడం, ఫైల్ ప్రాసెసింగ్‌లో ఉన్న అడ్డంకులు, పారదర్శకత లేకపోవడం, వ్యవస్థలో పాతుకుపోయిన పనితీరు ఇవన్నీ అవినీతికి కారణమయ్యాయి. అది ఒక మొక్కలా పెరిగి చెట్టుగా మారింది. చెట్టుగా మారి అడవిగా వ్యాపించింది. చివరకు న్యాయ వ్యవస్థ ద్వారాల దగ్గరికి కూడా చేరేసుకుంది. 2021లో అత్యధిక అవినీతి ఉన్న రాష్ట్రాల జాబితాలో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ పేర్లు చేరుకోవడం మనకు ఒక పెద్ద హెచ్చరిక. ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రతినిధులుగా ఎన్నికైన ఎమ్మెల్యేలూ, ఎంపీలూ కూడా అవినీతి పాలై సమాజాన్ని తప్పుదోవ పట్టించడం దురదృష్టం. ఒకప్పుడు రాజకీయాలను సేవగా భావించేవారు. ఇప్పుడు రాజకీయాలు అత్యంత లాభదాయక వ్యాపారంగా మారిపోయాయి. ఎన్నికల్లోడబ్బు, మద్యం, బహుమతులు పంచడం సాధారణ ప్రక్రియగా మారిపోయింది. 50సంవత్సరాల క్రితం ఓటర్లకు డబ్బులివ్వాలని ఎవరూ అనలేదు. ఇప్పుడు శాసనసభ ఎన్నికలకు



100 కోట్లు, పార్లమెంటు ఎన్నికలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నారంటే ఆ డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది? స్పష్టమే అవినీతి ద్వారానే. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఓటుకు 10,000 రూపాయలు వరకూ ఇవ్వడం సాధారణంగా మారిపోయింది. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో ఓ పార్టీ గోనెసంచుల్లో నోట్ల కట్టలతో కాలనీల్లో తిరుగుతూ ఇంటింటికి వెయ్యి రూపాయలు పంచిన ఘటన ప్రజాస్వామ్య పతనానికి చిహ్నం. ఇది కేవలం ఓట్ల కొనుగోలుకాదు. ప్రజాస్వామ్య విలువలకే ఖనన. ఇదంతా రాజకీయ నాయకులకే పరిమితం కాదు. పరిపాలన వ్యవస్థలోని ఉన్నతాధికారులు, ముఖ్యంగా ఉన్నతస్థానాల్లో ఉన్నవారు, ప్రతిష్టాత్మక పదవులలో ఉన్నవారు కూడా లంచాల్లో మునిగిపోయిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. 2018-19లో 643 ఫిర్యాదులు, 2019-20లో 753, 2020-21లో 581 ఫిర్యాదులు ఉన్నతాధికారులపై రావడం బాధాకరం. కాని అత్యంత భయంకరమైన పరిస్థితి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో నమోదు అవుతోంది. మొత్తం 1,15,000 మందిపై అవినీతి ఆరోపణలు రావడం దేశ పరిపాలనా దౌర్బల్యానికి స్పష్టమైన ప్రతీక. అందులో ప్రభుత్వ ఉద్యోగులపై మాత్రమే 11,000కేసులు రావడం ఆశ్చర్యం. కేవలం ప్రభుత్వ ఉద్యోగులే కాదు మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్, మైనింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్, విద్యుత్, ఆరోగ్య రంగాలు ప్రతి రంగంలోనూ అవినీతి శిరాకేసి కూర్చుంది. 2013లో ఎర్నెస్ట్ యంగ్ సంస్థ ఇచ్చిన నివేదిక దీనికి ధృవీకరణ. ఇప్పుడు తెలంగాణ విషయానికి వస్తే ,రిజిస్ట్రేషన్ శాఖలో జరుగుతున్న అవినీతి గురించి చెప్పాలంటే, మాటలు సిగ్గుపడతాయి. రెండు సంవత్సరాల్లో మూడు సార్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు జరగడం కూడా ఇదే కథ చెబుతోంది. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, రిజిస్ట్రేషన్, ఏ శాఖ చూసినా లంచాల బజారుగా మారిపోయింది. భూముల రిజిస్ట్రేషన్లకు 25,000 నుంచి60,000 వరకు బహిరంగంగా లంచం తీసుకుంటున్నారంటే సాధారణ మధ్యతరగతి ప్రజలపై పడుతున్న భారాన్ని ఊహించుకోవచ్చు. చిన్నపాటి వివాదాలున్న భూములైతే లక్షల్లో డిమాండ్లు చేస్తున్నారు. అధికారులకు అండగా కొన్ని డాక్యుమెంట్ రైటర్లు, దళారులు, రాజకీయ నాయకులు కలిసిఒక వ్యవస్థీకృత అక్రమ అండర్‌వల్డ్‌ను ఏర్పరుచుకున్నారు.కొందరు రోజుకు లక్షలు సంపాదిస్తున్నట్లు ఏసీబీ విచారణల్లో బయటపడింది. వెంటనే స్పందించాల్సిన పరిస్థితి ఇది.కానీ అవినీతి అధికారులు దాడులు చేయొద్దని, లేని పక్షంలో ఉద్యోగాలకు రాకుండా సమూహంగా సెలవులు తీసుకుంటామని ప్రభుత్వానికే బెదిరింపులు పెడుతున్నారు!అవినీతిఇంత బలవంతం అవడం మన పాలనా వ్యవస్థ పతనానికి సంకేతం. హెచ్‌ఎండీఏ, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల్లో ఆస్తుల అక్రమకేసులు, ట్రాప్‌లు,ఇవన్నీ చూస్తుంటే తెలంగాణలో ప్రతి నాలుగు రోజులకు ఒక అవినీతి కేసు నమోదవుతోంది. ఇది కేవలం అంకెల సమస్య కాదు. ఇది ప్రజాస్వామ్యానికి వచ్చిన పగుళ్లు. ఈ అన్ని ఉదాహరణలు మనకు ఒక స్పష్టమైన నిజం చెబుతున్నాయి. చట్టాలు బలహీనంగా ఉంటే, నిఘా సంస్థలు నిద్రపోతే, ప్రజలు మౌనంగా ఉంటే అవినీతి పెరుగుతుంది. దీనికి నివారణ ఒకటే సామాజిక మేలుకొలుపు.దేశం మారాలంటే ప్రజల్లో సహనం పెరగాలి. రాజకీయ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి. పోలీస్ వ్యవస్థలో రాజకీయ జోక్యం పూర్తిగా తగ్గాలి.దర్యాప్తు సంస్థలకు సంపూర్ణ స్వేచ్ఛఇవ్వాలి.కఠినశిక్షలు తప్పనిసరి చేయాలి. పారదర్శక పాలన వ్యవస్థలను ప్రతిష్టించాలి. విద్యార్థులకు బాల్యంనుంచే నీతిపాఠాలు బోధించాలి. లంచం తీసుకున్నవారే కాదు, ఇచ్చిన వారికీ శిక్షలుండాలి. ఎన్నికల సమయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలపై పటిష్ఠ నిఘా ఉంటే ఓట్లకు డబ్బుపంచడం ఆగిపోతుంది.అధికారులు తమను తాము శుభ్రపరుచుకుంటే వ్యవస్థ మెరుగుపడుతుంది. ప్రజలు నిరసిస్తే పాలకులు వణికిపోతారు. అవినీతి రహిత భారతదేశం ఒక కలగానే మిగిలిపోతుంది అనేది ఒక నగ్న సత్యం. అందుకే మార్పు మన దగ్గర నుంచే ప్రారంభం కావాలి. ●

# యువతకు ఆత్మస్థైర్యమే ఆయుధం

డాక్టర్. వై.సంజీవ కుమార్

నేడు యువత మేధస్సులో పదును తగ్గింది, ఆలోచనలో లోతు తగ్గిపోయింది. ఆవేశంలో వేగం పెరిగింది. కానీ వెళ్లాల్సిన గమ్యం ఏది అనేదే తెలియకుండానే పరుగెడుతున్నారు. జీవితాన్ని సార్థకం చేసుకునే వయస్సులో, తప్పటడుగులతో జీవితాన్ని నాశనం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆధునిక పోకడలు అధికమయ్యాయి. విలువలు, బాధ్యతలను వదిలేసేస్తున్నారు. సంతోషం, ఎంటర్టైన్మెంట్, ఎంజాయ్ అనే పేర్లతో నా జీవితం నా ఇష్టం అనే క్షణికానందంతో జీవితాలను అతలాకుతలం చేసుకుంటున్నారు. వాళ్ళ జీవితానికి ఇవ్వాల్సిన విలువ, పెద్దలకు, సమాజానికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేక సర్వస్వం కోల్పోతున్నారు. సామజిక స్పృహ, ధైర్యం లేని చోట, అవకాశాలు కనిపించవు. ఆత్మస్థైర్యం వదిలేసినప్పుడు, ప్రతి సమస్య పెద్ద కొండలా అనిపించేలా ఉంటుంది. భయంతో, అయోమయంతో, ఒక్క తప్పు అడుగు జీవితాన్ని తప్పు దిశలో నడిపేస్తోంది. విద్యార్థి దశ అభివృద్ధి కాలం, అభివృద్ధికి అన్వేషణ సమయం, జీవితానికి పునాది వేసే వయస్సు. కానీ ఈ దశలోనే యువత. దిశ మార్చి,దారితప్పి, తమలో ఉన్న అద్భుతమైన శక్తిని మరచిపోతున్నారు. వాళ్లలో కొరత ప్రతిభలో కాదు, ధైర్యాన్ని నిలబెట్టే మనసులోవారికి లోపం బుద్ధిలో కాదు. యువత ఇప్పటికైనా గ్రహించాలి. జీవితం ఒక్క రోజులో సార్థకం కాదు. కానీ తీసుకునే ఒక్క నిర్ణయం మాత్రం జీవితాన్ని మార్చిపెట్టగలదు. మనస్సులో పదును పెరిగితేనే, జీవితంలో వెలుగు పుడుతుంది. జీవితాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే చుట్టూ సమాజంలో కనిపించేవాటిలో ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చు, అనేక సంఘటనల నుంచి గ్రహించవచ్చు, విజయం సాధించిన




ఎందరో మీ ముందు కనిపిస్తున్నారు, మీకు తెలియని వాళ్ళ జీవితాలకన్నా, మీకు కనిపిస్తున్న వాళ్ళ జీవితాలను గ్రహించండి. చిన్నస్థాయి ఉద్యోగం నుంచి అత్యున్నతమైన స్థాయికి చేరుకునేవాళ్ళు, వీధిలో వ్యాపారం నుంచి విదేశాలలో ఎగుమతులు చేసే స్థాయికి వచ్చినవాళ్లు, రీసెంట్‌గా చిన్న వయస్సులోనే శాసనసభ్యురాలిగా ఎన్నికైన మైథిలీ ఠాకూర్ ఇలా ఇందరో ఉన్నారు. వ్యాపారాలలో విజయపరంపర సాగిస్తున్న వ్యాపార వేత్తలు, ఇంకా ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్‌లు ఇలా ఎందరో మీ చుట్టే ఉన్నారు. వాళ్ళ జీవితాలను పరిశీలించండి, ఎన్ని ఒడిగుడుకులు ఎదుర్కొని సాధించారో అర్థం అవుతుంది. విజయం సాదించినవాళ్లు మొదటి ప్రయత్నంలోనే గెలుపు సాధించలేదు.లక్ష్యాన్ని ఏర్పరచుకొని అహర్నిశలు కష్టపడ్డారు. ఆకలి బాధలను ఓర్చుకున్నారు. కన్నీళ్లను దిగమింగుకున్నారు. ఓడిపోయినా పట్టు విడువ లేదు, లక్ష్యాన్ని సాధించేవరకు యుద్ధమే చేసారు. జీవిత ఆశయాన్ని నిలబెట్టుకున్నారు. జీవితాన్ని సార్థం చేసుకోవ డం ఒక కల, ఆ కలను సాధిస్తే మీరే ఎందరికో మార్గదర్శ కులు అవుతారు. జీవితం ఎడారి, రహదారిని నిర్మించుకో వలసింది మీరే, తప్పటడుగు వేస్తె జీవితం అగాధంలోకే వెళ్తుంది, మనిషి బానిసగా మార్చే వ్యసనాలను దరి చేర నీయకపోతే మీరు రహదారిలోనే వెళ్తునట్టే. ఎవ్వరో వచ్చి మేల్కొల్పరు.మీ జ్ఞానమే మీకు మేలుకొలుపు అవ్వాలి. జీవితం అత్యంత విలువైనది. కోల్పోవడం క్షణమే, కానీ నిలుపుకోవడం సాధించుకోవడం సాగిపోవడం జీవితాన్ని సార్థం చేసుకోవడమే. మనస్సును సానుకూలమైన వాటి పట్ల కేంద్రీకరిస్తే శక్తివంతంగా మారుతుంది. మీ దశ మార్చే వెలుగు రేఖ అవుతుంది. మీ దిశనే మార్చేస్తుంది. ఆలోచన ఓ విత్తనం, ఆచరణే దానికి జీవం. సాధిస్తే మహా వృక్షమే అవుతుంది, కావలసింది మీలో దృఢమైన సంకల్పం. ఆత్మస్థైర్యమే ఆయుధంగా మారాలి. దృఢమైన ఆచరణ కొనసాగిస్తే మీరే విజేత. ●

# నైపుణ్య విద్యతోనే ఉద్యోగ కల్పన సాధ్యం

సొప్పరి నరేందర్

విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే జ్ఞాన ప్రక్రియ. అది కేవలం పాఠశాలల్లో, కళాశాలలో పుస్తకాలు చదవడం మాత్రమే కాదు,మనస్సును, ఆలోచనలను, ప్రవర్తనను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అతి పెద్ద జీవనపద్ధతి. విద్య అనేది మనిషిని లోపల నుంచి మార్చే మహోన్నత మార్గం. నైపుణ్యంతో ముందుకు నడిపిస్తుంది. నీతి విలువలతో సరైన మార్గం చూపిస్తుంది. నవచైతన్యంతో ప్రపంచాన్ని మార్చే ధైర్యం ఇస్తుంది. ఈమూడు లక్షణాలు కలిసినప్పుడే వ్యక్తి సంపూర్ణంగా ఎదుగుతాడు.సమాజం అభివృద్ధి చెందుతుంది. దేశం ముందుకు సాగుతుంది. విద్య అనేది వ్యక్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనం. ఇది కేవలం పుస్తకాల జ్ఞానం లేదా పరీక్షల మార్కుల వరకే పరిమితం కాదు. నిజమైన విద్య అంటే మనిషి ఆలోచనా విధానాన్ని మార్చే శక్తి, జీవితాన్ని సార్థకం చేసే మార్గదర్శకం. నేటి వేగవంతమైన ప్రపంచంలో నైపుణ్యాలు, నీతి,నవ చైతన్యం వంటి మూడు ముఖ్యాంశాలు ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమైనవి. ఇవన్నీ కలిగినప్పుడు మాత్రమే వ్యక్తి సంపూర్ణ వికాసం సాధ్యమవుతుంది. ఈ పరిపూర్ణతను అందించే మార్గమే సమగ్ర విద్య. నైపుణ్యం ఆధునిక ప్రపంచానికి పునాది, ప్రపంచం మారుతోంది. జ్ఞానం కంటే నైపుణ్యాలే నేటి ఉద్యోగ విపణిలో ముఖ్యం అవుతున్నాయి.కంప్యూటర్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్, సమస్య పరిష్కరణ, నాయకత్వ లక్షణాలు వంటి అనేక నైపుణ్యాలు వ్యక్తిని విజయవంతుడిగా నిలబెట్టే మెట్లు. సాంప్రదాయ విద్యలో నైపుణ్యాల మీద పెద్దగా దృష్టి ఉండలేదు. కానీ పుస్తకాల్ని కంఠస్థం చేసే విద్యతో ఉద్యోగాలు కూడా రాకపోవడం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. కాబట్టే విద్యావ్యవస్థ నైపుణ్యాల పెంపు వైపు మళ్లాలి. పాఠశాలస్థాయి నుండే ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, ప్రయోగాలు, ప్రాక్టికల్ శిక్షణ, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను బలపరచాలి. నైపుణ్యం ఉన్న విద్యార్థి ప్రపంచంలో ఎక్కడైనా అవకాశాలను సృష్టించగలడు.నీతి వ్యక్తిత్వ వికాసానికి నిత్యావసరం, నైపుణ్యాలు ఉన్నప్పటికీ విలువలు లేకపోతే వ్యక్తి సమాజానికి హానికరుడు అయిపోతాడు. నీతి అనే విలువ మనిషిని లోపలి నుంచి మార్చుతుంది నిజాయితీ, దేశభక్తి, బాధ్యతా భారతం, పరస్పర గౌరవం, కరుణ, సేవాభావం ఇవన్నీ నీతి ద్వారా వచ్చే అంశాలు. ప్రస్తుత కాలంలో విలువలు తగ్గిపోతున్నాయని మనం ప్రతిరోజూ చూస్తున్నాం. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవత్వం తగ్గిపోకుండా చూసుకోవడం కూడా విద్యా వ్యవస్థ బాధ్యతే. విలువల పాఠాలు, కథలు, సమాజ సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, గురుశిష్య సంబంధాల పట్ల గౌరవం ఇవన్నీ విద్యార్థుల్లో నీతిని పెంపొందించగల అంశాలు. మంచి విలువలతో ఉన్న విద్యార్థి భవిష్యత్తులో మంచి పౌరుడిగా మారతాడు.నవ చైతన్యం అభివృద్ధికి కొత్త



దారి, భవిష్యత్తు నవచైతన్యాన్ని కోరుతోంది. కొత్త ఆలోచనలు, కొత్త ప్రయోగాలు, కొత్త పరిష్కారాలే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనను ప్రోత్సహించడం అనేది సమగ్ర విద్యలో కీలక అంశం. కేవలం పాఠాలు నేర్పించడం సరిపోదు. ఆ పాఠాలపై సందేహాలు అడగడం, కొత్త ప్రయోగాలు చేయడం,వైఫల్యం భయపడకుండా ముందుకు సాగడం వంటి ధైర్యం విద్యార్థికి ఉండాలి. ల్యాబ్‌లు, ఇన్నోవేషన్ క్లబ్‌లు, సైన్స్ ఫెయిర్‌లు, స్టార్టప్ ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ నవ చైతన్యాన్ని పెంపొందించే మార్గాలు. నవ చైతన్యంతో ఉన్న విద్యార్థి ఉద్యోగం కోసం వెతకడు, ఉద్యోగాలను సృష్టించే సామర్థ్యం కలిగి ఉంటాడు. సాంకేతిక రంగం నుంచి వ్యవసాయం వరకు ప్రతిచోటా ఈ సృజనాత్మక ఆలోచనకు అవసరం పెరిగింది. సమగ్ర విద్య అనేది విద్యార్థిని ఒకే కోణంలో కాకుండా పలు కోణాలలో ఎదగనిచ్చే ప్రక్రియ. అందులో విద్యా జ్ఞానం, సృజనాత్మకత, నైతికత, సామాజిక బాధ్యత, శారీరక ఆరోగ్యం, భావోద్వేగ పరిపక్వత అన్నీ సమపాళ్లలో ఉండాలి. పుస్తకాల జ్ఞానంతో పాటు జీవితానికి అవసరమైన విలువలను నేర్పడం, నైపుణ్యాలను పెంపొందించడం, సమస్యలను సృజనాత్మకంగా పరిష్కరించే ఆలోచనను పోషించడం ఇవన్నీ సమగ్ర విద్యాలక్ష్యాలు. సమగ్ర విద్య ఎందుకు అవసరం అంటే సమాజంలో మార్పులు వేగంగా జరుగుతున్న ఈ యుగంలో సమగ్ర విద్య అనేది చాలా కీలకం. ఎందుకంటే ఇది వ్యక్తిని జ్ఞానం కలిగిన వాడిగా, నైపుణ్యం ఉన్నవాడిగా, విలువలు పాటించే పౌరుడిగా, సృజనాత్మక ఆలోచకుడిగా మారుస్తుంది. దేశ అభివృద్ధికి ఇలాంటి పౌరులే అవసరం. పాఠశాలల నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు సమగ్ర విద్యను అమలు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన, ఆత్మవిశ్వాసంతో నిండిన, బాధ్యత గల,ఆవిష్కరణాత్మక యువత పెరిగి దేశాన్ని ముందుకు నడిపించగలుగుతుంది. విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాకుండా, సమాజాన్ని, దేశాన్ని కూడా మార్చగల మహాశక్తి. నైపుణ్యం, నీతి, నవ చైతన్యం ఈ మూడు అంశాలు ఏ ఒక్కరి జీవితాన్నైనా సార్థకంగా మార్చగలవు. కానీ ఇవన్నీ ఒకే చోట పొందాలంటే సమగ్ర విద్య తప్పనిసరి. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. నూతన యుగ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల నుండి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ అభ్యాసం వంటి అంశాలు ప్రముఖ స్థానం సంపాదిస్తున్నాయి. విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం, విద్య అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా,విద్యార్థి వ్యక్తిత్వాన్ని అన్నికోణాల్లో అభివృద్ధి చేసేసమగ్ర ప్రక్రియకావాలని సూచిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాల్లో కూడా ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాఠశాలల్లో కొత్త కార్యక్రమాలు, నైపుణ్య ఆధారిత కోర్సులు,సాంకేతిక పరికరాల వినియోగం పెరగడంతో విద్యార్థుల అభ్యాస పద్ధతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి.ప్రాజెక్టుఆధారిత అభ్యాసం,కమ్యూనికేషన్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, విలువల విద్య వంటి అంశాలను తరగతులలోకి తీసుకువస్తూ పాఠశాలలువిద్యార్థులను భవిష్యత్తువైపు తీర్చిదిద్దుతున్నాయి. నేటితరం ఉద్యోగాలకేకాదు, జీవితానికి సిద్ధమవ్వాలి. అందుకోసం నైపుణ్యం, నీతి, సృజనాత్మకత కలిసి నడిచే విద్య అవసరం. ●

# ప్రజావాక్కు



## రైతులకు పెరుగుతున్న సవాళ్లు

పత్తి పంటభారత వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తుందనే విషయం తెలిసిందే.అయితే ఇటీవలి కాలంలో పింక్ బాల్‌వార్మ్ దాడులు పత్తి రైతులను తీవ్రసవాళ్లను ఎదుర్కొనే పరిస్థితికి నెడుతున్నాయి. పత్తి కాయల లోపలికి చేరి గింజలు, నూలు రెండింటినీ పాడుచేసే ఈ పురుగు వల్ల కాయలు బయటకు ఆరోగ్యంగా కనిపించినా లోపల పూర్తిగానాశనం అవుతుంటాయి.ఫలితంగాకోత సమయంలోనే రైతులకు అసలు నష్టం తెలుస్తుంది. ఈ దాడుల కారణంగా పత్తి దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడం, నాణ్యత తగ్గడం వంటి సమస్యలు ఉత్పత్తి వ్యయాలను తిరిగి పొందే అవకాశాన్నే తగ్గిస్తున్నాయి. విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు, కూలీలకు భారీగా ఖర్చు పెట్టిన రైతులుచివరికిలాభం కాకుండానష్టాలతో నిలబెట్టుకోవాల్సి వస్తోంది. దీంతో రుణభారం, మార్కెట్ అనిశ్చితి, వంటి ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## మీసేవ సిబ్బంది సమస్యలు ఎన్నో

రాష్ట్రంలోని ప్రభుత్వ మీ సేవ కేంద్రాలలో పని చేస్తున్న సిబ్బందివారికి కనీస వేతనాలు పెంచాలి. సర్కార్ కొత్తగా ప్రవేశ పెడుతున్న సేవలవల్ల వారికి పనిభారం పెరుగుతున్నది. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాలుప్రజలకు అన్నిరకాల సేవలను అందిస్తున్నాయి. అయినప్పటికి గత రెండేండ్లుగా మీ సేవ కేంద్రాల కనీస వేతనాలు పెంచలేదు. వార్షిక బోనస్ ఇన్సెంటీవ్ చెల్లించలేదు. పీఎఫ్‌ఖాతాలను బ్రేక్ లేకుండా కొనసాగించడంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీం విధివిధానాలు రూపొందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వికలాంగులకు డిప్యూటేషన్ రద్దు చేయాలి

వికలాంగుల ఉద్యోగులువారి ఇష్టప్రకారం వారు కోరుకొంటేనే డిప్యూటేషన్‌లో పంపాలి.కానీ బలవంతంగా పంపవద్దు.వారు దృష్టిలోపంతో వివిధ రకాల వైకల్యంతో బాధపడుతున్నారు. ఒక సంవత్సర కాలం కూడా పూర్తి కాక ముందే డిప్యూటేషన్ అనిఅధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వికలాంగులు గదులు కిరాయికి తీసుకొని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడం జరుగుతుంది.

- రాపాక రవీందర్, జనగాం

## సోషల్ మీడియా ప్రభావం

ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించే దిశగా ముందడుగు వేయడం, ప్రపంచ వ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఇది కేవలం నియంత్రణ చర్య మాత్రమే కాకుండా పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రత, అభివృద్ధినికాపాడేందుకు తీసుకున్నసమయోచిత నిర్ణయం. భారతదేశం వంటి పెద్ద జనాభా కలిగిన దేశాల్లో ఈ చర్య మరింత అవసరం. సాంకేతిక వినియోగం పెరుగుతున్న కొద్దీ పిల్లలపై దానిదుష్ప్రభావాలు వేగంగావిస్తరిస్తున్నాయి. అందువల్ల భారత ప్రభుత్వం కూడా ఈ దిశగా ఆలోచించి, వయసు నియంత్రణ, ధృవీకరణ వంటి చర్యలను అమలు చేయడం అత్యవసరం. సోషల్ మీడియా పిల్లలపై కలిగించే హానికర ప్రభావాలు అనేకం. మొదటగా, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. నిరంతరం లైక్‌లు, ఫాలోవర్లు, కామెంట్ల కోసం ఎదురు చూడటం వల్ల ఆందోళన, డిప్రెషన్, తక్కువ స్వీయగౌరవం వంటి సమస్యలు పెరుగుతాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బంగ్లాతో స్నేహం

బంగ్లా చరిత్ర ఒక మలుపు వైపుగా ప్రయాణం చేస్తున్నది. దక్షిణాసియాలోనే మూడో దేశాధినేతగా వ్యవహరించిన వ్యక్తికి మరణ దండన పడిన నేపథ్యం చూస్తున్నాం. 1971 బంగ్లా లిబరేషన్‌లో పుట్టుకొచ్చిన అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ హసీనాకు మరణ దండన విధించింది. ఇకపోతే ఈ బంగ్లా పరిణామాలు భారత్ పైన కచ్చితంగా ప్రభావం చూపిస్తాయి. ఎలా భౌగోళికంగా భారత్ 4000 కిలోమీటర్ల పై బడి సరిహద్దును పంచుకుంటున్నది. సాంస్కృతిక స్నేహశీలతను ఆ దేశంతో కలిగి ఉంది. బంగ్లా విముక్తి పోరాటానికి భారత్ సహాయం చేసింది. అంటే భౌగోళికంగా, చారిత్రకంగా చూసిన భారత్ బాంగ్లాదేశ్ తో ఒక గొప్ప చారిత్రక నేపథ్యం కలిగి ఉంది.

-భారత అవినాష్, జనగామ

## లక్ష్మణ్‌ని హెడ్‌కోచ్‌గా నియమించాలి

వి.వి.ఎస్.లక్ష్మణ్‌ను భారత జట్టుకు హెడ్ కోచ్‌గా నియమించడం సముచితం. ఆయనకు అంతర్జాతీయ క్రికెట్‌లో విశాలమైన అనుభవం,నిశ్చల స్వభావం, ఆటగాళ్లను ప్రేరేపించే నాయకత్వ లక్షణాలుఉన్నాయి. భారతజట్టుకు ఎన్నో మరుపురాని విజయాల్ని అందించారు.ఎన్.సి.ఏ. హెడ్‌గా అనేక యువ ఆటగాళ్ల ప్రతిభనువెలికితీసిజట్టుకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

### విదేశీ ఉద్యోగులు లేకపోతే

# విజయం సాధించలేం

## డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు




**వాషింగ్టన్, నవంబరు 20:** హెచ్-1బి వీసా ఉద్యోగులను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశీ ఉద్యోగుల అవసరం అమెరికాకు ఉందని అంగీకరించారు. ఈ విషయాన్ని 'మాగా' మద్దతుదారులు అర్థం చేసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అమెరికా-సౌదీ పెట్టుబడుల ఫోరమ్‌లో మాట్లాడుతూ.. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో చాలా పెద్ద సంఖ్యలో ప్లాంట్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇవి దేశ ఆర్థికవృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ ప్లాంట్లలో పనిచేసేందుకు నైపుణ్యం కలిగిన విదేశీయులను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వారు అమెరికన్లకు కూడా ఆ నైపుణ్యాలను నేర్పించాలన్నారు. యుఎస్‌లోని కంపెనీల్లో బిలియన్ డాలర్ల కొద్దీ పెట్టుబడులు పెట్టే వారిని అనుమతించకపోతే.. తాము విజయం సాధించలేమని ట్రంప్ వ్యాఖ్యానించారు. విదేశీ ఉద్యోగులు అమెరికన్లకు నైపుణ్యాలు నేర్పించి తిరిగి స్వదేశాలకు వెళ్లొచ్చన్నారు. విదేశీ వృత్తి నిపుణులు వేలాది మందిని తమతో తీసుకురావాలని.. వారిని తాను స్వాగతిస్తానని ట్రంప్ చెప్పారు. యుఎస్‌లో అధిక నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగుల అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇది మాగా సభ్యులకు అర్థం కాలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. విదేశీ ఉద్యోగులను అనుమతించకపోతే తాము విజయం సాధించలేమని అంగీకరించారు. ట్రంప్ అధికారం చేపట్టినప్పటి నుంచి వలసలపై కఠిన నిర్ణయాలు తీసుకుంటూ వస్తున్నారు. ఇటీవల హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. విదేశీ వృత్తి నిపుణుల కారణంగా అమెరికన్లకు ఉద్యోగావకాశాలు లభించడం లేదని మొన్నటి వరకు ట్రంప్ వాదించారు. అయితే, దీనిపై ఇటీవల ఆయన స్వరం మార్చారు. హెచ్-1బి వీసా కార్యక్రమాన్ని ట్రంప్ సమర్థించారు. ప్రపంచంలోని ప్రతిభావంతులను అమెరికాకు తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. విదేశీ ఉద్యోగుల అవసరం తమకు ఉందని.. వారు యుఎస్‌కు వచ్చి స్థానికులకు నైపుణ్యాలు నేర్పించి వెళ్లాలంటూ సూచనలు చేశారు. అయితే ట్రంప్ నిర్ణయాలను మాగా సభ్యులు వ్యతిరేకిస్తున్నారు.



# కొలువుదీరిన నితీష్ సర్కార్

**బీహార్ సిఎంగా 10వ సారి ప్రమాణం చేసిన జెడియు అధినేత**

**26 మంది మంత్రులతో కొత్త కేబినెట్**

**హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల సిఎంలు**

**నితీష్‌కు శుభాకాంక్షలు చెప్పిన తేజస్వి యాదవ్**

**పాట్నా, నవంబరు 20:** బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం కొలువుదీరింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి 202 స్థానాలను కైవసం చేసుకుని అద్భుత విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రికార్డు స్థాయిలో నితీష్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని పాట్నాలోని చారిత్రక గాంధీ మైదాన్‌లో గురువారం ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహా కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా ఎన్‌డిఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు.. రికార్డు స్థాయిలో 10వసారి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈసారి పదవీ కాలాన్ని పూర్తి చేస్తే.. సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ చామ్లింగ్ (24 సంవత్సరాలు) రికార్డును అధిగమించి.. దేశంలోనే అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. ఇక నితీష్ కుమార్ సిఎంగా, 26 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గానూ ఎన్‌డిఏ కూటమి 202 సీట్లను సాధించింది. ఇందులో బిజెపి 89 స్థానాల్లో విజయం సాధించగా.. ఆ పార్టీకి 14 మందికి మంత్రి పదవులు దక్కాయి. ఇక 85 సీట్లు గెలిచిన జెడియుకి 9 మంత్రి పదవులు దక్కాయి. మరోవైపు.. ఇద్దరు ఎమ్మెల్యేలు డిప్యూటీ సిఎంలుగా ఉంటారని పేర్కొన్నారు. బీజేపీ తరఫు నుంచి సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హాలు మరోసారి బీహార్ ఉపముఖ్య మంత్రు లుగా ప్రమాణం చేశారు. బిజెపి నుంచి దిలీప్ జైస్వాల్ వంటి అనుభవజ్ఞులతో పాటు.. కామన్వెల్త్ గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్, షూటర్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన 34 ఏళ్ల శ్రేయసి సింగ్ కూడా మంత్రిగా ప్రమాణం చేశారు. జెడియు నుంచి బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్ చౌదరి, అశోక్ చౌదరి వంటి సీనియర్ నేతలకు మళ్లీ మంత్రి పదవులు దక్కాయి. చిరాగ్ పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి)కి రెండు, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తాన్ అవామ్ మోర్చా, ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మంచ్ నుంచి నితీష్ కుమార్ మంత్రివర్గంలో ఒక్కొక్కరికి మంత్రి పదవి దక్కింది. ప్రధాని మోడీ శుభాకాంక్షలు బీహార్‌లో మంత్రి వర్గ ప్రమాణ స్వీకారం వేళ.. ప్రధాని నరేంద్ర మోడీ ఎక్స్ వేదికగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బీహార్ ప్రభుత్వంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఇది అద్భుతమైన టీమ్ అని.. అంకితభావం కలిగిన నాయకులు బిహార్ రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్తారుని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రశాంత్ కిషోర్ మౌనదీక్ష అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రకటించి.. బీహార్‌లో కొత్త సర్కారు కొలువుదీరిన వేళ మౌన వ్రతం పాటించారు. ముఖ్యంగా బీహార్‌లోని చారిత్రక భిత్తిహర్వా గాంధీ ఆశ్రమంలో గురువారం రోజు మొత్తం మౌన దీక్ష చేశారు. మహాత్మా గాంధీ సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించిన ఈ పవిత్ర స్థలంలో మౌనంగా ఆత్మపరిశీలన చేసుకోవడం ద్వారా.. ఎన్నికల్లో వైఫల్యానికి దారితీసిన కారణాలను అన్వేషించాలని ఆయన నిర్ణయించుకున్నారు. తప్పులను సరిచేసుకుని.. మరింత బలంగా ప్రజల ముందుకు వస్తామని ఆయన ధృడంగా తెలిపారు. అందులో భాగంగానే లోపాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించేందుకు, ఒకరోజు మౌన వ్రతాన్ని ఆత్మపరిశీలనగా పాటిస్తున్నానని ప్రకటించారు. ప్రశాంత్ కిషోర్ మౌన దీక్ష బీహార్ రాజకీయ వర్గాలలో మరియు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన తదుపరి వ్యూహం ఎలా ఉంటుందనే ఉత్కంఠను పెంచింది.

# మేధావులు ఉగ్రవాదులుగా మారితే ప్రమాదకరం

## సుప్రీంకోర్టులో వెల్లడించిన ఢిల్లీ పోలీసులు



**న్యూఢిల్లీ, నవంబరు20:** మేధావులు ఉగ్రవా దులుగా మారితే క్షేత్రస్థాయిలోని వారి కన్నా మరింత ప్రమాదకరంగా తయారవుతారని ఢిల్లీ పోలీసులు సుప్రీం కోర్టులో వాదించారు. డాక్టర్లు, ఇంజినీర్లు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం ఇప్పుడు ఓ ట్రెండ్‌గా మారింద న్నారు. ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించి నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితరుల బెయిల్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వారికి బెయిల్ ఇవ్వవద్దని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన సుప్రీం ధర్మాసనాన్ని కోరారు. పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరసత్వ పట్టికలకు వ్యతిరేకంగా 2020లో ఢిల్లీలో జరిగిన నిరసనలు హింసాత్మకం కావడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లకు సూత్రధారులుగా పేర్కొంటూ ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్, రహమాన్ తదితరులపై ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద, అప్పటి ఐపిసిలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అయిదేళ్లుగా నిర్బంధంలో ఉంచిన సంగతి తెలిసిందే. నిందితుల వల్లే ఈ కేసులో జాప్యం జరిగిందని, దీన్ని వారు తమకు అను కూలంగా మలుచుకోలేరని ఢిల్లీ పోలీసుల తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌విరాజు సుప్రీం ధర్మాసనం ఎదుట వాదించారు. సిఎఎకు వ్యతిరేకంగా ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆరోపిస్తూ సంబంధిత వీడియోలను చూపించారు. ఇమామ్ ఓ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అని పేర్కొంటూ ఈ రోజుల్లో ఓ ట్రెండ్ నడుస్తోంది. వైద్యులు, ఇంజినీర్లు తమ పనులు చేయడం లేదు. దేశ వ్యతిరేక కార్య కలాపాల్లో పాల్గొంటున్నారు అని వ్యాఖ్యా నించారు. ఇవి సాధారణ నిరసనలు కావు. హింసతో కూడుకున్నవి. అంతర్జాతీయ మీడియాలో కవరేజీ కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనను వాడు కున్నారు. ఆందోళనల మాటున ప్రభుత్వాన్ని మార్చడమే వారి అంతిమ ఉద్దేశం. ఆర్థిక విధ్వంసం, దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టించడమే వారి లక్ష్యం. మేధావులు అనిపించుకునే వాళ్ల క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కన్నా ప్రమాదకరమైనవారు అని రాజు అన్నారు. ఇది కేవలం సిఎఎకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కాదని, సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించే ప్రయత్నమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.

### తల్లినే హనీట్రాప్‌కు ఎరగావేసి

# కటకటాల్లోకి కొడుకు!

**విజయపుర, నవంబరు 20:** ఈజీ మనీ కోసం ఓ ప్రబుద్ధుడు తల్లినే ఎరగా వేశాడు. ఓ బ్యాంకు మేనేజర్ ను హనీట్రాప్ లో ఇరికించి, లక్షలు వసూలు చేయాలని ప్లాన్ వేశాడు. తన తల్లితో ఆ మేనేజర్ ఏకాంతంగా గడిపినపుడు సెల్ ఫోన్ తో రికార్డు చేసి బెదిరింపులకు దిగాడు. అయితే, బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో తల్లీకొడుకుల నిర్వాకం బయటపడింది. కర్ణాటకలోని విజయపుర జిల్లా ఇండి పట్టణంలో ఈ సంఘటన జరిగింది. ఇండి పట్టణంలోని ఒక బ్యాంకు మేనేజరుకు కొంతకాలం క్రితం కొబ్బరి బొండాలు అమ్మే మహిళ (44)తో పరిచయమైంది. బ్యాంకు పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతుండడంతో సదరు మహిళతో మాటామాటా పెరిగింది. ఈ పరిచయాన్ని అడ్డుపెట్టుకుని మేనేజర్ ను హనీట్రాప్ లో ఇరికించేందుకు ఆ మహిళ కొడుకు (24) కుట్ర చేశాడు. ఇందుకు తల్లి కూడా సహకరించడం గమనార్హం. తల్లీకొడుకుల పథకం ప్రకారం ఈ నెల 1న ఆ మహిళ బ్యాంక్ మేనేజర్ ను తన ఇంటికి ఆహ్వానించింది. ఇంట్లో తాను మాత్రమే ఉంటానని, సరదాగా గడుపుదామని పిలిచింది. ఇంటికి వచ్చిన మేనేజర్ తో ఆమె సన్నిహితంగా ఉన్న సమయంలో కిటికీలో సెల్ ఫోన్ పెట్టి వీడియో తీసింది. ఆ ఫోన్ ను గమనించిన మేనేజర్ ప్రశ్నించగా ఆ ఫోన్ పాడైపోయిందని జవాబిచ్చింది. ఆ తర్వాత నాలుగు రోజులకు మేనేజర్ కు ఫోన్ చేసి తామిద్దరూ ఏకాంతంగా గడిపిన సంఘటనను గుర్తుతెలియని వ్యక్తులు రికార్డు చేశారని, ఆ వీడియో పంపించి బెదిరిస్తున్నారని నాటకమాడింది. వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించింది. ఆ మహిళ కొడుకు, అల్లుడు, ఓ పత్రిక విలేకరి ముగ్గురూ కలిసి బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. అడిగిన సొమ్ము వెంటనే ఇవ్వకుంటే ఆయన రాసలీలల వీడియోను టీవీలో ప్రసారం చేస్తామని బెదిరించారు.

దీంతో కంగుతిన్న బ్యాంకు మేనేజర్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు మొబైల్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు జరిపి కొబ్బరి బొండాలు అమ్మే మహిళ కొడుకును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తల్లితో కలిసి తాను చేసిన కుట్రను నిందితుడు వెల్లడించాడు. ప్రస్తుతం తల్లి, మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ తల్లీకొడుకులు గతంలో కూడా ఇదే తరహాలో పలువురిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది.

# భారత్, పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నేనే ఆపా!

## 60వ సారి ట్రంప్‌నోట అదే మాట..



**వాషింగ్టన్, నవంబరు 20:** అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పాకిస్థాన్ సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అణుయుద్ధం జరగకుండా తానే అడ్డుకున్నానని, 350 శాతం భారీ సుంకాలు విధిస్తానని బెదిరించడంతోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. యుద్ధానికి వెళ్లడం లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తనకు ఫోన్ చేసి చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ హాజరైన యూఎస్ సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లో ఆయన మాట్లాడారు. వివాదాలను పరిష్కరించడంలో నేను నిపుణుడిని. భారత్, పాకిస్థాన్ అణ్వాయుధాలతో యుద్ధానికి సిద్ధమయ్యాయి. మీరు యుద్ధం చేసుకోవచ్చు, కానీ రెండు దేశాలపై 350 శాతం సుంకాలు విధిస్తానని చెప్పాను. అణు ధూళి లాస్ ఏంజిల్స్‌పై తేలియాడటాన్ని నేను చూడలేనని ట్రంప్ వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రాణాలను కాపాడినందుకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా తనకు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారని ట్రంప్ చెప్పారు. ఈ ఏడాది మే నెల నుంచి ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది 60 సార్లకుపైనే. అయితే, ఈ విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వాన్ని భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్ర స్థావరాలపై భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ స్పష్టం చేసింది. ఇందులో మరెవరి ప్రమేయం లేదని తేల్చిచెప్పింది.

### ప్రతి ముగ్గురిలో ఒకరిపై లైంగిక హింస

**ప్రపంచంలో సుమారు 84 కోట్లమంది బాధితులే**

**ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక**

**జెనీవా, నవంబరు 20:** మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా కొనసాగుతోందని, ఈ సమస్య పరిష్కారంలో గత రెండు దశాబ్దాలుగా చెప్పుకోదగ్గ పురోగతి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. ఈనెల 25న అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది. గడిచిన 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 31.6 కోట్ల మంది మహిళలు, 1.25 కోట్ల మంది కౌమార బాలికలు లైంగిక హింసకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు (దాదాపు 84 కోట్ల మంది) తమ జీవితకాలంలో భాగస్వామి ద్వారా గానీ, ఇతరుల వల్ల గానీ హింసను ఎదుర్కొన్నారని, 2000 సంవత్సరం నుంచి ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని నివేదిక పేర్కొంది. 15-19 ఏళ్ల వయసున్న బాలికల్లో 16 శాతం మంది (1.25 కోట్లు) తమ భాగస్వామి చేతిలో శారీరక లేదా లైంగిక హింసకు గురైనట్లు తేలింది. భాగస్వామి ద్వారా జరిగే హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, గత 20 ఏళ్లలో ఏటా కేవలం 0.2 శాతం మాత్రమే తగ్గిందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. భాగస్వాములు కాకుండా ఇతరుల వల్ల 15 ఏళ్ల వయసు నుంచి 26.3 కోట్ల మంది మహిళలు లైంగిక హింసకు గురయ్యారని, అయితే సామాజిక అపవాదు, భయం కారణంగా కొందరు వెల్లడించరని, దాని వల్ల ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మహిళలపై హింస మానవాళి ఎదుర్కొంటున్న పురాతన, విస్తృతమైన అన్యాయాలలో ఒకటి. అయినా దీనిపై చర్యలు చాలా తక్కువగా ఉన్నాయి.

## సంక్షిప్తంగా..

### పోక్సో కేసులో యడియూరప్పకు సమన్లు

**బెంగళూరు, నవంబరు 20:** కర్ణాటక మాజీ సిఎం యడియూరప్పకు పోక్సో కేసులో ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం సమన్లు జారీ చేసింది. డిసెంబర్ 2వ తేదీన వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సహాయం కోరేందుకు తన నివాసానికి వచ్చిన ఓ బాలికను యడియూరప్ప లైంగికంగా వేధించారని ఆయనపై ఆరోపణలు నమోద య్యాయి. 2024 ఫిబ్రవరి 2న ఈ ఘటన జరగ్గా, బాధితురాలి తల్లి సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో యడియూరప్పతో పాటు అరుణ, ఎం. రుద్రేశ్, మరిస్వామి అనే మరో ముగ్గురిని కూడా నిందితులుగా చేర్చారు. వారికి సైతం కోర్టు సమన్లు పంపింది. విచారణలో ఫిర్యాదిదారుల తరఫున ప్రత్యేక ప్రాసిక్యూటర్ అశోక్ ఎస్. నాయక్ వాదనలు వినిపించారు. వాదనలు పరిగణనలోకి తీసు కున్న న్యాయమూర్తి సుజాత, 30 రోజుల్లోగా సాక్షుల విచారణ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశిస్తూ ఈ సమన్లు జారీ చేశారు. కాగా, తనపై నమోదైన పోక్సో కేసును, సమన్లను రద్దు చేయాలని కోరుతూ యడి యూరప్ప దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు ఇటీవల కొట్టివేసింది. విచారణను ఎదుర్కోవా ల్సిందేనని స్పష్టం చేసిన నేపథ్యంలో ప్రత్యేక కోర్టు తాజా ఆదేశాలు జారీ చేశారు.

### నేపాల్‌లో మళ్లీ జెన్ జెడ్ ఆందోళనలు!

**ఖాట్మండ్, నవంబర్ 20:** నేపాల్‌లో మళ్లీ జెన్ జడ్ ఆందోళనలు చెలరేగాయి. గతంలో అధికారంలో ఉన్న పార్టీ మద్దతుదారులు, యువ నిరసనకారుల మధ్య పలు ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది. దాంతో అప్రమత్తమైన ప్రభుత్వం కర్ఫ్యూ అమల్లోకి తెచ్చింది. ఎక్కువ మంది ఒకచోట చేరడంపై నిషేధం విధించింది. ఇటీవల నేపాల్‌లో జనరేషన్ జెడ్ నిరసనలు కెపి శర్మ ఓలీ ప్రభుత్వాన్ని గద్దెదించిన విషయం తెలిసిందే. బారా జిల్లాలో జెన్‌జడ్ నిరసనకారులు, ఓలీ మద్దతుదారులుర్యాలీలు నిర్వహించారు. కొద్దిసేపటికే రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చెలరేగింది. ఎయిర్‌పోర్ట్ సమీపంలో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దాంతో ఈ రాత్రి వరకు కర్ఫ్యూ అమల్లో ఉంటుందని వెల్లడించారు. శాంతియుత పరిస్థితులను నెలకొల్పేందుకు భద్రతా బలగాలు సన్నద్ధతతో ఉండాలని నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీలా కార్కి ఆదేశించారు.



### అల్‌ఫలా ఛైర్మన్‌పై

# మరో కేసు!

**బోగస్ అక్రెడిటేషన్లతో టోకరా**

**ఫరీదాబాద్, నవంబరు 20:** టెర్రర్ ఫండింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అహ్మద్ సిద్ధిఖీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే 13 రోజుల ఈడీ కస్టడీలో ఉన్న ఆయనపై తాజాగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదైంది. దీంతో ఆయన అక్రమాల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడు తోంది. వర్సిటీకి నకిలీ అక్రిడిటేషన్లు ఉన్నాయని, చట్టబద్ధమైన గుర్తింపు పొందినట్లు తప్పుడు ప్రచారాలు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగిం చారని సిద్ధిఖీపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసం ద్వారా ఆయన సుమారు రూ.415.10 కోట్లు అక్రమంగా సంపాదించి నట్లు ఈడీ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఢిల్లీ బ్లాస్ట్ కేసుతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది.

# తలాక్ ఎహ్‌సన్‌పై సుప్రీం తీవ్ర ఆగ్రహం!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ముస్లింలలో అమల్లో ఉన్న మరో విడాకుల పద్ధతి 'తలాక్‌ఎహసన్'పై సుప్రీంకోర్టు తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తింది. మూడు నెలల పాటు ప్రతినెలా ఒకసారి తలాక్ చెప్పి విడాకులు ఇచ్చే ఈ విధానం చెల్లుబాటును ధర్మాసనం ప్రశ్నించింది. ఆధునిక సమాజంలో ఇలాంటి పద్ధతులను ఎలా అనుమతిస్తారని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్‌కే సింగ్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎనిమిదేళ్ల క్రితం ఇన్‌స్టంట్ ట్రిపుల్ తలాక్ (తలాక్‌ఎ బిద్దత్) రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు, ఇప్పుడు మరో విడాకుల పద్ధతిపై దృష్టి సారించింది. ఓ ముస్లిం మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. బెనజీర్ హీనా అనే మహిళకు ఆమె భర్త గులాం అక్తర్ తన న్యాయవాది ద్వారా విడాకుల నోటీసు పంపించాడు. ఆ తర్వాత అతను మరో వివాహం చేసుకున్నాడు. అయితే, 11 పేజీల తలాక్ నోటీసుపై భర్త సంతకం లేకపోవడంతో తన బిడ్డకు స్కూల్‌లో అడ్మిషన్ ఇప్పించడానికి ఇబ్బందులు పడుతున్నానని ఆమె కోర్టుకు తెలిపారు. దీనిపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఇస్లాంలో ఇది సాధారణ పద్ధతేనని భర్త తరఫు న్యాయవాది వాదించగా ఇదొక పద్ధతి ఎలా అవుతుంది, ఇలాంటి కొత్త కొత్త ఆలోచనలు ఎలా పుట్టుకొస్తున్నాయని కోర్టు ప్రశ్నించింది. విడాకుల విషయంలో భార్యతో నేరుగా మాట్లాడటానికి భర్తకు ఉన్న అహంకారం ఏంటి ఇది ఒక మహిళ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. ఆధునిక సమాజంలో ఇలాంటి వాటిని ఎలా ప్రోత్సహిస్తారని ఘాటుగా వ్యాఖ్యానించింది. మతపరమైన పద్ధతుల ప్రకారం విడాకులు తీసుకోవాలనుకుంటే, నిర్దేశించిన పూర్తి విధానాన్ని పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. తన హక్కుల కోసం పోరాడుతున్న పిటిషనర్‌ను అభినందించిన ధర్మాసనం, వనరులు లేని పేద మహిళల పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేసింది.

# భారత్‌కు అమెరికా జావెలిన్ యాంటీ ట్యాంక్ క్షిపణుల సరఫరా

**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారత్, అమెరికా మధ్య రక్షణ సంబంధాలు కొత్త శిఖరాలకు చేరుతున్నాయి. ఇరుదేశాల మధ్య బలపడుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యానికి నిదర్శనంగా, భారత్‌కు సుమారు 93 మిలియన్ డాలర్ల విలువైన సైనిక పరికరాల విక్రయానికి ట్రంప్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా అత్యాధునిక జావెలిన్ యాంటీట్యాంక్ క్షిపణులు, ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్‌ను అమెరికా సరఫరా చేయనుంది. అమెరికా విదేశాంగ శాఖ ఈ అమ్మకానికి ఆమోదం తెలిపిందని, ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ వ్యవస్థలు, 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్ ఉన్నాయని డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ వెల్లడించింది. భారత్ మొత్తం 148 జావెలిన్ క్షిపణులు, 25 కమాండ్ లాంచ్ యూనిట్లు, 216 ఎక్స్‌కాలిబర్ ప్రొజెక్టైల్స్ కోసం అభ్యర్థించినట్లు తెలిపింది. ఈ ప్రతిపాదిత విక్రయం అమెరికా విదేశాంగ విధానం, జాతీయ భద్రతా లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. మా కీలక రక్షణ భాగస్వామి అయిన భారత్ భద్రతను మెరుగుపరచడం ద్వారా ఇండో పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాల్లో రాజకీయ



స్థిరత్వం, శాంతి, ఆర్థిక పురోగతికి దోహదపడు తుంది" అని డీఎస్‌సీఏ పేర్కొంది. ఈ ఒప్పం దంతో భారత్ తన దేశీయ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకోగలదని వివరించింది.

### జమ్మూలోని కాశ్మీర్‌టైమ్స్ ఆఫీసులో ఎకె47 బుల్లెట్లు




**న్యూఢిల్లీ, నవంబర్ 20:** జమ్మూకశ్మీర్‌లోని ఓ మీడియా సంస్థ కార్యాలయంలో తూటాలు లభ్యం కావడం కలకలం సృష్టిస్తోంది. పోలీసు విభాగానికి చెందిన స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జరిపిన సోదాల్లో జమ్ములోని కశ్మీర్ టైమ్స్ ఆఫీసులో ఎకె 47బుల్లెట్లు దొరికాయని పోలీసు వర్గాలు వెల్లడించాయి. క్యాట్రిడ్జ్‌లు, పిస్టల్ రౌండ్స్, మూడు గ్రనేడ్ లెవర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నాయి. గురువారం ఉదయం ఈ తనిఖీలు జరిగాయి. కశ్మీర్ టైమ్స్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ అనూరాధ భాసిన్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతదేశం, జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి వ్యతిరేకంగా, వేర్పాటువాదానికి అనుకూల సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సోదాలు జరిగాయి. ఆమె కార్యకలాపాలు, సంబంధాలను పరిశీలించడమే దర్యాప్తు లక్ష్యమని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి షాక్ ఇచ్చిన ట్రంప్!



**వాషింగ్టన్, నవంబరు 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి షాక్ ఇచ్చారు. పుతిన్ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న రష్యా-ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను చడీచప్పుడు లేకుండా ఆమోదించారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. మూడేళ్లకు పైగా కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు 28 పాయింట్లతో ఒక ప్లాన్ సిద్ధం చేశారు. అందులో ఎక్కువ పాయింట్లు రష్యాకు అనుకూలంగా ఉన్నాయి. ఆ ప్రతిపాదనలను అమెరికా, రష్యా అధికారులు సంయుక్తంగా రూపొందించారు. ఇటీవల దానిని జెలెన్‌స్కీ ప్రభుత్వానికి అందించారు. దీనిపై ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఉక్రెయిన్ జాతీయ భద్రతాధిపతి రుస్తుమ్ ఉమరోవ్ మధ్య సమావేశం జరిగింది. ఈ ప్రణాళికకు అంగీకారం తెలపాలని అమెరికా కోరుకుంటుందని ఆ సందర్భంగా విట్కాఫ్ స్పష్టం చేశారు.

21-11pg6exHMNWJQE.qxd:21-11pg6exHMNWJQE.qxd 1/1/02 5:59 AM Page 1



# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

## కష్టపడితేనే విజయం



● విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు ● 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి ● కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి ● విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

కుప్పం, నవంబరు 20 ప్రభాతవార్త: క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కెజిబివి నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

### విజయానికి షార్ట్ కట్ లేదు

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూ భాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్న ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని విద్యార్థులకు భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

### పిల్లలను విలువలతో పెంచాలి

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్‌గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నా" అని నారా భువనేశ్వరి తెలిపారు.

# పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలి

## పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



సచివాలయం, నవంబరు 20 ప్రభాతవార్త: ప్రతి కుటుంబం నుంచి ఒక్కో పారిశ్రామిక వేత్తను తయారుచేసే విధంగా అధికార యంత్రాంగం పనిచేయాలని, ప్రజలను చైతన్య పరిచి, పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో ఉన్న సమావేశ మందిరంలో, పరిశ్రమల శాఖ అధికారులు, 26 జిల్లాల జెనరల్ మేనేజర్ లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనకు తగ్గట్టుగా, వారి లక్ష్యానికి అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. ప్రతీ కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కోరారు. క్షేత్ర స్థాయిలో రీజనల్ మీటింగ్స్ పెట్టి, అవగాహన పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన శిక్షణ కూడా ఇచ్చే విధంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానం చేసి పరిశ్రమల ఏర్పాటు కు కావాల్సిన చేయూతను ఇచ్చి, ఆలోచన నుంచి ఆచరణ వరకు పెట్టుబడి దారులకు సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక ప్రోత్సాహకాలకు సంబంధించిన విషయాలపై అధికారులు అందరికి స్పష్టమైన అవగాహన ఉండాలని, అలా ఉన్నప్పుడే, పెట్టుబడులు పెట్టాలని ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సమాచారం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రోత్సాహం అందు తుందని మంత్రి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వారానికి ఒక రోజు.. ఖచ్చితంగా సిబ్బంది అందరూ ఆఫీస్‌లో ఉండాల్సి ఉంటుందని, ఫీల్డ్ వర్క్ పైనే కాదు ఆఫీసుల్లో జరిగే కార్యకలాపాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఎవరో ఒక అధికారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండి, ఔత్సాహికులకు అవసరమైన సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు. పారిశ్రామిక పార్కుల్లో ఏర్పాటు కాబోయే పరిశ్రమలపై అందరూ దృష్టి సారించాలన్నారు. ప్రతీ వారంలో, శనివారం అధికారులు అందరూ అందుబాటులో ఉండాల్సిందేనని, రెండవ శనివారం మినహాయింపు ఉంటుందన్నారు. ఆచరణలో ప్రభుత్వానికి ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించేందుకు అవసరమైన మౌలిక వసతులు, మానవ వనరులను ఇచ్చేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించి ముందుకు తీసుకు వెళ్లాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్, డైరెక్టర్ శుభమ్ బన్సాల్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొనగా, 26 జిల్లాల ఉన్నతాధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

# బిసిలకు జనాభా దామాషా మేర చట్టబద్ధ రిజర్వేషన్లు ఇవ్వాలి



విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు, ఎబిసిడిలుగా వర్గీకరించి చట్టబద్ధంగా అమలు జరపాలంటూ, తమ సంఘం అన్ని జిల్లాల అధ్యక్షులు ఈనెల 24 గ్రీవెన్స్ డే రోజున అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా పీఎం, సీఎంలకు బీసీల రిజర్వేషన్ల గురించి విజ్ఞాపన పత్రాలను సమర్పిస్తారని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. గురువారం మంగళగిరి సంఘ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో కేసన శంకరరావు మాట్లాడుతూ 33 శాతం చట్టసభల్లో, 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి వీలుగా కులగణన జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిల రిజర్వేషన్లను న్యాయ, రాజ్యాంగపర అవరోధాలు రాకుండా రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకునేలా, పార్లమెంటు చట్టబద్ధత కల్పించి బిసిలకు సామాజిక న్యాయం అందించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం బాబాజీ, సంఘ నేతలు మేకా వెంకటేశ్వరరావు, చిప్పాడ చందు, వాకా వెంకటేశ్వరరావు, ఆలా శివాజీ, వాడల నాగరాజు, వెంకటసుబ్బయ్య, ఉమామహేశ్వర రావు, బీసీ ఉద్యోగ విభాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారులో కలెక్టర్ తనిఖీలు

విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ పటమట రైతు బజార్‌ను కలెక్టర్ లక్ష్మీశా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు బజార్‌లో ప్లాస్టిక్ వాడకం, పరిశుభ్రతపై ఎస్టేట్ ఆఫీసర్ రమేష్‌ను కలెక్టర్ ప్రశ్నించారు. రైతు బజార్‌లో బాగానే పరిశుభ్రత పాటిస్తున్నారని, ఇంకా బాగా చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం చాలా వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం లక్ష్మీశా మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా రైతు బజార్‌లు, మార్కెట్‌లు తనిఖీ చేస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, కూరగాయల నాణ్యత, ధరలను పరిశీలించామని తెలిపారు. పటమట రైతు బజార్‌లో శుభ్రతను పాటిస్తున్నారని చెప్పారు. షాపుల్లో రైతులే ఉంటున్నారా, దళారులు ఉంటున్నారా అని చెక్ చేశామన్నారు. డ్వాక్రా మహిళలు ఎక్కడ నుంచి కూరగాయలు తెస్తున్నారనేది పరిశీలించామని అన్నారు. ధరల విషయంలో ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నామన్నారు. పాలిథిన్ కవర్లు వాడకూడదని చెబుతున్నామని.. పూర్తిగా ప్లాస్టిక్ మహమ్మారిని తరిమి కొట్టాలని వెల్లడించారు. రైతు బజార్లలో ప్లాస్టిక్ వాడకూడదని చెప్పామన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. పాలిథిన్ కవర్లు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాపు ఎదుట ధరల పట్టిక, కూరగాయల వివరాలు ఉంచాలని ఆదేశించారు. వినియోగదారులు కూరగాయల కోసం రైతు బజార్లకు వస్తారన్నారు. ఇక్కడ నుంచే ప్రజల్లో అవగాహన కలిగించి, ఎకో ఫ్రెండ్లీ రైతు బజార్లుగా మారుస్తామని కలెక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు.

# చట్టబద్ధ భూమి కబ్జాకు యత్నం...

# న్యాయం చేయండి



● మోసపూరిత భూమి రిజిస్ట్రేషన్‌పై టిడిపి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు ● కొడుకుల క్రూరత్వం.. ఇంట్లో బంధించి దాడులు ● అర్జీలు స్వీకరించిన మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డ్ ఛైర్మన్ వలవల బాబ్జీ

విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లా పుత్తూరు మండలం భవాని నగర్ గ్రామానికి చెందిన బంగారయ్య నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్ 245/3తి2కి సంబంధించిన భూమి చాల సంవత్సరాలుగా తమ కుటుంబ ఆధీనంలో ఉంది. భూమిపై చట్టపరమైన హక్కులు కలిగి ఉన్నాం. ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారి కూడా నిర్ధారించారు. అయితే తాయిమాంబపురం గ్రామానికి చెందిన యం.బాలకృష్ణ తన ప్రమేయం లేకుండా అక్రమంగా మోసపూరితంగా పత్రాలు సిద్ధం చేసుకుని భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డ్ ఛైర్మన్ వలవల బాబ్జీలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

చిత్తూరు జిల్లా కుప్పం మండలం అడవి బూదుగురు గ్రామానికి చెందిన రాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెంబర్లు 109/43లో 0.09 సెంట్లు, 109/4తిలో 0.0825 సెంట్లు మొత్తం 0.17 సెంట్లు భూమి తమ పేరుమీద రిజిస్ట్రేషన్ పత్రాలతో చట్టబద్ధంగా ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన చిన్నయ్య భార్య శాంత, కుమారులు చంద్రయ్య, చిన్నయ్య, పాపయ్య అనే వారు తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసభ్య పదజాలంతో దూషిస్తూ.. కర్రలతో దాడి చేయడానికి యత్నించారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కాటూరు గ్రామానికి చెందిన రామలక్ష్మీ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 205/1, చ.గ. 239, డోర్ నెం. 470 వద్ద ఉన్న పూరి ఇల్లు తమ భర్తతో కలిసి కష్టపడి నిర్మించుకున్నాం. అయితే ఇద్దరు కుమారులు ఇందిరాసి ప్రేమ్ కుమార్, ఇందిరాసి పవన్ కుమార్ బెదిరింపులతో కలిసి ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు నెం. 161/2021గా ఇంటిని ఉచిత శెటిల్ మెంట్ పేరుతో చిన్న కుమారుని పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత నుంచే ఇద్దరు కుమారులు ప్రతిరోజూ మద్యం తాగి వచ్చి వారితో పాటు వాళ్ల భార్యలు తమని కొట్టడం, అవమానించడం బూతులు తిట్టడుతూ సంరక్షణ లేకుండా వేధిస్తున్నారు. అంతేకాకుండా, ప్రతిరోజూ 56 మంది తాగుబోతులను ఇంటికి తీసుకువచ్చి త్రాగుబోతు వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. దీనిపై ప్రశ్నించగానే ఇది మా ఇల్లు - మీకు ఉండటానికి హక్కు లేదు అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఇంట్లో బంధించి దారుణంగా కొట్టి ఇంట్లో ఉంటే చంపేస్తామంటున్నారు. కావునా తమయందు దయవుంచి వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరిష్కరించాలని కోరారు.

పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో 2018లో టీడీపీ ప్రభుత్వంలో మెయిన్ రోడ్డుకు సిమెంట్ రోడ్ వేయడానికి తమ బిల్డింగ్‌ను కూల్చివేశారు. పంచాయతీ అధ్యక్షుడు టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు నష్టపరిహారం, ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ సమస్యను పట్టించుకోలేదు. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసాక కూడా తాము టీడీపీ వారికి మద్దతిచ్చారు అంటూ తమకు స్థలం ఇవ్వడాన్ని తిరస్కరించారు. గ్రామంలో 120 మందికి స్థలాలు ఇచ్చినా తమకు మాత్రం ఇవ్వలేదు. రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ఇంటి స్థలం మంజూరు చేయాలని తహసీల్దార్, వీఆర్వోలకు ఆదేశించారు. ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ తమ సమస్యకు పరిష్కారం రాలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమకు ఇంటి స్థలం మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# కుష్టు వ్యాధుల గుర్తింపు సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## డిహెచ్ డాక్టర్ పద్మావతి

సచివాలయం, నవంబరు 20 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో గురువారంనాటికి 66,52,563 మందిని స్క్రీనింగ్ చేయగా, వీరిలో తదుపరి పరీక్షల కోసం (రీఎగ్జామినేషన్) 5,085 మందిని మెడికల్ ఆఫీసర్లకు పంపామని ప్రజా ఆరోగ్య సంచాలకులు(డిపిహెచ్) డాక్టర్ కె. పద్మావతి నేడొక ప్రకటనలో తెలిపారు. 30 వరకు జరిగే ఇంటింటి సర్వేలో ఆశా వర్కర్, మేల్ వాలంటీర్ తప్పనిసరిగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్క్రీనింగ్ కోసం ఇంటింటికీ వచ్చే ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అనుమానిత కేసుల వివరాల్ని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సి) వైద్య అధికారులకు పంపుతారని ఆమె తెలిపారు. లక్షణాలు బయటపడగానే ఆ వ్యక్తి చుట్టుపక్కల ఉన్న 300 ఇళ్లను మరల ఫోకల్ లెప్రసీ సర్వే (ఎఫ్ఎల్‌సి) చేస్తారని, అలాగే ఆ వ్యక్తి ఇంట్లో ఉన్న వారికి, చుట్టుపక్కల ఉన్న కనీసం 30 నుండి 40 మందికి సింగిల్ డ్రగ్ రెజిమన్ (ఎస్‌డిఆర్) లేదా పెప్ (పిఇపి) మందులివ్వాలిస్తారని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్(ఎండిటి)ను ఉచితంగా ఇవ్వడం ద్వారా నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు కరపత్రాల్ని ప్రతి ఇంటికీ పంపిణీ చేయడం, ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించడం ద్వారా పెద్దఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతినెలా 10వ తేదీన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, లెప్రసి కాలనీల్లో డిజెబిలిటీ ప్రివెన్షన్ అండ్ మెడికల్ రిహాబిలిటేషన్ (డిపిఎంఆర్) క్యాంప్ నిర్వహిస్తారు. ఈ క్యాంపుల ద్వారా అంగవైకల్యం ఉన్నవారికి ఫిజియోథెరపీ చేస్తారు. నయంచేయడానికి వీలుపడని సమస్యని రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ (ఆర్‌సిఎస్)ద్వారా సరిచేస్తారు. ఈ సర్జరీ చేసిన వారికి రూ.12వేలు ప్రభుత్వం అందజేస్తోంది. చికిత్స సమయంలో రూ.6వేలు, ఫస్ట్ ఫాలోఅప్, సెకండ్ ఫాలోఅప్‌లకు రూ.3వేలు చొప్పున ప్రభుత్వం ఇస్తుంది.

# వాయుసేనలో అవకాశాలపై నేడు అవగాహన సదస్సు


విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: భారత వాయుసేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)లో ఉద్యోగ అవకాశాలపై శుక్రవారం విజయవాడ లయోలా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని ఏపీఎస్ రెడ్డి కాన్ఫరెన్స్ హాల్ లో భారత వాయుసేన అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... ఇంటర్, తత్సమాన విద్యార్హతలు (పాలిటెక్నిక్, ఐటిఐ) గల విద్యార్థిని, విద్యార్థులు "అగ్నివీర్ వాయు"గా భారత వాయుసేనలో చేరవచ్చని చెప్పారు. 17 సంవత్సరాల దాటిన దగ్గర నుంచి ఇరవై ఒక్క సంవత్సరాల వయసుగల యువతీ, యువకులు దీనికి అర్హులన్నారు. చిన్న వయసులోనే దేశానికి సేవచేసే అవకాశం లభిస్తుందని, దీనిని యువత అందిపుచ్చుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు.

సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల భర్తీ అధికారి, సికింద్రాబాద్ 12 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ కమాండింగ్ ఆఫీసర్ వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని కరీంనగర్, పెద్దపల్లి, గుంటూరు, పల్నాడు జిల్లాలలో "అగ్నివీర్ వాయు" పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. ఇంటర్, తత్సమాన కోర్సుల్లో కనీసం 50 మార్కులతో పాటు, ఇంగ్లీష్ సబ్జెక్టులో 50 శాతం మార్కులు పొందిన విద్యార్థిని, విద్యార్థులు "అగ్నివీర్ వాయు"కు అర్హులన్నారు. యువత, తల్లిదండ్రులు ఈ అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరారు. శనివారం తిరువూరు డివిజన్లో మరో అవగాహన సదస్సు నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాచర్‌ను కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశకు షేక్ యాకూబ్ అలీ అందించారు.

# ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా పనిచేద్దాం

## ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతిప్రియ



విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధునిక సాంకేతికతతో వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ భవిష్యత్‌కు బాటలు వేసేలా మానవవనరులను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్.శాంతి ప్రియ తెలిపారు. గురువారం స్థానిక స్టాలిన్ బిల్డింగ్ 8వ అంతస్తులోని మల్టీపర్పస్ హాల్‌లో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ చేతుల మీదుగా 5వ ఆడిట్ దివస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ మాట్లాడుతూ అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సేవలను పరిపాలనలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా ప్రజా వనరులను సక్రమంగా వినియోగిస్తూ పనిచేయాలన్నారు. సమాజంలో సమున్నత మార్పులకు నాయకత్వం వహించడం, విలువలు పునరుద్ధాటించడం, విశ్వాసం, ఆవిష్కరణ, సుస్థిరత, జవాబుదారీతనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన తర్వాత పరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనంలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్) పాత్ర ను, చేస్తున్న కృషిని వివరించారు. కాగ్ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని ఉద్యోగులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఏఎంజీ3) సుష్మా, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) ఆర్.శ్యామ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అడ్మిన్) వి.లలిత్ కుమార్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశాల్, నాబార్డ్ జీఎం మహేష్ సింగ్, ఆర్బీఐ డీజీఎం అనంతీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్స్ విజయవాడ డైరెక్టర్ రమేష్ కొండా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై పద్మావతి అమ్మవారు

## మురళీకృష్ణ అలంకారంలో తేజస్వరూపిణి



తిరుచానూరు, నవంబరు 20 ప్రభాతవార్త: తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు గురువారం ఉదయం మురళీకృష్ణ అలంకారంలో తేజోమయి అయిన పద్మావతి అమ్మవారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని సుప్రభాతంతో మేలుకొలుపు సహస్రనామార్చన నిత్య అర్చన నిర్వహించారు. తర్వాత అమ్మవారి ఉత్సవర్లను వాహన మండపంకు వేంచేపు చేసి మురళీకృష్ణ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై కొలువు దీర్చారు. అనంతరం తిరుమాడ వీధులలో భజనలు కోలాటాల నడుమ తేజోమయి భక్తులను అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కర్పూర నీరాజనాలతో అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, యుఒ అనిల్ కుమార్ సింగల్, జేఈఓ వీరబ్రహ్మాం సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, ప్రసాద్, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఆర్జిత ఇన్‌స్పెక్టర్ చలపతి, వాహనం ఇన్‌స్పెక్టర్ సుభాస్కర్, ప్రసాదం ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జగన్.. జైలుకెళ్లడం ఖాయం

## పెయిడ్ ఆర్టిస్టులతో కోర్టులను మభ్యపెట్టలేరు

## మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అనంతపురం, నవంబరు 20 ప్రభాతవార్త బ్యూరో: అక్ర మాస్తుల కేసుల్లో వైకాపా అధ్యక్షుడు జగన్ జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆరేళ్ల అనంతరం తప్పని పరిస్థితుల్లో విచారణ నిమిత్తం కోర్టుకు వెళ్తూ కూడా నిసిగ్గుగా బలప్రదర్శనకు దిగడం జగన్ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తాను కోర్టుకు హాజరైతే సమస్యలు ఎదురవుతాయని కోర్టులను నమ్మబలికే ప్రయత్నంలో భాగంగానే హైదరాబాదులో గురువారం నానా హంగామా సృష్టించారని ఓ ప్రకటన లో మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో ప్రజాబలం ఉందని చెప్పుకోవడానికి పెయిడ్ ఆర్టిస్టులతో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ వాసులను నానా ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. విచారణలో భాగంగా కోర్టులకు హాజరయ్యే వారు వినయంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కానీ జగన్ రెడ్డిలో ఎటువంటి పశ్చాతాపం కనిపించడంలేని తెలిపారు. సీఎంగా తండ్రి ఉండడాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలతో అక్రమ ఆస్తులు అర్జించిన జగన్ కోర్టు కేసుల నుంచి తప్పించుకుని ఎంతోకాలం బయట తిరగలేరని పేర్కొన్నారు.

21-11P g7exHMNWJQE.qxd:21-11P g7exHMNWJQE.qxd 1/1/02 6:19 AM Page 1



# వైభవోపేతంగా సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు



## జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో బాబా శతజయంతి వేడుకలు చారిత్రాత్మకంగా, భక్తులు ఎలాంటి ఇబ్బందులను అద్వితీయంగా జరుగున్నాయన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన్ నాయుడు, కిషన్ రెడ్డి, గడ్కరీ, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, ప్రముఖ సినీ నటి ఐశ్వరరాయ్ బచ్చన్, ఎన్‌హెచ్ఆర్సి అధ్యక్షులు రామ సుబ్రహ్మణ్యన్, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొనడం జరిగిందనా న్నరు. ఇప్పటివరకు పుట్టపర్తి పుణ్యక్షేత్రానికి 4,24,153 మంది భక్తులు విచ్చేశారని, ఇందులో చాలా మంది సాయి100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తికి 261 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 14272 మంది యాత్రికులు రవాణాసేవలు వినియోగించుకున్నారన్నారు. అదనంగా 4606 మంది యాత్రికులు ఉచిత షటిల్ బస్సు సర్వీసుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని, 230 మంది వివిఐపిలకు వాహనాలు, మినీబస్సులు ఏర్పాటు చేశామన్నారు. యాత్రికుల సౌకర్యార్థం తాత్కాలిక బస ఏర్పాట్ల భాగంగా వెస్ట్ గేటు, ఎనుములపల్లి, ప్రశాంతి నిలయం లో 1,92,151 మందికి బస ఏర్పాటు చేశామని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో 25 దాకా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 8011 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 95 మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ద్వారా వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను చేశామని, ట్యాంకర్లద్వారా 42 కేంద్రాలలో త్రాగునీటి సరఫరా, పురుషులకు, మహిళలకు వేరువేరుగా 150 చొప్పున తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 356683 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం చేశామన్నారు. 5500 మంది పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశామని, అత్యవసర సమయాల్లో సేవలందించే విధంగా 18 దాకా గుర్తించిన ప్రదేశాలలో అగ్నిమాపక సేవలను అందించడంజరుగుతుందన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం 25 సపోర్ట్ 108 అంబులెన్స్ వాహనాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచామన్నారు.. ఇప్పటివరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ సమస్యలపై స్పందించి 40 దాకా సమస్యలను పరిష్కరించడంతో పాటు సాయి 100 యాప్ ద్వారా 23 ఫిర్యాదులను స్వీకరించి వాటిపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే శిల్పారామం వద్ద సెర్ఫ్ ద్వారా హస్తకళల శిబిరాలు, ప్రతిరోజు సాయంత్రం సమయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రావతి నదీలో తెప్పోత్సవం, లేజర్ షో ద్వారా సందర్శకులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



## కేంద్రమంత్రి గడ్కరీకి పోటాపోటీగా వినతులు

అనంతపురం, నవంబరు 20 ప్రభాతవార్త బ్యూరో: దేశ ప్రధాని నరేంద్ర మోది పుట్టపర్తి పర్యటన ముగిసిన మరుసటిరోజే శ్రీ సత్యసాయి కేంద్రం అయిన పుట్టపర్తికి కేంద్ర రోడ్లు, రవాణా జాతీయ హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని మంత్రులు, శాసనసభ్యులు, ఇతర టిడిపి నేతలతో పాటు బిజెపి నేతలు కూడా నితిన్ గడ్కరిని కలిశారు.. ఈ సందర్భంగా పోటాపోటీగా ప్రజా ప్రతినిధులు తమ తమ నియోజక వర్గాల్లో రోడ్ల గురించి వినతి పత్రాలు సమర్పించుకొని తమ ప్రాంతము లో రహదారు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విన్నవించుకోవడం విశేషం. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి, బిజెపి నాయకుడు సందింటి శ్రీనివాసులు తదితరులున్నారు. తరువాత కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశాంతి నిలయానికి చేరుకొని సాయికుల్వంత హాల్లో శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్శనలో రాష్ట్ర మంత్రులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా మహా సమాధిని సందర్శించిన తర్వాత శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల గురించి కేంద్ర మంత్రి గడ్కరి సంబంధిత అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల పురోగతి, ప్రతిపాదిత ప్రాజెక్టులు, జిల్లాలో కొత్తగా గుర్తించిన కనెక్టివిటీ అవసరాలు, రహదారి విస్తరణ, భద్రతా చర్యల బలోపేతం, భవిష్యత్ రహదారి అభివృద్ధి ప్రణాళికలపై పూర్తి వివరాలు అందించారూ. సత్యసాయి జిల్లాలో రోడ్ల నాణ్యత, కనెక్టివిటీ, హైవే సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసారు.

## 23న ప్రభుత్వ విప్ దివ్య రాక

పుట్టపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య ఈ నెల 23న భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. ఆమె ఈ నెల 22న రాత్రి 09:05 గంటలకు హైదరాబాద్‌లోని కాచిగూడ నుండి యలహంక ఎక్స్‌ప్రెస్ రైలు నందు బయలు దేరి 23వ తేదిన ఉదయం 06:40 గంటలకు శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ చేరుకుంటారన్నారు. అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథిగృహంనకు ఉదయం 07:00 గంటలకు చేరుకొని ఉదయం 08:30 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారన్నారు. అనంతరం 08:35 గంటలకు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకొని జయంతి వేడుకల్లో పాల్గొంటారని, ఉదయం 10:00 గంటలకు తిరిగి శాంతి భవన్ అతిథి గృహంనకు చేరుకొని విశ్రాంతి తీసకోవడం జరుగుతుందన్నారు. సాయంత్రం 06:00 గంటలకు ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్‌కు బయలుదేరి, 06:27 గంటలకు కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలులో తిరుగు ప్రయాణం కానున్నట్లు అధికారులు తెలియజేశారు.

# ఆదివాసి దండు కన్నీటి మధ్య హిడ్మా, రాజె అంత్యక్రియలు



- అడుగడుగునా భద్రతా బలగాల ఆంక్షలు
- ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు
- 30యేళ్ల తర్వాత శవమై వచ్చిన కొడుకుని చూసి రోదించిన తల్లి
- ఆదివాసీల సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహణ

చర్ల, నవంబరు 20 ప్రభాతవార్త: మావోయిస్టు ఉద్యమ శిఖరం ఆదివాసిల ముద్దుబిడ్డ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోస్టు వాటెండ్ నేత మడివి హిడ్మా (సంతోష్), భార్య రాజే (రాజక్క)తోపాటు మరో ఆరుగురు సభ్యులు మంగళవారం మారేడుమిల్లి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన విషయం తెలిసిందే. రంపచోడవరం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం రాత్రి 11 గంటలకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. హిడ్మా మృతదేహం స్వగ్రామం అయిన పువ్వర్తి గురువారం ఉదయానికి చేరుకుంది. హిడ్మా మృతదేహం స్వగ్రానికి వచ్చిందని తెలుసుకున్న బంధుమిత్రులు, సమీప గ్రామాల ఆదివాసీలు పెద్ద ఎత్తున పువ్వర్తికి చేరుకొని హిడ్మా, రాజే (బార్య భర్తల) మృతదేహాలను చూసి బోరున విలపించారు. ఉద్యమ బాట పట్టి 30 ఏళ్ల తర్వాత శవమై ఇంటికి తిరిగివచ్చిన కొడుకు మృతదేహాన్ని చూసి ఆ ముసలి తల్లి బోరున విలపిస్తున్న తీరుతో అందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ఇంటికి రా కొడుకా కలిసి బ్రతుకు దాం అంటే ఇలా శవమై తిరిగి వస్తావా అని ఆదివాసి భాషలో పిలపిస్తుండటం చూసిన బంధువులు మరింత రోధనకు గురయ్యారు. పువ్వర్తిలో ఉన్న ఏడు గుంపుల ప్రజలు చిన్ననాటి సహచరుల కుటుంబ సభ్యుల ఆర్తనాదాల మధ్య హిడ్మా, రాజే మృతదేహాలకు ఆదివాసీల సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు లాంఛనంగా పూర్తిచేసారు.

### అడుగడునా ఆంక్షలు

హిడ్మాను కడసారి చూసేందుకు బయలుదేరిన ఆదివాసీలకు అడుగడుగునా భద్రతా బలగాలు ఆంక్షలు విధించారు. పువ్వర్తి గ్రామానికి వెళ్లే రహదాలను దిగ్బంధనం చేసి అటుగా ఎవ్వరినీ వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. హిడ్మాను చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు వస్తే భద్రతకు విఘాగం కలుగుతుందని బావించిన పోలీస్ ఉన్నతాధికారుల అనుమతి నిరాకరించారు. మీడియాను సైతం అక్కడకు పంపేందుకు నిరాకరించారు. ముందస్తుగా వెళ్లిన వారికి అడ్డంకులు లేకున్నా తర్వాత ఎవ్వరినీ అనుమతించలేదు. భద్రతా కారణాల రిత్యా దండకారణ్యంలో ఉన్న సెల్ సిగ్నల్స్‌ను ముందస్తుగానే నిలిపివేసారు. ఎవ్వరి సెల్‌ఫోన్స్ పనిచేయకుండా జామర్లు ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

### అస్తమించిన ఎర్ర సూరీడు

పచ్చని అడవిలో ఆకాశం ఎత్తుకు ఎదిగిన నిండైన చెట్ల మద్యలో అక్కడ వెసిన చిన్న గుడిసిలు. ఆ గుడారాలు లాంటి గుడిసెల్లో



అభంశుభం తెలియని ఆదివాసీలు కలుషితం లేని వాతావరణంలో నిహిస్తున్న మురియా ఆదివాసీ జాతికి చెందిన మడివి హిడ్మా మాంజుకి సరిగ్గా 43ఏళ్ల క్రితం జన్మించాడు. మడివి దేవా ఆలియాస్ (హిడ్మా) సంతోష్ చిన్నతనం నుండి చలాకీతనంగా ఉంటు అందరితో కలుపుగోలుగా తిరిగిన యువకుడు ఏడవ తరగతి చదివే సమయంలో సెలవులకు అప్పుడప్పుడూ ఇంటికి వచ్చిన క్రమంలో గ్రామంలోకి వచ్చే నక్సల్స్ పాటలకు డాన్స్‌లకు ఆకర్షితడై అతి పిన్నవయస్సులోనే ఉద్యమ బాట పట్టాడు. తెలివైన వ్యక్తి కావడంతో ఉద్యమంలో ఉంటూ హిందీ, ఇంగ్లీస్ భాషలపై పట్టు సాధించడంతోపాటు ఆయుధాల తయారీలోను తర్ఫదు పొందాడు. మావో ఉద్యమంలో అతి ముఖ్యమైన పిఎల్‌జిఏ 1వ బెటాలియన్‌కి చీఫ్‌గా వ్యవహరించి ఎన్నో ఎన్‌కౌంటర్లలో భద్రతా బలగాలను హతమర్చి సంచలనం కలిగించాడు. అతి చిన్న వయస్సులోనూ మావోయిస్టు కేంద్ర కమిటి స్థాయికి ఎదిగి ఆదివాసీ జాతి వేగుచుక్కగా వెలుగొందాడు. 30 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నాడు. మోస్టు వాండెట్‌గా మారి ఆపరేషన్ కగార్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్ర నిఘా వర్గాల కన్నుగప్పి దండకారణ్యంలో కలియ తిరిగిన ఎర్ర సూర్యుడు కొన్నాళ్లు బ్రదర్ంగా ఉందావని ఇన్నాళ్లు కడుపున పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడిన దండకారణ్యాన్ని వీడిన కొద్దిరోజులకే ఆంధ్ర-ఒడిశా బోర్డర్ (ఏవోబి)లో మారేడుమిల్లి టైగర్ జోన్ అటవి ప్రాంతంలో ఎదురుకాల్పుల్లో మడివి హిడ్మా ప్రాణాలు కోల్పోయాడు.

# సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగస్వామిని కావడం పూర్వ జన్మ సుకృతం: మంత్రి కందుల దుర్గేష్



పుట్టపర్తి, నవంబరు 20 ప్రభాతవార్త: పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించే క్రతువులో మంత్రి కందుల దుర్గేష్ భాగస్వామి అయ్యారు. ఏపీ ప్రభుత్వం సత్యసాయి శత జయంతి ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రి కందుల దుర్గేష్ సభ్యుడు కావడంతో పరిశీలన బాధ్యతలు చేపట్టి భక్తులకు అందుతున్న ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా 23వ తేదీ వరకు పుట్టపర్తిలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షి ంచనున్నారు. మానవాళిలో అధ్యాత్మికత, శాంతి, సమాజసేను పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి చేసిన ప్రయత్నాలను భావితరాలకు అందించే కార్యక్రమంలో పాలు పంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్‌కు శాంతి భవన్‌లో సహచర మంత్రులు ఎస్.సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్‌లు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రులంతా కలిసి సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. అనంతరం దగ్గరుండి వేడుకల ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మంత్రి కందుల దుర్గేష్ ను ఆప్యాయంగా పలకరించి సంభాషించుకున్నారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి దుర్గేష్‌ను కోరి వినతి పత్రం అందించారు. దారిలో వెళుతుండగా పెదపల్లి గ్రామంలో అయ్యప్ప భక్తులు మంత్రి దుర్గేష్‌ను కలిసి ఘనంగా సత్కరించారు.

# వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



నంద్యాల, నవంబరు 20 ప్రభాత వార్త: ప్రతి విద్యార్థిని వీరనారి ఝాన్సీ లక్ష్మి బాయ్‌ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. ఆంధ్ర విద్యార్థి సంఘం (ఎవిఎస్) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో శ్రీ రాజ రాజేశ్వరి స్కూల్లో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇంటి నుండి దేశం వరకు అభివృద్ధి చెందాలన్నా క్రమశిక్షణతో ఉండాలని, అది ఒక మహిళ వలన సాధ్యం అవుతుందని, వీరనారి పరాక్రవంతురాలైన ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని జరుపుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల రాజరాజేశ్వరి స్కూల్ కరెస్పాండంట్ రామేశ్వరరావు, ఆంధ్ర విద్యార్థి సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి నాగరాజు, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, అపుస్మా జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, అనురాధ, ఎవిఎస్ పాణ్యం నియోజకవర్గం కన్వీనర్ నాగ శంకర్, నగర కార్యదర్శి సుమంత్, నంద్యాల నియోజకవర్గం కన్వీనర్ హేమంత్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి ఉట్టి పడేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బహుమతులు అందించారు.

# అన్నదాతకు కొండంత అండగా చంద్రన్న

## ప్రభుత్వ సలహాదారు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్

విజయవాడ, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: అన్నదాత సుఖీభవ రెండోసారి నిధులు విడుదల చేసి రైతులకు భరోసానిచ్చారని శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ పేర్కొన్నారు. అన్నదాతకు కొండంత అండగా చంద్రన్న ఉన్నాడని అభివర్ణించారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని జగన్‌రెడ్డి ఎంత దారుణంగా నట్టేట ముంచేశారో గణాంకాలతో వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులున్నా, రైతు కష్టం విలువ తెలిసి జగన్ రెడ్డి పెట్టిన రూ.1,674.47 కోట్ల బకాయిలనూ వెంటనే చెల్లించి రైతుకు భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. అంతేగాదు రూ.4 వేల కోట్లతో ధరల స్థిరీకరణ ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించిందన్నారు. రైతును దగా చేసిన జగన్‌రెడ్డి పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతన్న కళ్లల్లో నిజమైన ఆనందం చూసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తోందని షరీఫ్ పేర్కొన్నారు.



# దుర్గమ్మ ఆలయ నూతన మాస్టర్‌ప్లాన్‌పై ఎంపి కేశినేని సమీక్ష

**దుర్గమ్మ ఆలయంలో కార్తీమాసోత్సవాల పూర్ణాహుతి**

ఇంద్రకీలాద్రి, నవంబరు 19 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయం అభివృద్ధికి రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌పై ఎంపి కేశినేని శివనాథ్ గురువారం ఆలయంలో సమీక్ష నిర్వహించారు. పశ్చిమ ఎసిపి దుర్గారావు, సిఐ గురుప్రసాద్ లు భద్రతా పరమైన అంశాలపై సూచనలందించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే, అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన యాగశాలను గురువారం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ భక్తులకందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఘాట్‌రోడ్డు మరమత్తు చేయాలని, యాగశాలలో ఎగ్జాస్ట్‌ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని భక్తబృందం ఆయనను కోరారు. రాబోయే రోజుల్లో మరమత్తులు చేయిస్తామని, త్వరలో ఎగ్జాస్ట్ ఫ్యాన్లు ఏర్పాటు చేయిస్తామని ఛైర్మన్ తెలిపారు. నూతన యాగశాల రు.5.50 కోట్లతో నిర్మాణం చేయించిన దాత సంగ నరసింహారావును ఇఓ, ఛైర్మన్లు అభినందించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ నిత్య హోమాలు, ప్రత్యేక పూర్ణాహుతి, చండీహోమాలు, నిత్య కైంకర్యాలు, దసరా ఉత్సవాల్లో జరిగే పలు పూజలు, నిర్వహిస్తామన్నారు.

### జగన్మోహినిగా శ్రీ అమ్మవారు



పాత శివాలయంలో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ అమ్మవారు జగన్మోహినిగా భక్తు లను అనుగ్రహించారు. కార్తీక మాస నక్త ఉత్సవాల్లో భాగంగా గురువారం చివరిరోజు శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రా భిషేకం, చండీ సప్తశతి హోమం, రుద్ర హోమం, మహా లింగార్చన, విశేష అలంకారాలు, కార్తీకమాస నక్తదీక్షకు పూర్ణా హుతిని మురళీ ధరన్ నంబూద్రి, రాచకొండ నాగజారు శర్మ, కొత్తపల్లి సాయికృష్ణ శర్మ తదితర పండితులు నిర్వహించారు. ఇఓ నటరాజన్ షణ్ముగం, ఛైర్మన్ మధు, తదితరులు పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలకు గురువారం పూర్ణాహుతి నిర్వహించారు. ఇఓ, ఛైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు.



దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. బిల్వార్చన వేదోక్తంగా చేశారు. ఇఓ, ఛైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. చతుర్వేద స్వస్తి, పంచహారతులు, మహానివేదనలు గావించారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవారు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.



దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన పళనిసామి దంపతులు రు.1,00,116ల విరాళాన్ని గురువారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాన్ని అందించారు.

## గోదావరి- నల్లమల సాగర్ అనుసంధానంతో వెనుకబడిన ప్రాంతాల సమ్మిళిత అభివృద్ధి



సచివాలయం, నవంబరు 20 ప్రభాతవార్త: ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు సరఫరా ద్వారా ప్రజల ఆరోగ్యరక్షణ, నల్లమల సాగర్ అనుసంధానంతో జరుగు తుందని 20సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు. గురువారం సచివాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ... కరువు ప్రాంతాల్లో జల్ జీవన్ మిషన్ అమలుకు దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత 53.850 టిఎంసీ నీటి నిల్వ సామర్థ్యం ఉన్న వెలిగొండ ప్రాజెక్టు నల్లమల సాగర్ రిజర్వాయర్‌కి బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి నదీ జలాల అనుసంధానం నిర్ణయం చారిత్రాత్మకం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఈ ప్రాంత ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని లంకా దినకర్ తెలిపారు.

## తెలుగు అయ్యప్ప స్వాములపై కేరళ పోలీసుల దౌర్జన్యాలను ఆపాలి

గుంటూరు, నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర. తెలంగాణ నుండి శబరిమల అయ్యప్ప దర్శనానికై వెళ్లే తెలుగు స్వాములను అవమానిస్తూ దౌర్జన్యపూరితంగా వ్యవహరించే కేరళ పోలీసులపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. శబరిమలై వెళుతున్న తెలుగు స్వాముల పట్ల చాలా అవమానకరంగా అసభ్యకరంగా దౌర్జన్యపూరితంగా కొందరు కేరళ పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. భక్తుల మనోభావాలను విశ్వాసాలను గౌరవిస్తూ, వారికి అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తూ గౌరవంగా మెలగాల్సిన రక్షక భటులే భక్తులను కించపరిచేలా ప్రవర్తించడం దుర్మార్గమని కేసన శంకరరావు అన్నారు.

21-11pg10.qxd:21-11pg10.qxd 1/1/02 6:02 AM Page 1



### ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో..

## తూర్పు బెంగాల్ 0-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో తూర్పు బెంగాల్ 0-2 తేడాతో వుహాన్ జియాంగ్డా చేతిలో ఓడిపోయింది. గురువారం చైనాలోని వుహాన్‌లో జరిగిన ఛాంపియన్స్ లీగ్ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో వుహాన్ జియాంగ్డా తూర్పు బెంగాల్‌ను ఓడించింది. భారత ఛాంపియన్ తూర్పు బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, షువాంగ్ ఓపెన్ ప్లే, స్పాట్ నుండి ఒక్కొక్క గోల్‌తో తన క్లాస్‌ను ప్రదర్శించింది. ఛాంపియన్స్ లీగ్ విజేత మ్యాచ్ ప్రారంభం నుండే దూకుడుగా ఆడి ఎనిమిది నిమిషాల్లోనే పురోగతి సాధించింది. భారత ఛాంపియన్ తూర్పు బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, షువాంగ్ ఓపెన్ ప్లే మరియు స్పాట్ నుండి ఒక్కొక్క గోల్‌తో తన క్లాస్‌ను ప్రదర్శించింది.మహిళల ఫుట్‌బాల్ హెవీ వెయిట్‌తో తలపడే ఈస్ట్ బెంగాల్ జట్టు రక్షణాత్మక లోపంతో భారీ మూల్యం చెల్లించింది. షువాంగ్‌పై పాంథోయ్ ఆలస్యం చేయడంతో ఫార్వర్డ్ విఫలమైంది. ఆసియా క్రీడలజతపతక విజేత, నాలుగుసార్లు చైనా మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణి అవార్డు ఇయర్‌గా నిలిచిన షువాంగ్ తన అనుభవాన్నంతా ఉపయోగించి, పాంథోయ్‌ను పక్కదారి పట్టించిఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. ఈ విజయంతో వుహాన్ జియాంగ్డా రెండు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో గ్రూప్ దశలో అగ్రస్థానానికి చేరుకోగా, తూర్పు బెంగాల్ 2రౌండ్ల తర్వాత మూడు పాయింట్లతో 2వ స్థానంలో ఉంది.మొసెల్ గర్ల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవాలంటే ఈ 23న నసాఫ్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌లో కనీసం డ్రా చేసుకోవాలి.



## ముక్కోణపు వన్డేలో భారత్ ఓటమి

### అఫ్ఘానిస్థాన్ చేతిలో 97 రన్స్‌కే ఆలౌట్

**న్యూఢిల్లీ:** భారత్ అండర్-19 ముక్కోణపు వన్డే టోర్నీలో భారత్ రెండో ఓటమి చవిచూసింది. బెంగుళూరు వేదికగా గురువారం జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ 71 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్ చిత్తు చేసింది. కేవలం 169 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక భారత్ జట్టు చతికిలపడింది. ఆఫ్ఘన్ బౌలర్ల ధాటికి భారత్ 29.3 ఓవర్లలో కేవలం 97 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ యువరాజ్ ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. యువరాజ్ 80 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 60 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి మిగిలిన వారి నుంచి సపోర్ట్ లభించ లేదు. ఆఫ్ఘన్ పేసర్ అబ్దుల్ అజీజ్ 6 వికెట్లతో టీమిండియా పతనాన్ని శాసించాడు. తన 10 ఓవర్ల కోటాలో కేవలం 38 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడితో పాటు, సలీం ఖాన్, జద్రాన్ తలా రెండు వికెట్లు సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘన్ యువ జట్టు ఇండియా బౌలర్లు చెలరేగడంతో 45.2 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఫ్ఘన్‌బ్యాటర్లలో షినోజాదా (58) టాప్ స్కోరర్‌గా నిలవగా, అజీజుల్లా మియాఖిల్ (42) ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు.





## వన్డేల్లో నం.1 డారిల్ మిచెల్

### రోహిత్‌శర్మకు భారీ షాక్




**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మకు షాక్ తగిలింది. నెలరోజుల వ్యవధిలోనే అతడు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. పురుషుల తాజా ర్యాంకింగ్స్ లో రోహిత్ శర్మ స్థానంలో న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ అగ్రస్థానంలో నిలిచాడు, భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు. సిరీస్ ఓపెనర్‌లో వెస్టిండీస్‌పై మ్యాచ్ విన్నింగ్ సెంచరీ తర్వాత గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలగే ముందు, మిచెల్ 118 బంతుల్లో 119 పరుగులు చేశాడు. ఇది అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సంపాదించిపెట్టింది. ఈ విజయంతో అతను ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, రోహిత్‌లను ఒకే రేటింగ్ పాయింట్ తేడాతో అధిగమించాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో 83 ఇన్నింగ్స్‌ల తరువాత శతకాల కరువు ముగించిన పాకిస్తాన్ స్టార్ ఆటగాడు బాబర్ ఆజామ్ ఆరో స్థానానికి చేరుకున్నాడు. టీమ్‌ఇండియా స్టార్ ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీలు వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. బౌలింగ్ పరంగా ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ఐదు వికెట్లు సహా ఆరు వికెట్లు పడగొట్టిన బుమ్రా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నం.1 బౌలర్‌గా తన స్థానాన్ని నిలుపుకున్నాడు. అతని సహచరులు కుల్దీప్ యాదవ్ మరియు రవీంద్ర జడేజా కూడా లాభాలను ఆర్జించారు, మాజీ బౌలర్లు కుల్దీప్ యాదవ్ 2స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమంగా 13వ స్థానానికి చేరుకున్నారు మరియు రెండోవాడు నాలుగు స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి చేరుకున్నాడు.

# పరువు కోసం బిగ్ ఫైట్

### మార్పులతో టీమిండియా.. సౌతాఫ్రికా సిరీస్ సమం లక్ష్యం

**న్యూఢిల్లీ:** భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో ఓటమి తర్వాత, టీమిండియా ఇప్పుడు 0-1తో వెనుకబడి ఉంది. సిరీస్‌ను సమం చేయాలంటే ఈ నెల 22 నుంచి గువహాతిలో జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ కచ్చితంగా గెలవాలి. అయితే ఈ కీలకమైన మ్యాచ్‌కు ముందు భారత జట్టులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఆడకపోవచ్చనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గిల్‌కు మెడ గాయం కారణంగా





రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం గిల్ జట్టుతో కలిసి గువహాతికి ప్రయాణించినా అతని ఆరోగ్య పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటారు. గిల్ ఒకవేళ అందుబాటులో లేకపోతే వికెట్ కీపర్‌బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ జట్టుకు నాయకత్వం వహించే అవకాశం ఉంది. గిల్ స్థానంలో ఆడించేందుకు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని తిరిగి టీమిండియాలోకి తీసుకున్నారు. మొదట్లో ఇండియాఎ తరఫున ఆడేందుకు రిలీజ్ అయిన నితీష్, గిల్ రిప్లేస్‌మెంట్‌గా జట్టుతో తిరిగి చేరాడు. మరోవైపు చైనామెన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉంది. మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. నవంబర్ నెలాఖరులో కుల్దీప్‌కు పెళ్లి ఉండటం వలన అతను బీసీసీఐకి సెలవు కోసం అభ్యర్థన పంపినట్లు తెలుస్తోంది. కుల్దీప్ లేకపోతే భారత జట్టు స్పిన్ విభాగంపై మరింత భారం పడుతుంది. ప్రస్తుత పరిస్థితులు, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌతాఫ్రికాతో జరిగే రెండో టెస్ట్‌కు భారత జట్టు సంభావ్య ప్లేయింగ్ ఎలెవన్ ఈ విధంగా ఉండే అవకాశం ఉంది. ఓపెనర్లుగా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఆడగా, మిడిల్ ఆర్డర్‌లో సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ (కెప్టెన్ వికెట్ కీపర్) ఉంటారు. ఆల్‌రౌండర్లుగా నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ ఉండగా, పేస్ బౌలర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు నాయకత్వం వహిస్తారు. ఈ బలంగా ఉన్న ప్లేయింగ్ ఎలెవన్ ద్వారా భారత జట్టు సిరీస్‌ను 11తో సమం చేయాలని గట్టి ప్రయత్నం చేయనుంది.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు ఆయుష్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత షట్లర్ ఆయుష్ శెట్టి ఆ16లో కోడై నరోకాను ఓడించాడు. ఇదే సమయంలో సాత్విక్-చిరాగ్ జోడీ కూడా వరుస గేమ్‌ల విజయంతో పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. గురువారం సిడ్నీలో జరిగిన ఈ టోర్నీలో నాల్గవ సీడ్ కోడై నరోకాను ఓడించి ఆయుష్ క్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. 20 ఏళ్ల అతను ప్రపంచ 9వ ర్యాంక్ జపనీస్ షట్లర్‌పై 21-17, 21-16 తేడాతో వరుస గేమ్‌లలో విజయం సాధించాడు. వరల్డ్ టూర్‌లో ఈ సంవత్సరంలో అతడు 6వ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. గత వారం జరిగిన కుమామోటో మాస్టర్స్‌లో కోడై చేతిలో ఓటమికి ఈసారి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. అలాగే క్వార్టర్ ఫైనల్‌కు చేరిన సాత్విక్-చిరాగ్ జోడీ పురుషుల డబుల్స్‌లో అగ్రశ్రేణి భారత జంట సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి కూడా వరుసగా రెండో గేమ్ విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. 31 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో వారు 21-18, 21-11 తేడాతో చైనీస్ తైపీకి చెందిన చింగ్ హెంగ్ సు-గువాన్ సన్ వు జంటపై విజయం సాధించారు. తొలి ఆట ప్రారంభంలో భారత ద్వయం చాలా ఇబ్బందుల్లో పడి 915తో 6 పాయింట్ల వెనుకబడి ఉంది. కానీ తదుపరి పుంజుకుని ఐదు పాయింట్లు గెలుపొంది ఆటను ముగించారు. రెండవ గేమ్‌లో ఆట వేగాన్ని పెంచి ఆధిక్యంతో మ్యాచ్‌ను గెలిచారు.



వాణిజ్యం

# రూ.46.32 లక్షలకోట్లకు పెరిగిన భారత్ టాప్‌బ్రాండ్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారతదేశంలోని టాప్100 బ్రాండ్ల సత్తా మరోసారి నిరూపితమైంది. ఈ ఏడాది వాటి మొత్తం విలువ 52,350 కోట్ల డాలర్లు అంటే సుమారు రూ.46.32 లక్షల కోట్లకు చేరినట్లు లండన్‌కు చెందిన ప్రముఖ మార్కెట్ రీసెర్చ్ సంస్థ కాంటార్ వెల్లడించింది. ఈ మొత్తం విలువ భారత జిడిపిలో దాదాపు 13 శాతానికి సమానమని 'కాంటార్ బ్రాండ్స్ రిపోర్ట్ 2025'లో పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఈ బ్రాండ్ల మొత్తం విలువ 6 శాతం పెరిగింది. నివేదిక ప్రకారం ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మరోసారి దేశంలోనే అత్యంత విలువైన బ్రాండ్‌గా అగ్రస్థానంలో నిలిచింది. ఈ బ్యాంక్ బ్రాండ్ విలువ 18 శాతం వృద్ధితో దాదాపు 4,500 కోట్ల డాలర్లకు అంటే రూ.3.98 లక్షల కోట్లకు చేరుకుంది. 2014లో ఈ రిపోర్టు ప్రారంభమైనప్పటి నుంచి చూస్తే హెచ్‌డీఎఫ్‌సీ బ్రాండ్ విలువ నాలుగింతలకు పైగా పెరగడం గమనార్హం. ఈ జాబితాలో దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 4,420 కోట్ల డాలర్లు మన కరెన్సీలో రూ.3.91 లక్షల కోట్ల విలువతో రెండో స్థానంలో నిలిచింది. టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ 4,110 కోట్ల డాలర్లు అంటే రూ.3.64 లక్షల కోట్ల విలువతో మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ఐదో స్థానంలో, ఐసిఐసిఐ బ్యాంక్ ఆరో స్థానంలో ఉన్నాయి. బ్రాండ్ విలువ పరంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో వరుసగా రెండో ఏడాదికూడా అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది కాలంలో జొమాటో బ్రాండ్ విలువ ఏకంగా 69 శాతం పెరిగింది. ఈసారి జాబితాలో అల్ట్రాటెక్ సిమెంట్, హ్యుండయ్‌తో సహా 18 కొత్త కంపెనీలకు చోటు దక్కింది. 111 విభాగాలకు చెందిన 1,620 బ్రాండ్లపై 1.45 లక్షల మంది అభిప్రాయాల ఆధారంగా ఈ ర్యాంకింగ్‌లను రూపొందించినట్లు కాంటార్ తెలిపింది.




# 'డార్క్ ప్యాటర్న్స్‌లో లేం'

### 26 ఇకామర్స్ సంస్థల వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశంలోని 26 ఇకామర్స్ కంపెనీలు తమ ప్లాట్ ఫామ్స్‌లో డార్క్ ప్యాటర్న్స్ లేవని స్వయంగా ప్రకటించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జొమాటో, జెప్టో, స్విగ్గీ, బిగ్ బాస్కెట్, జియో మార్ట్ వంటి ఇకామర్స్ ప్లాట్ ఫామ్స్ ఇందులో ఉన్నట్లు తెలిపింది. డిజిటల్ మార్కెట్ యూజర్ల హక్కుల పరిరక్షణలో ఇదొక ముందడుగు అని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ పేర్కొంది. డార్క్ ప్యాటర్న్స్ ప్రివెన్షన్ అండ్ రెగ్యులేషన్ మార్గదర్శకాలు 2023కు అనుగుణంగానే తమ ప్లాట్ ఫామ్స్ ఉన్నాయని ఆయా కంపెనీలు స్వీయంగా ప్రకటనలు సమర్పించినట్లు తెలిపింది. వినియోగదారులను తప్పుదారి పట్టించే, మోసపూరిత ఆన్‌లైన్ డిజైన్ పద్ధతులను అరికట్టేలా కేంద్రం చర్యలు చేపట్టింది. దీంతో సంబంధితకంపెనీలు అంతర్గతంగా లేదా థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహించి డార్క్ ప్యాటర్న్స్‌ను గుర్తించి తొలగించినట్లు కేంద్రం పేర్కొంది. డార్క్ ప్యాటర్న్స్ ఏవీ తమ ప్లాట్ ఫారాల్లో లేవని ఈ 26 కంపెనీలు ప్రకటించినట్లు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ సిసిపిఎ పేర్కొంది. ఫాల్స్ అర్జెన్సీ, బాస్కెట్ స్నీకింగ్, కన్‌ఫర్మ్ షేమింగ్, సబ్‌స్క్రిప్షన్ ట్రాప్, ఫోర్స్డ్ యాక్షన్, ఇంటర్ ఫేస్ ఇంటర్ ఫియ రెన్స్, బైట్ అంట్ స్విచ్, డ్రిప్ ప్రైసింగ్, డిస్‌గైజ్డ్ అడ్వర్టైజ్మెంట్స్, ట్రిక్ వర్డింగ్, నాగింగ్, సాస్ బిల్లింగ్, రోగ్ మాల్వేర్స్ వంటివి డార్క్ ప్యాటర్న్స్ కిందకు వస్తాయని తెలిపింది. ఫార్మ్ ఈజీ, జెప్టో మార్కెట్ ప్లేస్, మింత్రా, ఫ్లిప్ కార్ట్, వాల్ మార్ట్ ఇండియా, బిగ్ బాస్కెట్, మేక్ మై ట్రిప్, జియో మార్ట్, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, పేజ్ ఇండస్ట్రీస్, విలియమ్ పెన్, రిలయన్స్ జ్యూవెల్స్, క్లియర్ ట్రిప్, రిల యన్స్ డిజిటల్, టాటా 1ఎంజీ, మీషో, ఇక్సిగో, నెట్ మెడ్స్, హామ్ లెస్, అజియో, డ్యూరో ఫ్లెక్స్, టిరా బ్యూటీ, కూరాడెన్ వంటి సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. ఆయా ప్లాట్ ఫామ్స్ సొంత ఆడిట్లు పూర్తి చేసి డార్క్ ప్యాటర్న్స్ తొలగించిట్లు ప్రకటనలు చేశాయని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది.





## రూ.9వేల కోట్ల అనిల్ అంబాని ఆస్తులు జప్తుచేసిన ఇడి

**ముంబయి, నవంబరు 20:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌నకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరో గట్టి షాక్ ఇచ్చింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, తాజాగా రూ.1400కోట్ల విలువైన ఆస్తులను ప్రొవిజనల్‌గాజప్తుచేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.9000కోట్లకు చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తాజాగా జప్తు చేసిన ఆస్తులు నవీ ముంబై,చెన్నై,పూణె, భువనేశ్వర్‌లలో ఉన్నట్లు సమాచారం. అనిల్ అంబానీ నేతృత్వంలోని కంపెనీలలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఇడి కొంతకాలంగా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగానే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదే కేసులో గతంలో ఇడి సుమారు రూ.7500 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, నవంబరు 20:** సెన్సెక్స్,నిఫ్టీసూచీలు గురువారం లాభాల్లోనే ముగిసాయి. వరుసలాభాల అనంతరం నష్టాల్లోనుంచి కోలుకున్న సూచీలు రెండోసారి కూడా లాభాల్లోనే నడిచాయి. గ్లోబల్ సెంటిమెంట్ మెరుగు పడటం, ఎన్విడియా పటిష్టమైన ఫలితాలు సాధించడం వంటివి కొంత తోడయ్యాయి. విదేశీ పెట్టుబడులు కూడా దేశీయ మార్కెట్లలోకి పెరిగాయి. సెన్సెక్స్ డెరివేటివ్స్ కాలపరిమితి ముగింపు కూడా కీలకం అయింది. సెన్సెక్స్ నిఫ్టీలు రెండూ కూడా 52 వారాల గరిష్టాన్ని తాకాయి. నిఫ్టీ 26,150 ఎగువనముగిసింది. ఆర్థికసేవలు, ఇంధనం, ఆటో స్టాక్స్‌మద్దతిచ్చాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 446.21 పాయింట్లు లాభపడి 85,632.68 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ 50 కూడా 139.50 పాయింట్లుపెరిగి 26,192,15 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. ఇంట్రాడేలో రెండుసూచీలు కూడా 52 వారాల గరిష్టాన్ని బ్రేక్‌చేసాయి. గడచిన రెండు సెషన్లలోను సెన్సెక్స్ 1.13శాతం, నిఫ్టీ 1.08శాతం లాభపడ్డాయి. బజాజ్‌ఫైనాన్స్ 2.28శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.01శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.42శాతం నిఫ్టీకి మద్దతుగా నిలిచాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.13శాతం ర్యాలీ తీస్తే స్మాల్‌కాప్ సూచీ 0.17శాతం క్షీణించింది. బిఎస్‌ఇలో 1872 స్టాక్స్ పెరిగాయి. 2304 షేర్లు క్షీణించగా 186 కంపెనీలు స్థిరంగా కొనసాగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండు 0.17శాతంపెరిగి 6.543కి చేరింది. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 88.71వద్ద తచ్చాడింది. అంతకుముందు రోజు 88.48 వద్దముగిస్తే తాజాగా 88.71వద్దకు చేరింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ డిసెంబరు 5నాటికి 0.28శాతం క్షీణించి 1,22,710రూపాయలుగా నమోదయ్యాయి. ఇక కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్‌ముడిచమురు జనవరి సెటిల్‌మెంట్‌చేసింది 49 సెంట్లు లాభపడి బ్యారెల్‌కు 64 డాలర్లుగా కొనసాగింది. బయోకాన్ సంస్థ నేటి మార్కెట్‌లో 3.50శాతం క్షీణించి 395.50వద్ద నడిచింది. లోకేష్ మెషిన్స్‌కూడా 4.89శాతం క్షీణించింది. తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ 3.40శాతం లాభపడితే ట్రాన్స్‌రైల్‌లైటింగ్ కూడా 2.26శాతం లాభపడింది.ఈప్యాక్ ప్రిఫబ్ టెక్నాలజీస్ 4.85శాతంపెరిగింది. మహీంద్ర హాలిడేస్ అండ్ రిసార్ట్స్ కూడా 3.26శాతం పెరిగింది. అలాగే గ్లోబస్ స్పిరిట్స్ 2.22శాతం క్షీణించింది. మాన్ ఇండస్ట్రీస్ 4.04శాతం, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్‌కంపెనీ 1.56శాతం చొప్పున పెరిగాయి. ఇక ఐపిఒలపరంగా ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ 6.72 రెట్లు ఎక్కువ కొనుగోళ్ల బిడ్లు వచ్చాయి. 19 నవంబరున ప్రారంభించిన 21వ తేదీ ముగిసింది. ఐపిఒ ఇష్యూధర రూ.11 నుంచి రూ.120 చొప్పున ప్రకటించింది.

## మందగమనంలో కీలకరంగాల ఉత్పాదకత!

**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారత్‌లోని కీలకరంగాల ఉత్పత్తి స్థిరంగా కొనసాగింది. అక్టోబరులో ఎనిమిది కీలక పరిశ్రమల ఉత్పత్తి 162.4 పాయింట్లవద్దనే నిలిచింది. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే యధాతథస్థితిని నమోదు చేసింది. ఎరువులు, ఉక్కు, సిమెంట్, పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు అక్టోబరులో సానుకూల వృద్ధిని నమోదుచేసాయి. ఎనిమిది కీలక రంగాలు కూడా భారత పారిశ్రామిక ఉత్పత్తికి 40శాతం వాటా అందిస్తున్నాయి. సెప్టెంబరులో 3.3శాతం వృద్ధినమోదుచేసినా అక్టోబరులో నిలకడగా కొనసాగింది. ఏప్రిల్‌నుంచి అక్టోబరు వరకూ సమిష్టివృద్ధి 2.5శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. బొగ్గు ఉత్పత్తి 8.5శాతం క్షీణించింది. ముడిచమురు ఉత్పత్తికూడా 1.2 శాతం తగ్గింది. గత ఏడాదితో పోలిస్తే క్షీణత నమోదుచేసింది. సమిష్టిగా ఏప్రిల్ అక్టోబరు వరకూకూడా 1.1శాతం క్షీణించింది. ఇక సహజ వాయు ఉత్పత్తికూడా 5శాతంక్షీణించింది. పెట్రోలియం శుద్ధి ఉత్పత్తులు మాత్రం 4.6 శాతం పెరిగింది. ఇక ఎరువులు ఉత్పత్తి పరంగా 7.4 శాతం పెరిగింది. ఉక్కు ఉత్పత్తిలో కూడా 6.7శాతం వృద్ధిని నమోదుచేసింది. ఏడునెలల కాలంలో సమిష్టిగా 10.3శాతంవృద్ధిని నమోదు చేసింది. ఇక సిమెంట్ ఉత్పత్తిపరంగా చూస్తే 5.3శాతంగా ఉంది. ఏడునెలల కాలానికికూడా 7.3శాతం వృద్ధిని నమోదుచేసినట్లు ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి.

## ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్లకు భారత్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం!



**న్యూఢిల్లీ, నవంబరు 20:** భారత్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిరంగం 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోగలదని ప్రైస్‌వాటర్‌కూపర్స్ అంచనావేసింది. ప్రస్తుతం ఉన్న 282 బిలియన్ డాలర్ల టర్నోవర్‌కు మంచి వృద్ధి అవకాశాలున్నాయని అంచనావేసింది. ప్రపంచస్థాయిలో సరఫరా చెయిన్స్, దేశీయంగా కూడా పటిష్టమైన డిమాండ్, పాలసీ ఆధారిత ప్రోత్సాహకాలు వంటివి ఇందుకు దోహదంచేస్తున్నట్లు అంచనావేసింది. నీతి ఆయోగ్ పాలసీ లక్ష్యాలు, ప్రభుత్వ మద్దతు, మౌలికవనరుల ఆధునీకరణ, వ్యూహాత్మక పెట్టుబడులతో ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు భారీగా ఉంటాయని పిడబ్ల్యుసి అంచనావేసింది. మొబైల్‌ఫోన్లు, సెమికండక్టర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వంటివాటిలో వృద్ధికి అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు అంచనావేసింది. భారత్‌ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌తో ఉంది. ఈ మొబైల్‌మార్కెట్, వేరబుల్స్ రంగాన్ని 2030 నాటికి 159 బిలియన్ డాలర్లకు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఐటి హార్డ్‌వేర్ మార్కెట్ 32 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ రంగంలో డేటా సర్వర్లకు అత్యధిక డిమాండ్ ఉంది. డిజిటైజేషన్ వృద్ధి, కృత్రిమమేధ అమలు, క్లౌడ్ సేవలతో మరింత వృద్ధికి ఆస్కారం ఉందని ప్రైస్‌వాటం కూపర్స్ తెలిపింది. ఇక భారత టెలికాం మార్కెట్ గడచిన ఐదేళ్లలో ఆరురెట్లు పెరిగింది. 65శాతం 5జి డేటా 2026నాటికి వృద్ధిచెందుతుందని అంచనా. అందువల్లనే నెట్‌వర్క్ ఇన్‌ఫ్రా, ఎలక్ట్రానిక్స్ సంబంధిత పరికరాలకు డిమాండ్ పెరుగుతుందని అంచనావేసింది. ఇక ఈవీఛార్జర్లు, స్మార్ట్ ఉత్పత్తి వ్యవస్థలు ఆటోమేషన్ టెక్నాలజీలు మరింతగా పెరుగుతాయని పిడబ్ల్యుసి అంచనావేసింది. అయితే ఇందుకు మూలధన వ్యయం సవాలగా మారుతుంది. ఇన్‌ఫ్రా ఆధునీకరణ, రవాణా వ్యవస్థలు, దీర్ఘకాలిక పాలసీల అమలు, సులభశైలి వాణిజ్యం అమలుకు రావాలి. అందువల్లనే భారత్ పబ్లిక్‌ప్రవేటు భాగస్వామ్యాన్ని ఎక్కువ ప్రోత్సహిస్తోంది. దీనికి తోడు మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ ప్రణాళికలు కార్యాచరణలతో విదేశీ కంపెనీలు భారత్ భాగస్వామ్యంతో దేశంలోనే ఉత్పత్తికి ముందుకువస్తున్నాయి. లేదా టెక్నాలజీని నూరుశాతం బదలీకిసైతం అంగీకరిస్తున్నాయి. వాటిలో ఫాక్స్‌కాన్, యాపిల్, వేదాంత వంటి భారీ సంస్థలు పెట్టుబడులకు వస్తున్నాయి. వారు విస్తరణకు వెళ్లడం లేదా సెమికండక్టర్, ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్‌లో ప్రవేశించడం వంటివిచేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# వీఎంఆర్‌డిఏ ప్రతిపాదిత రహదారులను పరిశీలన

## త్వరితగతిన చేపట్టాలంటూ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ ఆదేశం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించేందుకు సుమారు రూ.175 కోట్ల ఖర్చుతో 26.72 కి.మీ పొడుగున నిర్మించతలపెట్టిన ఏడు ప్రధాన బృహత్తర ప్రణాళిక రహదారుల్లో అతి ప్రధాన రహదారులను వీఎంఆర్‌డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఎనిమిది కిలోమీటర్ల పొడవున నిర్మించబోతున్న అడివివరం - 10వ పేజీలో

# ఐఎఫ్ఆర్ -2026ను సమన్వయంతో నిర్వహిద్దాం..

## ఏర్పాట్లపై సమీక్షించుకున్న జిల్లా కలెక్టర్, నేవీ ఉన్నతాధికారులు




విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:

వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ మధ్యలో జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ)- 2026ను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం, నేవీ యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేద్దామని జిల్లా అధికారులు, నేవీ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఇరు వర్గాలు చేయాల్సిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ మేరకు గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జేసీ కె.మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, డీసీపీ మణికంఠ చందోలు, నేవీ ఉన్నతాధికారులు కమొడర్లు అమీ మాథ్యూ, రజ్నీష్ శర్మ, కెప్టెన్ ఎండీ అనూప్రజ్, కమాండర్లు వైకె కిశోర్, ప్రవీణ్ కుమార్, మనోజ్ కుమార్, కె.ఎన్. మొహంతే, లెఫ్టినెంట్ కమాండర్ వీరేందర్ కుమార్ తదితర అధికారులు ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించుకున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, రక్షణ మంత్రి, గవర్నర్, ముఖ్య మంత్రి, ఇతర రాజకీయ, అధికార ప్రముఖులు రానున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించుకున్నారు. ఎవరెవరు ఏయే పనులు చేయాలో, ఏ విధంగా సమన్వయం చేసుకోవాలో ప్రాథమికంగా నిర్ణయించుకున్నారు.

ఈ సందర్భంగా కమొడర అమీ మాథ్యూ ఫ్లీట్ రివ్యూ -2026, మిలాన్ నిర్వహణ, అథితుల రాక తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. సుమారు 100 మిత్ర దేశాల నుంచి అతిథులు విచ్చేస్తారని వారందరికీ రవాణా, వసతి సదుపాయం కల్పించాల్సి ఉందన్నారు. ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ వరకు మిలాన్ విలేజ్ కార్యక్రమం కొనసాగుతుందని, 18న రాష్ట్రపతి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్ తో పాటు, మిలాన్ ప్రారంభోత్సవం ఉంటుందని చెప్పారు. 19, 20వ తేదీల్లో మిలాన్ హార్బర్ ఫేజ్ ఉండగా, 21 నుంచి 25వ తేదీల వరకు సీ ఫేజ్ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యేందుకు అతిరథ మహారథులు హాజరవుతున్నారని, సుమారు 100 దేశాల నుంచి విశిష్ట అతిథులు విచ్చేస్తున్నారని తెలిపారు. ఐఎఫ్ఆర్ - 20226, మిలాన్ నేపథ్యంలో కాన్వెంట్ జంక్షన్ నుంచి మారుతీ జంక్షన్ వరకు, అక్కడి నుంచి నేవల్ ఫేస్, హార్బర్ ఫేస్ వరకు ఎన్.హెచ్.ఎ.ఐ., పోర్టు పరిధిలోని రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఫ్లై ఓవర్ పనులను త్వరిగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సివిల్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ పక్కాగా చేయాలని, పార్కింగ్, శానిటేషన్, సిటీ బ్యూటిఫికేషన్ పనులు సమన్వయంతో చేయాల్సి ఉందన్నారు.

### జిల్లా అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్

పలు అంశాలపై స్పందించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లాలోని వివిధ విభాగాల అధికారులకు 10వ పేజీలో

## భారీ యంత్రాల తయారీ యూనిట్‌కు

# ఏపీ ప్రభుత్వం ఆమోదం

## డోజ్కో కంపెనీ ప్రతినిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడితో భేటీ



నర్సీపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో భారీ ఎర్త్‌మూవింగ్ పరికరాలు, వాటి విడిభాగాల తయారీ యూనిట్‌ను స్థాపించేందుకు ప్రముఖ సంస్థ డోజ్కో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెం వద్ద సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు రూ.1234 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, డోజ్కో కంపెనీ ప్రతినిధులు గురు వారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీ తరపున జీఎం (జనరల్ మేనేజర్) ఫైనాన్స్ చంద్రశేఖర్, ఏజీఎం (అసిస్టెంట్ జనరల్ మేనేజర్) రామారావు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా మాకవరపాలెం పరిశ్రమలకు హోబ్‌గా మారనున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఈ ప్రాంతానికి రావడం వలన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఉన్నారు.






# నేడు 'గ్రేటర్' కౌన్సిల్

## 90 అంశాలతో సిద్ధమైన అజెండా -పలు అంశాలపై పాలక పక్షాన్ని నిలదీసేందుకు విపక్షాలు సిద్ధం -అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయొద్దంటూ కౌన్సిల్ తీర్మానానికి పట్టుబట్టనున్న వామపక్షాలు!

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరగనుంది. 90 అంశాలతో అజెండాను సిద్ధం చేశారు. అయితే.. సప్లమెంటరీ ఎజెండాలో కూడా మరొక ఉన్న అంశాల్ని చేర్చినట్లు తెలుస్తుంది. ఉద్యానవన విభాగంలో 40 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగించేందుకు కౌన్సిల్లో పెట్టారు. దోమల సీజన్ అయిపోయినప్పటికీ దోమల నియంత్రణ పేరుతో మలేరియా విభాగంలో అధికారులు కొంతమంది యూనియన్ నేతల ప్రాధ్బలంతో, కీలకమైన పాలకవర్గ సభ్యుల సిఫార్సుల మేరకు మూడు నెలల పాటు మలేరియా విభాగంలో 431 మంది సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు మలేరియా కార్మికులను కొనసాగించేందుకు అజెండాలో చేర్చారు. జోన్ 2లో 13 వార్డు ముడసర్లోవ సమీపంలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రాంగణంలో ఉన్న శిక్షణ కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ బ్లాకులో మరమ్మత్తు పనుల కోసం కోటి తొంబై తొమ్మిది లక్షలు ఆమోదానికి పెట్టడం ఆశ్చర్యానికి కలుగజేస్తుంది. కొట్లాది రూపాయలు పెట్టి నిర్మించిన పనులకు నిరుపయోగంగా వాడుకోకపోవడంతో మళ్లీ మరమ్మతుల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం పై పలువురు ప్రజా పతినిధులు మండిపడుతున్నారు. పెదగంట్యాడలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టొద్దు అంటూ కౌన్సిల్లో తీర్మానం చేయాలని, ఆ అంశాన్ని అజెండాలో చేర్చాలని, వామపక్షాల కార్పొరేటర్లు మేయర్ ను కోరారు. జీవీఎంసీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై 10వ పేజీలో

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే 'కూటమి' లక్ష్యం

## ఆర్బీఎం స్కూల్లో.. ఉన్నత పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ




10లో

# సీపీఐ నూతన రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యని కలిసిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:

విజయవాడ సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్.. నూతనంగా ఎన్నికైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యని మర్యాదపూర్వకంగా కలిసారు. విద్యార్థి సంఘం మాజీ నాయకుడుగా సేవలందించి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన నేపథ్యంలో ఎం వి ప్రణవ్ గోపాల్.. ఈశ్వరయ్య కి శుభాకాంక్షలు తెలిపి, సత్కరించారు.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అభివృద్ధి

## పక్షం రోజుల్లోనే రూ.25 కోట్ల పనులకు శ్రీకారం: గంటా





10లో

# ధాన్యం కొనుగోలు కోసం మిల్లర్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలి : జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి



అనకాపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి తెలిపారు. గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ తమ చాంభర్‌లో పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ఖరీఫ్ 2025-26లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ పేజీలో

# మానవత్వమా నీవెక్కడ..!

## పుట్టిన పసికందును ముక్కలుగా నరికేసి కాలువలో పడేసిన వైనం -తాటి చెట్లపాలెంలో విషాద ఘటన



10లో

# చిత్రాలయ మాల్‌లోకి ఉగ్రవాదులు..!



10లో

# అల్లూరి జిల్లాలో చిన్నారుల వరుస మరణాలు

నిర్లక్ష్యంగా ప్రభుత్వం.. వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం -జిల్లాలో తక్షణమే డోర్ టు డోర్ సర్వే చేయాలి -చిన్నారుల మృతుల గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి -పాడేరు మాజీ ఎమ్మెల్యే,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్

10లో

## బోని రైతులకు అన్నదాత సుఖీభవ సాయం విడుదల



ఆనందపురం, నవంబర్ 20, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం బోని గ్రామ రైతులకు రెండు విడతల ఆర్థిక సాయం జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోని గ్రామం ఇనాం గ్రామం కావడంతో మొదట విడత నిధులు జమకాలేదు. ఈ విషయాన్ని రైతులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్లగా చర్యలు తీసుకున్నారు. దీంతో రెండు విడతలు కలిపి రైతులకు జమ అవుతున్నాయి. దీనిపై బోని గ్రామస్తులు తమ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ సూరల సత్య ప్రసాద్ గ్రామస్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత దంత వైద్య శిబిరంలో వంద మందికి పరీక్షలు

ఆనందపురం, నవంబర్ 20, ప్రభాతవార్త:



ఆనందపురం మండలం లొడగలవానిపాలెం గ్రామంలో సర్పంచ్ లొడగల రాజేశ్వరి,రమణ ఆధ్వర్యంలో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సంగివలస అనిల్ నీరుకొండ డెంటల్ సైన్సెస్ వైద్య బృందం దంత పరీక్షలు నిర్వహించింది. శిబిరంలో వంద మందికి దంత పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ నీరుకొండ వైద్యశాల ప్రిన్సిపల్ డాక్టర్ వంశీకృష్ణారెడ్డి, వైద్యులు శివ, స్వాతి, సుకన్య, ఎన్వి సాయికుమార్, తరుణ్, వరుణ్ ,భావన, లికిత సేవలందించారు.

## రాష్ట్రస్థాయి ఖో-ఖో క్రీడా పోటీలకు సిర్లపాలెం విద్యార్థులు


ఆనందపురం నవంబర్ 20, ప్రభాతవార్త:



అనకాపల్లి జిల్లా లంకెలపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్- 14 బాల బాలికల ఖో-ఖో సెలక్షన్స్ లో భీమిలి డివిజన్ తరపున సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి రేగాని శృతిక, సారిక పవిత్ర, యర్ర హారతి, సిర్ల చైత్రహర్షిని మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయిలో ఆడనున్నారు. అలాగే ఇటీవల ఆనందపురం హైస్కూల్లో జరిగిన సీనియర్స్ ఖో-ఖో విభాగంలో ఉమ్మడి విశాఖజిల్లా తరపున రాష్ట్రస్థాయి పోటీలలో ఆడడానికి బాలుర విభాగంలో చందక మహేష్, బాలికల విభాగంలో బంటుబిల్లి సృజన, కొట్ల దీక్షిత, రేగాని శృతిక ఎంపిక కాగా, రగ్బీ గేమ్స్ పోటీలకు బంటుబిల్లి రేవతి, వాలీబాల్ గేమ్‌కు పాసల శ్యామసుందర్, మారిక వంశీ ఎంపికయ్యారని పాఠశాల పీడీ బత్తుల సత్యం తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, గ్రామ సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, పాఠశాల చైర్మన్ కోరాడ గౌరీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.


## పోలీసుల అత్యుత్సాహంతో అనంతుని ఆలయ రాబడికి గండి

పద్మనాభం, నవంబరు 20, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో బుధవారం జరిగిన అనంత పద్మనాభస్వామి దీపోత్సవంలో పోలీసులు అత్యుత్సాహం చూపడంతో ఆలయ రాబడికి గండి ఏర్పడిందని ఉత్సవ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. అయితే కొండపై ఉన్న స్వామివారి ఆలయానికి మధ్యాహ్నం ఒక మారిదిగా భక్తులు రద్దీ ఏర్పడింది. దీంతో భక్తులు బారులు తీరారు. దీనికి కారణం భక్తులకి టిక్కెట్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని నెపంతో టిక్కెట్లు లేకుండా భక్తులను పోలీసులు ఆలయంలోకి వదిలేసారు. దీంతో సుమారు ఏడె నుండి అరవై వేల రూపాయల రాబడికి గండి ఏర్పడిందని కమిటీ సభ్యులు బహిరంగంగా చర్చిస్తున్నారు. అయితే ఆలయ బయట మార్గం ద్వారా పోలీసులు, నాయకులు, ఇతర శాఖల అధికారులు ప్రవేశించి స్వామివారిని దర్శించుకోవడంతో భక్తులు బారికేడ్లలో నిలిచిపోయారని అక్కడ ఉన్న వాలంటీర్లు వాగ్వివాదం చేసారని భక్తులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఆలయ రాబడికి గండికొట్టే చర్యలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వి.ఆర్.ఎ.లు ధర్నా




పద్మనాభం, నవంబరు 20, ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం పద్మనాభం తహశీల్దారు కార్యాలయం వద్ద మండలంలో పలు గ్రామాల వి.ఆర్.ఎ.లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి వి.ఆర్.ఎ.ల మండల సంఘ అధ్యక్షుడు పి.సాదు మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై సేవలను అందిస్తున్నప్పటికీ తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్ర బాబు 6500 నుండి 10500లకు పెంచారని, అలాగే ఆయన ఇచ్చిన డి.ఎ రూ.300ను గత వైసీపీ ప్రభుత్వం తమ నుండి రికవరీ చేసిందని ఆయన ఆరోపించారు. తమకు ప్రమోషన్లు వేసేలా, జీతాలు పెంచాలని, అర్హతలు ఉన్న వీఆర్ఏలకు వీఆర్‌ఓలుగా పదోన్నతి ఇవ్వాలని, ఏళ్ల తరబడి నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని డిమాండ్లపై వారు డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ వినతిపత్రం అందజేసారు.

## అనంతపద్మనాభస్వామి హుండీ ఆదాయం నాలుగు లక్షల 11 వేలు

పద్మనాభం, నవంబరు 20, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి హుండీ ఆదాయం నాలుగు లక్షల 11 వేల 660 రూపాయలు వచ్చిందని ఆలయ ఈఒ.పి.ఎల్.ఎన్.రాజు చెప్పారు. ప్రతి సంవత్సరం అనంతుని దీపోత్సవం మరుసటి రోజు లెక్కింపు జరుగుతుంది. ఈ నేపథ్యంలో గురువారం కుంతీ మాధవ స్వామి ఆలయంలో ఆయన ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ఈ హుండీ లెక్కింపు జరిగింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు లెక్కింపు జరిగింది. గత సంవత్సరం మూడు లక్షల ఎనభై వేల రూపాయలు ఆదాయం రాగా ఈ సంవత్సరం సుమారు ముప్పై వేల రూపాయలు ఆదాయం అదనంగా వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం, ఎర్రినాయుడు, మొకర సన్నిబాబు, నాగేష్, ఆలయ సిబ్బంది అచ్చుంనాయుడు, ముచ్చుపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభస్వామి కొండ తొలిమెట్టు వద్ద శాశ్వత మండపం నిర్మాణం



పద్మనాభం, నవంబరు20, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభ స్వామి కొండ తొలిపావంచా వద్ద శాశ్వతంగా ఉండే మండపంను తన సొంత నిధులతో నిర్మిస్తారని మాజీ ఎంపి.బొత్స ఝాన్సీ అన్నారు. బుధవారం రాత్రి అనంతుని దీపోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేసారు. అనంతరం కొండ మెట్లపై కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా స్వామివారిపై ఉన్న కమ్మల పందిరిని పరిశీలించారు.అనంతరం స్థానిక నాయకులు, ఆలయ అధికారులతో మాట్లాడుతూ వచ్చే ఏడాది దీపోత్సవానికి కొండ తొలిపావంచాపై శాశ్వతంగా మండపంను సొంత నిధులతో నిర్మిస్తారని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు,నాయకులు తాలాడ పద్మనాభం, బుగత సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌కు ఏడుగురు క్రీడాకారుల ఎంపిక

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ(జీఏడీ) స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా అమరావతిలో నిర్వహించిన ఏపీ సివిల్ సర్వీసు లాన్ టెన్నిస్ పోటీలలో వివిధ శాఖల నుంచి పాల్గొన్న క్రీడాకారుల్లో.. డిసెంబర్ 16 నుంచి 20 వరకు గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో జరగనున్న పోటీలకు ఎంపిక చేశారు. ఏపీ సివిల్ సర్వీసు లాన్ టెన్నిస్ పోటీలలో పాల్గొన్న 50 మంది క్రీడాకారుల నుంచి అర్హత సాధించిన ఏడుగురు క్రీడాకారులు గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో జరగబోవు ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ టోర్నమెంట్ పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కొమ్మి రమేష్ ఎంపికచేయబడ్డారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే 'కూటమి' లక్ష్యం

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త:

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గురువారం ఉదయం ఆర్బీఎం స్కూల్లో ఉన్నత పాఠశాల ఆవిర్భావ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రజల ఆకాంక్ష మేరకు, ఎన్నికల సమయంలో స్థానిక ప్రజల వినతి మేరకు, పాఠశాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పదవ తరగతి వరకు.. అదే పాఠశాలలో చదువుకునే విధంగా అవకాశాన్ని కల్పించారు. ఇప్పటివరకు ఎనిమిదవ తరగతి వరకు విద్యను అభ్యసించి.. అనంతరం ఉన్నత పాఠశాలకు వేరే స్కూల్లో చేరవలసిన ఆవశ్యకత ఉండేదని వివరించారు. ఎమ్మెల్యే వంశీ ప్రత్యేక చొరవ చూపి, ఉన్నత పాఠశాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, తాను మాట ఇచ్చానంటే కచ్చితంగా అమలు చేసి తీరుతానని, విద్యార్థులు ఇబ్బందులు దృష్ట్యా అదే పాఠశాలలో పదవ తరగతి చదువుకునే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, ప్రభాకర్ మాస్టర్, ఎంఈఓ పైడప్ప నాయుడు, పుష్ప రాగిణి, స్కూల్ కమిటీ చైర్మన్ నాగమణితో పాటు స్టేట్ డైరెక్టర్ రూప, స్థానిక సీనియర్ నాయకులు శ్రీమతి గాయత్రి, మహేష్, కూటమి వార్డు పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మద్రివేముల శ్రీనివాస్, స్థాని కార్పొరేటర్ బిపిన్, ఇతర పెద్దలు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో శరవేగంగా అభివృద్ధి

మధురవాడ, నవంబర్ 20, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కేవలం పక్షం రోజుల్లోనే నియోజకవర్గంలో రూ.25 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. జీవీఎంసీ 5 వ వార్డులో ప్రతిపాదించిన రూ.6 కోట్ల పనులకు సాయిరాం కాలనీలో గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7వ వార్డులో రూ.7.3 కోట్లు, 4 వ వార్డులో రూ. 4 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల వంటి పనులు చేపట్టామన్నారు. రూ.3.23 కోట్లతో నిర్మించనున్న చంద్రపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి, కుమ్మరిపాలెంలో రూ.4.5 కోట్లతో ప్రతిపాదించిన ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులు మొదలు పెట్టామని పేర్కొన్నారు. రూ.1.4 కోట్లతో సింహాచలం బీఆర్టీ ఎస్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించామన్నారు. అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే జీవీఎంసీ వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.150 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. భీమిలి నియోజకవర్గంలో 2014-19 మధ్యలో రూ.4,700 కోట్లతో పనులు చేపట్టి అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపించామన్నారు. ఇప్పుడు కూడా అదే స్థాయి అభివృద్ధి చేసి.. 93 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకుంటానని చెప్పారు.

### పద్మనాభం ఘాట్ రోడ్డు పట్టుదలతో పూర్తి చేశాం..

2014-19 మధ్యలో అనంత పద్మనాభస్వామి ఘాట్ రోడ్డు పనులు 80 శాతం పూర్తి చేశామని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన 20 శాతం పనులు చేయలేక చేతులెత్తేసిందని గంటా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టుదలతో ఘాట్ రోడ్డును పూర్తి చేసి స్వామివారి దీపోత్సవానికి అందుబాటులోకి తెచ్చానని తెలియజేశారు. బుధవారం నాటి దీపోత్సవానికి 2 లక్షల మంది భక్తులు తరలి వచ్చినా ఘాట్ రోడ్డు పూర్తవడం వల్ల రద్దీ పరంగా ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అసంపూర్ణంగా ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయడం కోసం మున్సిపల్ మంత్రి నారాయణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ తేజ్ భరత్ లతో సమావేశం కానున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ గత ప్రభుత్వాన్ని మించిన సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. దేశానికి వచ్చే ప్రతి మూడు ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రాకు వస్తే.. ఆంధ్రకు వచ్చే ప్రతి మూడు ప్రాజెక్టుల్లో ఒకటి భీమిలికి వస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, మాన్యాల సొంబాబు, బోయి శ్రీను, వాండ్రాసి అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, కె.అచ్యుతరావు, బోయి రమాదేవి, నక్కా శ్రీధర్, ఈగల రవికుమార్, గాడు అప్పలనాయుడు, కె. శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'గ్రేటర్' కౌన్సిల్

9వ పేజీ తరువాయి ..

వైసీపీతో పాటు ఇతర పక్షాల కార్పొరేటర్లు పాలకపక్షాన్ని నిలదీసేందుకు సన్నద్ధమయ్యారు. కోటమి పాలకవర్గంలో కొంతమంది కీలక నేతలు చేస్తున్న అవినీతి అక్రమాలపై నేడు కౌన్సిల్లో చర్చకు రానున్నాయి. కోడి వ్యర్థాల చెత్త తో పాటు, పలు నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై జీరో అవర్ చర్చించనున్నారు.

## ఐఎఫ్ఆర్ -2026ను సమన్వయంతో నిర్వహిద్దాం..

9వ పేజీ తరువాయి ..

దిశానిర్దేశం చేశారు. కార్యక్రమ నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఐఎఫ్ఆర్‌తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయి కాబట్టి, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలన్నారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, ఇతర ప్రముఖులతో పాటు, సుమారు 100 దేశాల నుంచి ప్రతినిధులు వేడుకల్లో భాగస్వామ్యం అవుతారు కావున అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్.హెచ్.ఏ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్ సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్దేశించారు. రోడ్లు, డ్రెయిన్లు, కాలువల ఆధునికీకరణ, ప్రస్తుతం పోర్టు రోడ్డులో మారుతీ జంక్షన్ వద్ద చేపడుతున్న వంతెన, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆయల్, గ్యాస్ పైప్ లైన్ల మార్పులు, కేబుళ్ల మార్పు, ఇతర ప్రక్రియలను ప్రణాళికాయుతంగా చేపట్టాలని చెప్పారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్.హెచ్.ఎ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులతో పాటు, ఇన్చార్జి ఆర్డీవో సుధాసాగర్, ఎన్.హెచ్.ఎ.ఐ. పీడీ ప్రభత్ రంజన్, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కోసం మిల్లర్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

9వ పేజీ తరువాయి ..

ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్లు అందరు కూడా ఈ- బ్యాంక్ గ్యారంటీలను పౌర సరఫరాల శాఖకు వెంటనే సమర్పించాలని మరియు నాణ్యమైన ధాన్యం సంచులను సిద్ధం చేసుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించాలన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సీజన్ కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లు, సమన్వయం మరియు మిల్లింగ్ ప్రక్రియపై చర్చించారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాల నుంచి ఇండెంట్ అందిన వెంటనే మిల్లర్లు నాణ్యమైన సంచులు మాత్రమే వారికి అందజేయాలన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ సమయంలో రైసు మిల్లర్ల వద్ద ఉన్న మాయిస్చర్ మీటర్లను ఉపయోగించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా జరపాలన్నారు. రైస్ మిల్లులో కూడా మాయిస్చర్ మీటర్లు ఉన్నందున తేమ శాతం విషయంలో గాని నాణ్యతా ప్రమాణాలలో గాని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు, అధికారులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మూర్తి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ పి.జయంతి, రైసు మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో రెండు చోట్ల అగ్ని ప్రమాదాలు

### మద్దిలపాలెం కార్ల షోరూంలో ఎగిసిపడిన మంటలు - మధురవాడలోని స్క్రాప్ దుకాణంలో అగ్నికి ఆహుతైన తుక్కు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని గురువారం మద్దిలపాలెం, మధురవాడ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగాయి.. ఈ ప్రమాదంలో భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. మద్దిలపాలెం కార్ల షోరూంలో విశాఖ మద్దిలపాలెంలోని ఓ కార్ల షోరూమ్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటల ధాటికి 2 కార్లు దగ్ధమయ్యాయి, మరో రెండు కార్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. నాలుగు ఫైరింజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు వెళ్లే జాతీయ రహదారి సమీపంలో వంశీ ఫంక్షన్ హాల్ కింద ఈ కార్ల షోరూమ్ ఉంది. ఐదంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్లో విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. మధురవాడలో స్క్రాప్ దుకాణంలో విశాఖలోని మధురవాడ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక కొమ్మాది సమీపంలోని దేవిమెట్ట ప్రాంతంలో ఉన్న ఓ తుక్కు దుకాణంలో అకస్మాత్తుగా మంటలు ఎగసిపడ్డాయి. ఇవి అక్కడి ప్లాస్టిక్ వస్తువులకు అంటుకోవడంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఎగసిపడుతున్న అగ్నికీలలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తుక్కు దుకాణాన్ని మధురవాడ ప్రియదర్శిని కాలనీకి చెందిన శామ్యూల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

## గాజువాక బీజేపీ ఇంచార్జ్ కెఎన్ఆర్ అధ్యకతన భాజపా ఆత్మీయ సమావేశం



గాజువాక,నవంబర్20,ప్రభాతవార్త

గాజువాక హోటల్ లో నియోజకవర్గం భాజపా ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర మీడియా పేన లిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పరశురాంరాజు పాల్గొని మాట్లాడుతూ పార్టీ బలోపేతం కావాలంటే చేరికలు అవసరం అన్నారు. ఇటీవల పార్టీలో చేరిన వైసీపి 86వ వార్డు మాజీ అధ్యక్షుడు ధామా సుబ్బారావుకి, మాజీ ఉక్కు ఉద్యోగి బాస్కరనాయుడు, సుమంత్‌లకు సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. దామా సుబ్బారావు మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరానని అన్నారు. జిల్లా ప్రదాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, కృష్ణంరాజు, దానేష్, సోంబాబు, ముసలయ్య, గూటూరు శంకరరావు, బాటా శ్రీను,పేర్ల అప్పారావు, పేర్ల సత్యారావు, నాగేశ్వరరావు, బొండా యల్లాజీరావు, రంగనాయకులు, అప్పలరాజు, పావని, రోహిణి, కట్టా పద్మ పాల్గొన్నారు.

## వీఎంఆర్డిఎ ప్రతిపాదిత రహదారులను పరిశీలన

9వ పేజీ తరువాయి ..

గండిగుండం రహదారి, 2.2 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న గంభీరం రహదారిని, 1.4 కిలోమీటర్ల పొడవున గంభీరం - పరదేశిపాలెం రహదారిని, మూడు కిలోమీటర్ల పొడవున నిర్మించే బోయపాలెం కాపులుప్పాడ రహదారిని పరిశీలించి ప్రస్తుతం అడ్డంకులు, అవరోధాలు లేని ప్రాంతాల్లో పనులను వేగవంతం చేయాలన్నారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకొంటూ నిర్దేశించిన గడువు లోపల పనులను ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారులన్నీ అతి త్వరలో ప్రారంభించనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే ముఖ్యమైన రహదారులని, జాతీయ రహదారిపై ప్రయాణ ఒత్తిడి తగ్గించి త్వరగా విమానాశ్రయానికి చేరుకోవడంలో ఈ రహదారులన్నీ దోహదపడతాయన్నారు. ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారిణి శిల్పా, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన రావు, కార్యనిర్వహక ఇంజినీర్ రామరాజు, ఉప కార్యనిర్వహక ఇంజినీర్లు విశ్వనాథ్, రవిశంకర్, సహాయక ఇంజనీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వమా నీవెక్కడ..!

9వ పేజీ తరువాయి ..

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) మాయమై పోతున్నడమ్మా మనిసన్న వాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు.. అంటూ ఓ కవి పాట రూపంలో మానవత్వం మంట కలిసి పోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు.. నేడు అది మరోసారి అక్షర సత్యం అయింది. మానవత్వాన్ని మంటగలిపి పుట్టిన పసికందును ముక్కలుగా నరికేసి కాలువలో పడేసిన ఘటన కంటతడి పెట్టిస్తుంది. తాటి చెట్లపాలెంలో జరిగిన ఈ అమానుష సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. కంచరపాలెం పరిధిలోని తాటి చెట్లపాలెం నుంచి కంచరపాలెం సర్వీస్ రోడ్డు వైపు వెళ్లే మార్గంలో బెతస్త చర్చ్ వెనకాల సంజీవయ్య కాలనీ -1 సచివాలయం సమీపంలోని ఇళ్ల మధ్యలో గల కాలువలో పుట్టిన బిడ్డను ముక్కలు ముక్కలుగా నరికి గుర్తుతెలియని వ్యక్తులు పడేశారు. వేరు వేరు భాగాలుగా విడిపోయి కాలువలో కనిపించిన పసిబిడ్డ శరీర భాగాలను గురువారం తెల్లవారుజామున స్థానికులు చూసి కంటతడి పెట్టారు. సమాచారం అందడంతో కంచరపాలెం సీఐకే రవికుమార్, ఎస్సై రవికుమార్ సిబ్బందితో అక్కడకు చేరుకొని పరిశీలించారు. పుట్టగానే పసికందును చంపేసి పడేశారా, లేక జీవించి ఉండగానే అలా చేశారా అన్నది పోస్టుమార్టం రిపోర్టు బట్టి ఆధారపడి ఉంటుందని సీఐ కె రవికుమార్ తెలిపారు. స్థానికంగా ఉన్నవారా లేక బయట నుండి వచ్చినవారు ఈ పని చేశారా అన్నది దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. సమీపంలోని సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే క్లూస్, ఫోరెన్సిక్ టీములు అక్కడికి చేరుకొని నమూనాలను సేకరించారు. పసికందు శరీర భాగాలను పోస్ట్ మార్టం నిమిత్తం కే జి హెచ్ మార్చురీకి తరలించారు. వివాహేతర సంబంధం వలన పుట్టిన పసికందును ఇలా చేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సిఐ కే రవికుమార్ నేతృతంలో కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లూరి జిల్లాలో చిన్నారుల వరుస మరణాలు

పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు.. శిశువులు మరణిస్తున్నా.. చిన్నారుల మరణాలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవడంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడారు. అల్లూరి జిల్లాలో చిన్నారుల వరస మరణాలు జరుగుతున్న నివారణ చర్యలు చేపట్టడంలో అలసత్వం వహిస్తు న్నారని ఆమె ఆరోపించారు. అల్లూరి జిల్లా ముంచంగి పుట్టుమండలం దారెల పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామాన్ని ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ సుభద్ర, అరక ఎమ్మెల్యే మత్యలింగంతో పర్యటించి మృతి చెందిన చిన్నా రుల బాధిత తల్లిదండ్రులను పరామర్శించి చిన్నారుల మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నామన్నారు. సలీంబా, డొక్కరిపుట్టు, చీమచింత, కుమ్మరిపుట్టు గ్రామాల్లో నెలరోజుల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. చిన్నారుల మృతి చేందుతున్నా అధికారులు డేటా సరిగా ఇవ్వకుండా ముగ్గురు చిన్నారులు మాత్రమే మరణించారని డిఎంఅండ్ హెచ్ఓ, మెడికల్ సిబ్బంది తప్పుడు నివేదికలు ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే జీ.కే. వీధి మండలం అద్దరవీదిలో ఒక చిన్నారి మరణించిందని అదే విధంగా రంపచోడవరం నియోజవర్గంలో చింతూరు ఐదు సంవత్సరాల శ్రీజ అనే పాప అంగన్వాడి కేంద్రానికి వెళ్తూ దారి మధ్యలో మరణించిందన్నారు. అలాగే పెదబయలు మండలం లింగేటి కొత్తూరు గ్రామానికి చెందిన మూడు నెలల చిన్నారినీ సమీప పీహెచ్సికి తీసుకెళ్లగా పాడేరు జిజిహెచ్‌కు రిఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ ఆ చిన్నారి మరణించిందన్నారు. ఇలా వరుసగా చిన్నారుల మరణిస్తున్న కూడా అధికారులు నీమ్మకునిలెత్తినట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధాకరం అన్నారు చిన్నారులకు ఆరోగ్యం బాగోలేక సమీప ఆసుపత్రికి తీసుకువెళ్లిన ఆసుపత్రిలోనే మరణించడం బాధాకరమైన విషయం అని భాగ్యలక్ష్మి అన్నారు. అయితే కొంతమంది చిన్నారులు వివిధ వ్యాధులు కారణంగా, ఆపరేషన్లు తర్వాత ఇద్దరు చనిపోయారని భాగ్యలక్ష్మి తెలిపారు ఏజెన్సీలో ఉష్ణోగ్రత తగ్గి చలి తీవ్రత ఎక్కువ కావడంతో హైపోథెర్మియాతో ఊపురుతిత్తుల వ్యాధులతో పిల్లలు చనిపోవడం జరుగు తుందన్నారు. డిఎం అండ్ హెచ్ఓ ఈ చిన్నారుల మరణాలపై ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇస్తున్నారని భాగ్యలక్ష్మి ఆరోపించారు. డిఎం అండ్ హెచ్ఓ ఖచ్చితమైన నివేదిక ప్రభుత్వానికి ఇచ్చి ఉంటే ఆయా గ్రామాల్లో ఇప్పటికే మెడికల్ క్యాంపు ఏర్పాట్లు చేసేవారని భాగ్యలక్ష్మి ఆన్నారు.అలాగే కేజీహెచ్ ఎస్టి సెల్ ను సంప్రదించ ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగితే వివిధ వ్యాధులతో 23 మంది చిన్నారులు చికిత్సలు పొందుతున్నారని అక్కడ వైద్యులు పేర్కొన్నార న్నారు. దీన్ని బట్టి చిన్నారుల అత్యవసరత ఎంత ఉందో అధికారులు గమనించాలన్నారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చిన్నారులంతా అల్లూరీ జిల్లాకు చెందిన వారేనని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పాడేరు ఏజెన్సీ 11 మండలాలు, రంపచోడవరం ఏజెన్సీ 11 మండలాల్లో తక్షణమే డోర్ టు డోర్ సర్వే నిర్వహించి చిన్నారులను గుర్తించి అవసరమైతే కేజీహెచ్, జిజిహెచ్, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి ప్రత్యేక వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతంలో వైద్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే పాడేరు మెడికల్ కాలేజీలో అన్ని విభాగాలు అందుబాటులోకి తీసుకురావాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశ్రమాల్లో పర్యవేక్షణ లోపం కారణంగా విద్యార్థులు ఆస్పత్రి పాలవుతున్నారని భాగ్యలక్ష్మి అన్నారు. వైసిపి మహిళా నాయకులు సత్యవతి,సుశీల,నాగేష్, కొండాజీ,బాబురావు పాల్గొన్నారు.

## చిత్రాలయ మాల్‌లోకి ఉగ్రవాదులు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గురువారం రాత్రి 10గంటలు.. ఆయుధాలు ధరించిన కొంత మంది ఉగ్రవాదులు జగదాంబ ప్రాంతంలో ఉన్న చిత్రాలయ షాపింగ్ మాల్‌లోకి చొరబడ్డారు. జిహాద్ అంటూ ప్రధాన ద్వారం వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డెల పై దాడి చేసి లోపలకు ప్రవేశించారు. మొత్తం షాపింగ్ మాల్ ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు .. మాల్ లోపల ఉన్న వారిలో కొందరిని బందీలుగా చేసి ఓ గదిలో దాచారు..ఈ విషయాన్ని గమనించిన ప్రజలు, మాల్‌లో ఉన్న వారు భయాందోళనకు గురై. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఈ విషయాన్ని ఆక్టోపస్ బృందానికి తెలియజేశారు. ఆక్టోపస్ బృందాలు వెంటనే అప్రమత్తమై.. చిత్రాలయ షాపింగ్ మాల్ ప్రాంగణానికి చేరుకున్నాయి. ఆక్టోపస్ బృంద సభ్యులు కొంత సేపు సమాలోచనలు జరిపారు. ఉగ్రవాదులు చొరబడిన ప్రాంతం, చిత్రాలయ మాల్ పరిసరాలు, లోపలకు వెళ్లే మార్గాలు, లోపల పరిస్థితులు తదితర అంశాలపై ప్రాథమికంగా అవగాహన ఏర్పరుచుకుని.. కొంత మంది సభ్యులు ఒక బృందంగా ఏర్పడ్డారు.చిత్రాలయ మాల్‌ను చుట్టుముట్టారు.కొంత మంది ఆక్టోపస్ స్నైపర్ సభ్యులు భవనాల పైకి చేరుకుని మాటువేశారు. మరోవైపు ఆక్టోపస్ బృందం లోపలకు ప్రవేశించింది.. మరోవైపు బాంబులను నిర్వీర్యం చేసే బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. ఉగ్రవాదులు ప్రజలను బందీలుగా చేసి దాచిన గదిని ఆక్టోపస్ బృందం కనుక్కున్నారు..ఇరువర్గాల మధ్య దాడులు జరిగాయి.. అనంతరం ఆక్టోపస్ ఉగ్రవాదులను మట్టుబెట్టింది. బందీలుగా ఉన్న ప్రజలను సురక్షితంగా విడిపించింది..ఈ ఆపరేషన్ అర్ధరాత్రి 2.30 వరకు దాటి సాగింది.ఈ ఆపరేషన్లో ఆక్టోపస్ బృందాలు అత్యాధునిక ఆయుధాలు వినియోగించారు. ఇదంతా నిజమే అనుకుంటే పొరపాటే! విపత్కర సమయాల్లో రక్షణ వ్యవస్థను అప్రమత్తం చేయడానికి ఆక్టోపస్ నిర్వహించిన మాక్ డ్రిల్ ఇది. అక్టోపస్ డిఎస్పి జగ్గు నాయుడు, మరో డిఎస్పి బి కృష్ణ ఆధ్వర్యంలో ఆక్టోపస్ సిఐ ఉమాశంకర్ తమ బృందం స్థానిక మహారాణి పేట పోలీస్ స్టేషన్ సిఐ దివాకర్ యాదవ్ టీమ్, ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ, ఫైర్, డి ఎం అండ్ హెచ్ ఓ, విశాఖ సిటీ బీడీ టీం, విశాఖ సిటీ ఆర్మడ్ టీం, చిత్రాలయ మేనేజ్మెంట్, సిబ్బంది సహకారంతో మాక్ డ్రిల్ విజయవంతంగా ముగిసింది.


VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PADALA D V V S NARAYANA REDDY S/O PADALA AMMI REDDY, previously called PADALA DURGAVEER-AVENKATASATYANARAYANA REDDY, R/O D.NO. 2-32, NARAYYA GARI STREET, ALAMURU, PENUMANTRA, WEST GODAVARI now changed my name from PADALA DURGAVEERA VENKATASATYANARAYANA REDDY to PADALA D V V S NARAYANA REDDY Henceforth I will be called as PADALA D V V S NARAYANA REDDY for all purposes. (Ro.No.31005)

★ I, KATTOJU SRINIVAS RAO S/O KATTOJU SURYA NARAYANA, previously called KATTOJU SRINIVASA RAO R/O D.NO. 5-8, BORAVANIPALEM, PARADESIPALEM, VIZAG now changed my name from KATTOJU SRINIVASA RAO to KATTOJU SRINIVAS RAO Henceforth I will be called as KATTOJU SRINIVAS RAO for all purposes. (Ro.No.31010)

★ I, MADDI V S S V REDDY S/O MADDI RAMAKRISHNA REDDY, previously called MADDI VENKATA SIVA SATYA VINAYAK REDDY R/O D.NO. 1-115, PLOT NO. 51, ASHOK NAGAR LAYOUT, DESUPATRUNIPALEM, VIZAG now changed my name from MADDI VENKATA SIVA SATYA VINAYAK REDDY to MADDI V S S V REDDY Henceforth I will be called as MADDI V S S V REDDY for all purposes. (Ro.No.31007)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ

ఆన్‌లైన్ లే-అవుట్ నెం.1086/0005/ఎల్‌పి/జడ్6/2025 తేది.18-11-2025

నోటిఫికేషన్

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, విశాఖపట్నం, గాజువాక జోన్-6 పరిధిలో 79వ వార్డు గ్రామము నందు సర్వే నెంబర్లు 216-2పి లకు చెందిన సుమారు 1.5235 ఎకరాలు విస్తీర్ణం గల భూమి యందు లే-అవుట్ అభివృద్ధి పరచుటకుగాను శ్రీ దుల్ల సంజయ్, తండ్రి: డి.రాము నాయుడు అను వారు ఆన్‌లైన్ ద్వారా లే-అవుట్ ఫైల్ నెంబర్.1086/0005/ఎల్‌పి/జడ్6/2025, తేది.15.11.2025దిలో అనుమతులు పొందియున్నారు.

కావున పైన తెలుపబడిన అంశములు, యదార్థముల దృష్ట్యా మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో గల యావన్మందికి యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన తెలుపబడిన భూమి యాజమాన్యపు హక్కు విషయమై మరియు లే అవుట్ అభివృద్ధి అనుమతులు మంజూరు జారీ చేయు విషయములో ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల తగు రికార్డులు, డాక్యుమెంట్లు ఆధార బుజువులతో జోన్-6 కార్యాలయం, టౌన్ ప్లానింగు విభాగం, మహా విశాఖ నగర పాలక సంస్థకు వ్రాత పూర్వకంగా యీ నోటిఫికేషన్ ప్రచురితమైన తేదీ నుండి 7 రోజులలోగా అభ్యర్థనలు సమర్పించుకొనవలసినదిగా యిందు మూలముగా కమీషనరు, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు తెలియజేయుచున్నారు, ఆ తదుపరి అందిన అభ్యంతరములు ఎట్టి పరిస్థితులలో పరిశీలించబడవని యిందుమూలముగా తెలియజేయడమైనది.

తేది.18-11-2025, విశాఖపట్నం — కమీషనర్, జివిఎమ్‌సి, విశాఖపట్నం




## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

ఏటపాక, నవంబర్ 20, ప్రభాతవార్త

మహిళా భివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపిఓ పి.అరుణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురువారం గ్రామ మండల స్థాయి బాల్య వివాహాల నిర్మూలన కమిటీ సభ్యుల కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల స్థాయి బాల్య వివాహ నిర్మూలన కమిటీ చైర్మన్ తహశీల్దారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి శుక్రవారం జరిగే గ్రామ స్థాయి అవగాహన కార్యక్రమాల్లో గ్రామ స్థాయి అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజలలో అవగాహన కల్పించడం వల్లన బాల్యవివాహాలు నిర్మూలన జరుగుతుంది అని అన్నారు.వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన చట్టం– 2006 పోక్సో చట్టాల పైన అందరికీ అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అందరికీ తెలియాలని అన్నారు. బాల్య వివాహ రహిత గ్రామాలు నిర్మించాలని అందరూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.శ్రీనివాస్, ఎంపిడిఓ మీనాక్షి, ఎంఈఓ రాజులు, ఎస్ఐ అప్పలరాజు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, మహిళా పోలీసులు ఏఎన్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎస్ఐడి ఆధ్వరంలో ఉత్తమ అవార్డులు

ఏటపాక, నవంబర్ 20, ప్రభాతవార్త



వి.ఆర్ పురం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమం లో భాగంగా ఎస్ ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధినేత గాంధీబాబు చేతుల మీదుగా మెడికల్ రంగం లో ఉత్తమ సేవలందించిన నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ కి ఆశ వర్కర్ అనిత కి ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది.

### కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా..!

## టిడిపి పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తా..!

కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు -ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి -రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి -గ్రామ గ్రామాన ఇంటింటా టిడిపి జెండా ఎగరాలి -టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య

ఎటపాక, నవంబర్ 20, ప్రభాతవార్త



నాలుగు దశాబ్దాల టిడిపి పార్టీకి మూల స్తంభాలు కార్యకర్తలే అంటూ వారి సేవలను పార్టీ ఎన్నటికీ మరువదని, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా, టిడిపి పార్టీ బలోపేతమే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తామని ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య గురువారం తెలిపారు. సమాజహితం కోసం పనిచేసేది టిడిపి పార్టీ అని, కార్యకర్తల సంక్షేమాన్ని కోరేది టిడిపి ఒక్కటేనని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపికి ఉందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టిడిపి ఎప్పుడు పెద్దపీట వేస్తుందన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాబు బాధ్యతలు చేపట్టాక వారికి విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయోగపడుతుందన్నారు. ఎటపాక మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన తన తండ్రి , దివంగత నాయకులు బొల్లా నరసింహారావు ప్రస్థానం నుండి టిడిపిలో నేటి వరకు తాము కార్యకర్తగా , నాయకునిగా కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా కుట్రలు పన్నిన టిడిపి పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఇటీవల నిరూపితమైందన్నారు. దానికి ఉదాహరణగా ఎటపాక మండల నాయకులు, గ్రామాల్లోని కార్యకర్తలు అంతా కలిసి మండల అధ్యక్షులుగా తనను ఎన్నుకోవడమేనని తెలిపారు. ఆ దిశగా నాయకులను, కార్యకర్తలను కలుపుకొని సంయుక్తంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. రానున్న సంస్థాగత ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కష్టపడిన వారి శ్రమకు తగిన ఫలితం ఉంటుందని టిడిపి శ్రేణులు గుర్తించాలన్నారు. మండలంలోని 21 పంచాయతీల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలను ఏకం చేస్తూ త్వరలో ఎటపాక మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఏటపాక, నవంబర్ 20, ప్రభాతవార్త



ఖరీఫ్ 2025 సంవత్సరమునకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రం టిపి వీడు రైతు సేవ కేంద్రంలో ప్రారంభించడం జరిగింది ఎటపాక మండలంలో ఇప్ప టివరకు ఈ ఖరీఫ్ సీజన్లో 5100 ఎకరాల్లో వరి పంటను పండించడం జరిగింది. 9150 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగింది. అయితే రైతులు తమ సొంత అవసరాల కోసం సుమారుగా 50 శాతం దాన్యం ఇక్కడ ఉపయోగించడం జరుగుతుంది. 5000 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని మండలంలో ఐదు రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని ఈరోజు తీపి వీడు సొసైటీ నందు ప్రారంభించడం జరిగింది సొసైటీ చైర్మన్ మాదినేని రాజేష్ గ్రామ సర్పంచ్ మోసం రాజులు పాల్గొన్నారు. తెలుగుదేశం మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య,జనసేన మండలఅధ్యక్షులు ఎం.గంగాధర్ తెలుగు యువత నాయకులు వల్లభనేని చందుపాల్గొన్నారు మండల వ్యవసాయ అధికారి ఏ దుర్గా రమేష్ మరియు సొసైటీ సీఈవో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రమేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## విఆర్ఏ సమస్యలు పరిష్కరించాలి

హుకుంపేట,నవంబర్ 20,ప్రభాతవార్త

హుకుంపేట మండల గ్రామ సేవకుల సమ స్యలు పరిష్కారం కోరుతూ విఆర్ఏ (గ్రామ సేవకులు) స్థానిక తహశీల్దారు కార్యాలయం లోగురువారం ఒకరోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిఐటియూ అనుబంధ గ్రామ సేవకుల సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించామని మండల అధ్యక్షుడు తలారి రాంబాబు,గౌరవ అధ్యక్షుడు ముట్టంగి మోహన్ తెలిపారు. కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆదివాసి గ్రామసేవకుల జాబ్ చార్ట్ పక్కగా అమలు చేయాలని అన్నారు. విఆర్ఏలు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని తెలిపారు. పే స్కేలు అమలుచేసి తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అర్హతలు ఉన్న విఆర్ఏ లకు విఆర్వోలుగా, రికార్డు అసిస్టెంట్లుగా,అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు.వారిని అధికారులు ఇతర డ్యూటీలకు పంపించడం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్రామసేవకుల న్యాయ బద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు. గిరిజన సంఘం మండల కార్యదర్శులు టి కృష్ణారావు, లక్ష్మణరావులు పాల్గొని మద్దతు ప్రకటించారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందజేశారు. విఆర్ఏల సంఘ నాయకులు కే స్వరూప, జె శివ, కే వరప్రసాద్,ఎస్ లక్ష్మీ,ఆర్ ధనలక్ష్మి,ఎస్ సుభద్ర పాల్గొన్నారు.



## చెట్టు కొమ్మ పడి గిరిజనుడు మృతి

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

చికిలింత గ్రామానికి చెందిన బందారు రమణ అనే గిరిజనుడు గురువారం గ్రామ సమీపంలో కట్టెలు కోసం కొండ కు వెళ్లాడు. ఓచెట్టులో ఎండిన కొమ్మ కోస్తుండగా ఒక్కసారి రమణ మెడపై కొమ్మ పడటంతో అక్కడికక్కడే చనిపోయి నట్టు భార్య చిన్నబుల్లి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిందని జడ్డంగి అడిషనల్ ఎస్. ఐ విజయ్ కుమార్ తెలిపారు. బి. ఎన్. ఎస్ సెక్షన్ 194క్రింద కేసు నమోదు చేసి మృతదేహాన్ని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టంకు తరలించారు. మృతునికి భార్య చిన్నబుల్లి, కుమార్తె హర్షిత, శ్రీను ఇద్దరు సంతానం ఉన్నారు. శ్రీనుకు వివాహం కాలేదు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, అడిషనల్ ఎస్. ఐ విజయ్ కుమార్, ఎ. ఎస్. ఐ సురేష్, కానిస్టేబుల్. ప్రసాద్ రెడ్డి, కుటుంబీకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న హనుమత్ వ్రతం

విశాఖపట్నం,నవంబరు 20, ప్రభాతవార్త



స్థానిక మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు తేదీ 3-12-25 బుధవారం హనుమత్ వ్రత ఉత్సవం అత్యంత వైభవంగా జరుగును ఈ సందర్భంగా ఉదయం 6 నుండి 7:30 వరకు ప్రత్యేక పూజ జరుగును. సదరు పూజనకు రూ.300 చెల్లించిన వారికి లడ్డు,పులిహోర, సింధూరం, ఇవ్వబడును కార్యనిర్వాహణాధికారి అల్లు జగన్నాథరావు తెలియజేశారు.

## విశాఖ వేదికగా 'డ్రింక్ ఫ్రం ట్యాప్ ప్రాజెక్ట్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహణ

### 25 రాష్ట్రాల ప్రతినిధులతో జాతీయ స్థాయి కార్యక్రమం : డిప్యూటీ సెక్రటరీ గ్రేస్ లాల్రిండి పచావ్

విశాఖపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త



భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ, గ్రేటర్ విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'డ్రింక్ ఫ్రం ట్యాప్' ప్రాజెక్ట్ అమలుపై 25 రాష్ట్రాల ప్రతినిధులతో జాతీయస్థాయి కార్యక్రమంగా రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నవంబర్ 20న హోటల్ గ్రీన్‌పార్క్, విశాఖపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అడ్వైజర్ డా. రామకృష్ణ వర్క్‌షాప్ ఆవశ్యకతను వివరించారు. తరువాత అడ్జంక్ట్ ప్రొఫెసర్ మరియు సెంటర్ డైరెక్టర్ డా. బి. జనార్దన్ రెడ్డి, ఐఏఎస్ (రిటైర్డ్) వారు నగర తాగునీటి సరఫరా విధానాన్ని 'ఇంటర్మిటెంట్' నుండి 'కంటిన్యువస్' వ్యవస్థగా మార్చాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రీ-మాన్సూన్ ప్రిపేర్డ్‌నెస్ అండ్ అర్బన్ ఫ్లడింగ్ మిటిగేషన్‌పై సంబంధిత పుస్తకాన్ని విడుదల చేశారు. ఇది మాన్సూన్ సీజన్ ముందు పట్టణ స్థానిక సంస్థలకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ప్రిన్సిపల్ డాక్టర్. కె.రత్నమాణిక్యం



చింతూరు/ మోతుగూడెం, నవంబర్ 20, ప్రభాతవార్త

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారోత్స వాల ముగింపు సమావేశం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డా.కె.రత్నమాణిక్యం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థ, యువత, విద్యార్థులు పురోభివృద్ధి బాటలో పయనిస్తున్నారన్నారు. కాలానుగుణంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.తొలుత గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. చింతూరు శాఖాగ్రందాలయాధికారి ఎం.గోవిందరాజులు గ్రంథాలయాల ప్రాముఖ్యత పుస్తక పఠన ఆవశ్యకతను తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. శేఖర్ మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో డిగ్రీ పాఠ్య పుస్తకాలతో పాటు వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్థశాస్త్ర విభాగాధిపతి జి.వెంకటరావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, కష్టంగా కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. ముఖ్యఅతిథి ఎం. గోవిందరాజులను అధ్యాపకులు విద్యార్థులు సన్మానించారు. వక్తృత్వ, వ్యాసరచనపోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు ప్రదానం చేశారు. కళాశాల గ్రంథాలయ ఇన్చార్జ్ బి.సంగం నాయుడు వందన సమర్పణ చేశారు. అధ్యాపకులు డా.వై.పద్మ, కె.శైలజ, ఎం.నాగమోహనరావు, జి.సాయికుమార బి.శ్రీనివాసరావు, ఆర్.మౌనిక, ఎస్.ఆనంద్, కె.ఎల్.ప్రసన్నకుమారి, కె.కీర్తి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏల సమస్యలు పరిష్కరించాలి

అరకులోయ, నవంబర్ 20, ప్రభాతవార్త



వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ గ్రామీ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు మండల విఆర్ఏల సంఘం అధ్యక్షుడు అప్పారావు ఆధ్వర్యంలో గ్రామ సేవకులు ఒక్కరోజు పాటు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన దీక్షకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరరావు, సహాయ కార్యదర్శి కిల్లో మోస్య మద్దతు తెలిపి మాట్లాడారు. వి ఆర్ ఎ లు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పై ప్రభుత్వం స్పందించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఏ లు వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎక్కువ మంది పనిచేస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ లపై చిత్తశుద్ధి ఉంటే గ్రామ సహాయకులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అర్హులైన సహాయకులకు అటెండర్, వీఆర్వో వంటి పోస్టులు ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొంతమంది తాహసీల్దారులు అదనపు పనులు చెప్తున్నారని, కొంతమందికి రాత్రి పూట డ్యూటీలు వేస్తున్నారని, అటువంటి అదనపు పనులను చేయించ వద్దన్నారు. విఆర్ఏల సంఘం అధ్యక్షుడు అప్పారావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు ఒక్క రోజు పాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, నామిని విఆర్ఏ లను, వీఆర్ఏలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పే స్కేల్ వేతనం చెల్లించాలని అన్నారు. ఒక్కరోజు పాటు జరిగిన నిరసన కార్యక్రమంలో అరకు, డుంబ్రిగుడ మండలాల విఆర్ఏలు పాల్గొన్నారు.

## గంజాయి వల్ల వచ్చే అనర్థాలపై అంగన్వాడీ వర్కర్లకు సర్వే పరీక్షలు



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

గంజాయి వల్ల వచ్చే అనర్థాలపై అంగన్వాడీ వర్కర్లకు సర్వే పరీక్షలను జిల్లా పి.డి.ఆదేశాలతో గురువారం నిర్వహించినట్టు సి.డి.పి.ఓ సుజాత తెలిపారు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ గంజాయి వినియోగం, దాని ప్రభావంపై 12 ప్రశ్నలతో రూపొందించిన ప్రశ్నపత్రాలతో రాజవొమ్మంగి, జడ్డంగి, లాగరాయి, చెరుకుంపాలెం సెక్టార్లలో గల 103 అంగన్వాడీ వర్కర్స్ పరీక్షలను వ్రాసారు. వర్కర్ వయస్సు, గంజాయి నియంత్రణ ప్రభుత్వం ఇంకా కఠిన చర్యలు చేపట్టాలా, గంజాయి వినియోగంపై అభిప్రాయం, వ్యసన విముక్తి కేంద్రాలపై అవగాహన ఉందా, గంజాయి వాడటం ఆరోగ్యానికి హానికరమని తెలుసా, మీ పరిసరాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్లయితే ఎవరికీ తెలుపుతారని ప్రశ్న పత్రంలో ఉంది. సి.డి.పి. ఓ సుజాత, సూపర్ వైజర్స్ వీరయ్యమ్మ, అమ్మిరాజు పాల్గొన్నారు.

## బాలింతలకు ఆయుర్వేద వైద్యంపై తెలుపండి : డా.ప్రమీల

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త



బాలింతలు నాటు వైద్యం జోలికి వెళ్లకుండా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యంపై గ్రామాల్లో అవ గాహన కల్పించాలని అంగన్వాడీ వర్కర్స్‌ను జడ్డంగి ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాది కారిణి డా.ప్రమీల కోరారు. జడ్డంగి ఆసుపత్రి సమీంలో గల అంగన్వాడీ కేంద్రంలో గురువారం జడ్డంగి, చెరుకుంపాలెం అంగన్వాడీ వర్కర్స్ సమావేశం సూపర్ వైజర్స్ అమ్మిరాజు, వీరయ్య మ్మ పర్యవేక్షణలో నిర్వహించారు. డా.ప్రమీల మాట్లాడుతూ బాలింతలకు వాతం, నొప్పులు, గర్భాశయ బలానికి బాలారిష్ట, దశమాలరిష్ట మందులు ఉన్నాయని అన్నారు. ఉచితంగా మందులను ఇవ్వడం జరుగుతుందని అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స కేంద్రం సేవలపై హర్షం

### ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు చిత్తశుద్ధికి అభినందనలు



అరకు రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు కళాశాల అభివృద్ధికి చేస్తున్న పనులపై అభినం దనలు వెలివెతున్నాయి. ముఖ్యంగా విద్యార్థినీల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్స కేంద్రం సేవలపై విద్యార్థినీల తల్లిదండ్రుల నుండి హర్షం వ్యక్తమవుతుంది. కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రంలో అవసరమైన మందులతో పాటు, ఒత్తిడి నివారణ, ఆరోగ్యం పై అవగాహనను కూడా కల్పిస్తున్నారు. ఈ కేంద్రంలో సిహెచ్ రక్షిత ఆరోగ్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కళాశాలలో 800 మంది విద్యార్థినీలతో పాటు, 30 మంది అధ్యాపకులు, సిబ్బంది ప్రథమ చికిత్స కేంద్రం లో సేవలను పొందుతున్నారు. అలాగే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తున్నారు. ఉన్నత విద్యతో పాటు కళాశాలకు అవసరమైన వాటిని గుర్తించి, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కళాశాలను అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తుండడంతో ఆయనను స్థానికులు అభినందిస్తున్నారు.

## సుస్థిరాభివృద్ధిపై శిక్షణా తరగతులు

కొయ్యూరు నవంబర్ 20 ప్రభాతవార్త



గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో కీలకమైన పరిశుభ్ర, పచ్చని పంచాయతీల సాధన దిశగా డ్వాక్రా మహిళలు, వివిఓలకు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, అలాగే డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యం లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. చెత్త తయారు దశ నుండి సంపద పొందడానికి ప్రతి దశలోనూ కీలకంగా ఉండే తడి, పొడి చెత్తగా వేరుచేయడం దానిని తిరిగి స్వచ్ఛ రాయబారి క్లాప్ మిత్రాలు లకు అంద జేయడం జరగాలని తద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడి ప్రజారోగ్యం బాగుంటుందని సమావేశంలో ఎంపీడీఓ పేర్కొన్నారు. అనంతరం ముఖ్య శిక్షకులు బాబురావు, కేటీ నాయుడు శిక్షణార్థులను ఉద్దేశించి పలు కీలక విషయాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వివిఓలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులను పలువురు పరామర్శ



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందు తున్న రాష్ట్ర గిరిజన సంఘ నాయకుడు లోతా రామారావుని గురువారం ఎంపిడిఓ యాదగిరి శ్వరరావు, పలువురు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. మండల వైస్సార్సీపీ నాయకులు సింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేశ్వరరాజు, కొంగర మురళీకృష్ణ, అడపా కామేశ్వరరావు, కనిగిరి దుర్గాప్రసాద్, ఆధ్య రమేష్, ఆదివాసీ నాయకుడు ఈకా శ్రీనుబాబు, సిపిఎం నాయకులు కోండ్ల సూరిబాబు, సిఐటియు నాయ కులు పుట్టా రామరాజు, తాటితూరి శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్స్ వీరయ్యమ్మ, అమ్మిరాజు, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు. రామారావు కు అందించిన వైద్య సేవలపై డా. పావని వివరించారు.

## ఘనంగా ముగిసిన కార్తీక మాసోత్సవాలు

విశాఖపట్నం, నవంబరు 20, ప్రభాతవార్త



ఈ ఏడాది అక్టోబర్ 22నుండి నవంబర్ 20వ తేదీ వరకూ కార్తీకమాసోత్స వాలను ఘనంగా నిర్వహించామని గురువారంతో ఉత్సవాలు ముగిశాయని జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అడపా దేముళ్ళు తెలిపారు. నాలుగు సోమవారాలు, కార్తీక పౌర్ణమి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించుకుని విశేష పూజల్లో పాల్గొన్నట్లు తెలియజేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని దేవాదాయ శాఖ, ఇతర శాఖలు, ఫెస్టివల్ ఆఫీసర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కీర్తి శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది, అర్చకులు అందించిన సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అడపా దేముళ్ళు తెలియజేశారు.ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



కొయ్యూరు నవంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 14 నుండి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుధ గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్.రంగనాధన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగనాధన్ తెలిపిన ఐదు సూత్రాలు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల గ్రంథాలయాధికారిణి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ– గ్రంథాలయాలు లేకుంటే మన చరిత్ర కిటికీలు, తలుపులు లేని ఇల్లులా ఉంటుందనిపేర్కొన్నారు. గ్రంథాలయ అధికారిణి గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పుస్తకం ప్రదర్శన ఏర్పాటు చేశారు. కళాశాల బోధనా సిబ్బంది డా.బి. కుమారి, డా.విద్య, డా.రాజు బాబు, బి.శేఖర్ పాల్గొన్నారు.

## 12 పథకాలను సాధించిన ఏకలవ్య విద్యార్థులు

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త



అరకు వ్యాలీలోని స్పోర్ట్స్ స్కూల్లో 19 తేదీన జరిగిన సర్ అస్మితా ఖేలో ఇండియా మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రాజవొమ్మంగి ఏకలవ్య పాఠశాల పాల్గొని 12 పతకాలను సాధించారని ప్రిన్సిపాల్ కృష్ణా రావు తెలిపారు. 8 విభాగాల్లో ఆరు బంగారు పథకాలు, నాలుగు రజత పదకాలు, రెండు కాంస్యం పథకాలను సాధించారని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. 44 కిలోల పోటీలో ఎస్.మోనికా – (1వ స్థానం), 48 కిలోలు జె. శాంతిలక్ష్మి (1వ స్థానం), %శ్రీ%పి.దుర్గాపావని – (2వ స్థానం), 53 కిలోలు బి.సాయిదుర్గాశ్రీ (1వ స్థానం), 58 కిలోలు ఇ.దుర్గాదేవి (1వ స్థానం), శివ పార్వతి (2వ స్థానం), ఎం.హరిష (3వ స్థానం), 63 కిలోలు డి.సంతోష్ వీణ (2వ స్థానం), 69 కిలోలు కె.బ్లెస్సీ విక్టోరియా – (2వ స్థానం), పి.పి.ఎస్.ఎస్.గాయత్రి – (3వ స్థానం), 77 కిలోలు ఎస్.లోకోమో (1వ స్థానం), 86 కిలోలు వి.జెస్సీరాణి (1వ స్థానం) సాధించారని ప్రిన్సిపాల్ కృష్ణారావు అన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



## వచ్చే మార్చి నాటికి నక్సలిజం అంతం

### ఆ దిశగా ముందుకెళ్తాం... డిజిపి హరీష్ గుప్తా

రంపచోడవరం నవంబర్ 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ గత రెండు రోజులుగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో నడుపుతున్న 'ఆపరేషన్ సంభవ్'లో భారీ విజయం సాధించినట్టు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ (డీజీపీ) హరిశ్ కుమార్ గుప్తా గురువారం పత్రికా ముఖంగా వివరించారు. ఆపరేషన్ నేపథ్యాన్ని గమనిచేందుకు డీజీపీ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వేని కూడా నిర్వహించారు. పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ సమయంలో మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో 13 మంది నక్సలైట్లు హతమైనట్టు వివరించారు. మరణించినవారిలో ప్రముఖ మావోయిస్టు నాయకులు హిడ్మ మరియు టెక్ శంకర్ కూడా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ చర్యలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 50 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు కూడా ప్రకటించారు. ఈ విజయం అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు మరియు రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం యొక్క సమన్వయ ప్రయత్నాల ఫలితమని డీజీపీ స్పష్టం చేసారు. ఈ జాయింట్ ఆపరేషన్లో పోలీసులు నక్సలైట్ల నుండి భారీ సంఖ్యలో ఆయుధాలు, బుల్లెట్స్, పేలుడు పదార్థాలు మరియు ప్రచార సామగ్రిని రికవరీ చేయడంలో విజయం సాధించారు. ఈ స్వాధీనం వలన నక్సల్ సంస్థకు తీవ్రమైన నష్టం కలిగినట్టు పోలీసులు భావిస్తున్నారు అని తెలిపారు. గత జూన్ నెలలో జరిగిన ఎన్కౌంటర్ సందర్భంలో కూడా నక్సలైట్లకు భారీ నష్టం జరిగినప్పటికీ, పోలీసులు వారిని లొంగిపోవాలని ఆహ్వానించినా, ఆ మార్గంలో వారు అడుగు పెట్టడానికి నిరాకరించారని డిజిపి గత సంఘటనను స్మరించుకున్నారు. ప్రధానంగా, డిజిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ మావోయిస్టులను తమ హింసా మార్గాన్ని వదిలి, జనజీవన స్రవంతిలో కలసి రావాలని ఆహ్వానించారు. వారు సాధారణ జీవితం గడపడానికి పోలీస్ శాఖ, ప్రభుత్వం సహకరించడానికి సిద్ధంగా ఉందని డిజిపి స్పష్టం చేసారు. రాష్ట్రాన్ని పూర్తిగా నక్సల్ రహితంగా మార్చడమే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క అంతిమ లక్ష్యమని డీజీపీ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యం సాధించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి అంతరా యాలు లేకుండా సాఫీగా జరగవచ్చని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ యొక్క విజయానికి కీలకమైన భూమిక పోషించిన అందరూ పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి విలువైన సమాచారం అందించి సహకరించిన ప్రజలకు డీజీపీ తమ హార్దిక ధన్యవాదాలు ప్రశంసలు తెలియచేసారు. డీజీపీ మాట్లాడుతూ ఆపరేషన్ సంభవ్" ఇంకా పూర్తి కాలేదు అని అది మరింత తీవ్రంగా కొనసాగుతుంది అన్నారు. నక్సలిజం వైపు ఆకర్షితమవుతున్న ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకునే లక్ష్యంతో ఈ చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం నక్సల్ నాయకులు దేవ్ జి మరియు మల్ల రాజారెడ్డి పోలీస్ అదుపులో లేరని కూడా ధ్రువీకరించారు. ఈ ఆపరేషన్ విజయం రాష్ట్ర భద్రతా దిశగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ యొక్క దృఢ నిబద్ధతకు సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. రాష్ట్రం యొక్క సురక్షిత భవిష్యత్తు సమగ్ర అభివృద్ధి కోసం నక్సలిజం మీద దాడులను పోలీస్ శాఖ దీర్ఘకాలిక వ్యూహం లో భాగంగా కొనసాగిస్తుందని అని స్పష్టం చేసారు.

## బంగారం కోసం మహిళను గాయపరచిన వ్యక్తికి రెండేళ్లు జైలు శిక్ష

హుకుంపేట, నవంబరు 20,ప్రభాతవార్త



మహిళను గాయపరచి బంగారం దోచుకున్న వ్యక్తికి రెండు సంవత్సరాలు శిక్ష పడిందని హుకుంపేట సి,ఐ, సన్యాసినాయుడు తెలిపారు. హుకుంపేట మండలం శొభకోట గ్రామానికి చెందిన లేకే రవణమ్మ (74)అనే మహిళకు అదే గ్రామానికి చెందిన కాకరి , రాంబాబు (35) డిసెంబర్3వ తేది 2025వ సంవత్సరమున కు ఆమెను బలవంతంగా ఇంటిలోపలికి తీసుకుని వెళ్లి ఆమె బంగారం ముక్కు పుడకను దొంగ లించడానికి ప్రయత్నించగామహిళ బ్రతకటించినప్పుడు రాంబాబు కోపముతో స్టీల్ గ్లాసు మరియు గరిటతో ఆమె ముఖముపై బలంగా కొట్టి బంగారాన్ని దోచుకున్నాడు. ముద్దాయిని పోలీసులు చేసి రిమాండ్ కుపంపడమైన ది.ఈ విషయాలపై ఈనఏల19వతేదిన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు రెండువేల రూపాయలు జరిమానా విధించించారని తెలిపారు.

## షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్ప్ కౌన్సిలింగ్ సొసైటీ ద్వారా టైఫాయిడ్ నివారణకు టీకాలు



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా ప్రజలు మలేరియా, టైఫాయిడ్ బారిన పడుతున్నారని నివారణకు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా టీకా వేయటం జరుగుతుందని ఎంపీడీవో యాదగిరేశ్వరరావు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గురువారం వినతిపత్రంను ఇచ్చి వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ వైద్యం పట్ల సెరీన్ హెల్త్ కౌన్సిలింగ్ వారు పూర్తి అవగాహనతో బాటు ప్రజలకు సంస్థ సేవలను వివరించాలని అన్నారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి డా.సుష్మను కలిసి సంస్థ సేవలను వివరించారు. టైఫాయిడ్ నివారణ కు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంపు నిర్వహించడానికి సహకారం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ బోర్డు మెంబర్ సభ్యులు నరసింహరెడ్డి, రాజవొమ్మంగి, అడ్డతీగల సూపర్ వైజర్ రాజుబాబు, మండల కోఆర్డినేటర్ ఎస్ శోభన్ బాబు, ఫీల్డ్ ఆఫీసర్ సింహాచలం, నరేంద్ర, గంగవరం, వైరామవరం మండలాల సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

## కేజీహెచ్ నుండి రాజేంద్రపాలెం ఆశ్రమ విద్యార్థిని డిశ్చార్జ్

కొయ్యూరు, నవంబర్ 20 ప్రభాతవార్త



ఇటీవల అస్వస్థతకు గురైన మండల కేంద్రమైన రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినులలో ఒకరైన కీర్తి ప్రసన్న గురువారం విశాఖ కేజీహెచ్ నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఈనెల 15,16 తేదీలలో రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి విధితమే. వీరిలో ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉన్న ఇద్దరిని విశాఖ కేజీహెచ్ కు తరలించిన విషయం పాఠకులకు తెలిసిందే. వీరిలో ఒకరైన కీర్తి ప్రసన్న గురువారం డిశ్చార్జ్ అయినట్టు ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్, హెచ్ఎం గోపాల్ తెలిపారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త)

పేకాట స్థావరంపై విశాఖ సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.. వాల్తేరు అర్బ్యాండ్సో ఓ ఇంట్లో కొందరు పేకాట ఆడుతున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు సమాచారం అందుకున్నారు.ఈ మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం వస్తావా రూపాయి దాడి చేశారు..అక్కడ పేకాట ఆడుతున్న ఐదుగురు పురుషులు, ముగ్గురు మహిళలను పట్టుకున్నారు. వారి నుండి రూ.27,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను 3 టౌన్ పోలీసులకు అప్పగించారు. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పైడయ్య కేసు నమోదు చేశారు.

## దేదీప్యమానంగా, అనంతుని దీపోత్సవం.. స్వామి వారి ఆశీస్సులు ప్రజలకు ఉండాలి



విశాఖపట్నం, నవంబరు 20, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరము కార్తీక బహుళ అమావాస్య రోజున జరిగే శ్రీ శ్రీ శ్రీ అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం లక్షలాది భక్తుల మధ్యన, కోటి దీపపు కాంతులవెలుగులలో ఘనంగా జరిగినది. ముందుగా ఉత్సవమూర్తి నీ, గరుడ వాహనం పై ఊరేగించి తొలి పావంచ దగ్గర తాత్కాలిక పందిరిలో ఉంచారు. ఊరేగింపులో పాల్గొన్న రవికుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తైలదీపం వెలిగించి పండితుల ఆశీర్వచనము తీసుకొన్నారు. స్వామి వారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు, కోట్లాదిమంది భక్తులకు, ఉండాలని, నిత్యము గ్రామము పాడిపంటలతో తులతూగాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ నేతలు తమటపు నాగమణి, ఉప్పాడ అప్పారావు, రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు, మచ్చ సోమేష్, పాలూరి కృష్ణారావు, హంస మహేష్, మరగడ గౌరీ రెడ్డి, విజయ, రామలక్ష్మి, బర్ల కనక, పాల్గొన్నారు.

## నేటి నుండి కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు : సాంబశివరావు



ఎలమంచిలి ,నవంబర్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని ధర్మవరంలో వేంచేసి ఉన్న కనకమాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస ఉత్సవాలు శుక్రవారం అనగా నేటినుండి ప్రారంభమవుతాయని వస్తావా కమిటీ చైర్మన్ కొట్టారు సాంబశివరావు అన్నారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కొట్టారు సాంబశివరావు మాట్లాడుతూ సుమారు 70 సంవత్సరాల క్రితం పూర్వీకులు స్వర్గీయ కొట్టారు రాంబాబు ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. అప్పటినుండి అమ్మవారి మార్గశిర మాసంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి ప్రీతి పరమైన లక్ష్యం గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి శుక్రవారం బోనాలు సంబరాలు, రెండవ శుక్రవారం అమ్మవారి సారీ ఊరేగింపు, మూడో శుక్రవారం 1000 మంది స్త్రీలు కుంకుమ పూజ పుణ్య వ్రతం, నాలుగవ శుక్రవారం లక్ష పుష్పాల పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్గశిర మాసంలో నెలలో ఆలయం వద్ద రాత్రి పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 19వ తేదీన అమ్మవారి తీర్థమవసము నిర్వహించడం జరుగుతుందన్నారు. తీర్థ మహోత్సవ సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో భారీ విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొట్టారు కొండబాబు, కొట్టారు నరేష్, ఏబీఎన్ రాజు, తాటిపాకల నాని, పిల్లా రాము, అల్లారపు గోవింద్, ఎస్ గణేష్, నాని, కొటారు శీను, కొసిరెడ్డి నాగు, కొటారు సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



## స్వామిత్వ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి... ధూళి రంగనాయకులు

ఎలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త:



నియోజకవర్గం రాంబిల్లి మండలం హరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో డిపిఆర్సి నాగలక్ష్మి ఈఓపిఆర్డి రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ధూళి రంగనాయకులు అధ్యక్షతన స్వామిత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధూళి రంగనాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఆస్తులకు పట్టాలను తయారు చేయాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానంతో స్వామిత్వ అనే పథకాన్ని ప్రవేశపెట్టారని, ఈ పథకంలో భాగంగా గ్రామకంఠం, మరే ఇతర ఖాళీ స్థలాల్లోనైనా ఇల్లు నిర్మించుకుని ఉంటే వాటిని కొలతలు వేసి వాటికి ఉచితంగా ప్రభుత్వ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆ పట్టాలు మీ ఆస్తులకు రక్షణగా ఉంటాయని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో సచివాలయంలో పదివేల రూపాయలు చెల్లిస్తేనే ఒక ఇంటి రిజిస్ట్రేషన్ చేసే వారిని, కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా మీకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు మీ ఇంటికే ఇస్తున్నటువంటి గొప్ప ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, ఇలాంటి మంచి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు కావాలని స్వామిత్వ పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే ప్రజలు అధికారులను సంప్రదించాలని అధికారులంతా సమన్వయంతో పనిచేసే గ్రామంలో ఏ ఒక్క అర్హులు మిగిలిపోకుండా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, సర్వేయర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రామ శాఖ అధ్యక్షులు దూళి అప్పలనాయుడు స్కూల్ కమిటీ చైర్మన్ దూళి అప్పారావు, కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...

ఎలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త:



పట్టణంలోని గ్రంథాలయ శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, కొక్కరాపల్లి ఏపీ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు పట్టణ ద్వారా ఎంతో మేధాశక్తి పెరుగుతుందని పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి వి ఆనంద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, పాటల పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాల స్థాయి నుండి విద్యార్థినీ విద్యార్థులకు పోటీల్లో విజేతలు అందరికీ బహుమతులను ప్రధానం చేశారు. రిటైర్డ్ వైస్ ప్రిన్సిపల్ ఆదారి సూర్యనారాయణ, పౌర సేవా సంఘ అధ్యక్షులు పుల్లా వెంకటరమణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు రిటైర్డ్ వనం నాగేశ్వరరావు, షేక్ అబ్బుల్లా, పాపారావు, సూరిబాబు, సత్య రావు, ఫిజికల్ డైరెక్టర్ దుర్గారావు, సీనియర్ సిటిజన్స్, జూనియర్ కళాశాల లెక్చరర్లు, వివిధ పాఠశాల చెందిన ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ట్రాఫిక్, క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



అనకాపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్, నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ట్రాఫిక్ సీఐ ఏ. వెంకట నారాయణ అన్నారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురువారం ట్రాఫిక్ నియమాలు, కొత్త క్రిమినల్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ భద్రత పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జులై1న దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ గురించి విద్యార్థులకు వివరించి, బాధ్యతాయుత పౌరులుగా ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఎస్. శేషగిరిరావు, కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ నాసా కాంటెస్ట్ కిట్స్ పంపిణీ చేసిన ఎంఈఓ సూర్య ప్రకాష్

ఎలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలోని ఆధునిక యుగంలో వైజ్ఞానిక ఆవశ్యకత అనుగుణంగా సరికొత్త ఆవిష్కరణలకు అడుగులు వేస్తూ భవిష్యత్ తరానికి దిగిచూపిన విద్యార్థులకు మార్గ నిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి సూర్య ప్రకాష్ ఎన్ ఎస్ ఎస్ నాసా కాంటెస్ట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వైజ్ఞానిక వైఖరిని ఆసక్తిని పెంపొందించడం పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంలో చైతన్య పాఠశాల ముందు ఉంటుందని అన్నారు. చదువుతోపాటు వైజ్ఞానిక ఆవశ్యకతను సంబంధించడంలో మా పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆర్ఐ రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఎలమంచిలి బ్రాంచ్ చైతన్య ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంతటి చక్కటి శాస్త్రీయ ఆవశ్యకతను అందిపుచ్చుకునే కార్యక్రమంలో భాగస్వాముల కావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఏజీఎం బి సురేష్, నాసా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పట్నాయక్, పాఠశాల డీన్ దత్తు, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవ, అసిస్టెంట్ శ్రీనివాస్, నాసా ఇన్చార్జ్ వివియన్ మహేష్, ఏవో ప్రకాష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న కరణం ధర్మశ్రీ

### మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ఆపేందుకు కోటి సంతకాలు సేకరణ..



ఎలమంచిలి ,నవంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని కొత్తలి, రేగుపాలెం, లైన్ కొత్తూరు గ్రామాలలో వైఎస్ఆర్సిపి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని, చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రతి ఇంటికి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్త వైసిపి బలోపేతానికి అందరూ సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఎంపీపీ, వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు బి గోవింద, టౌన్ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, వైస్ చైర్మన్ గుప్తా, కొల్లి సర్పంచులు మద్ది రాజబాబు, రాజాన మహాలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు రాజాన శ్రీనివాస్, కౌన్సిలర్లు రాపేటి సంతోష్, పిట్ట సత్తిబాబు గ్రామ వైసిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భారీగా అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరించిన భక్తులు..

ఎలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త:



పట్టణంలోని ఆర్కేస్ కాంప్లెక్స్ సమీపంలోని గల నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద గురువారం అమావాస్య సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మి నారాయణ, గంధం శివ, శ్రీరాములు నాయుడు ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య రోజున అమ్మవారి ఆలయంలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



( నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని చిన దొడ్డి గల్లు శాఖ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన 58వ వారోత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమానికి హాజరైన శిక్షణ సబ్ ఇన్స్పెక్టర్ సాహిబా అంజుమ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆమె చేతుల మీదుగా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో పోటీల్లో గెలుపొందిన విజేతలకు బండారు చారిటబుల్ ట్రస్ట్ అధినేత బండారు గోవిందరావు అందించిన బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుస్తకము మంచి నేస్తము, గ్రంథాలయాలు జ్ఞాన సంపదకు నిలయాలని, వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సాహిబా అంజుమ్ అన్నారు. గ్రంథాలయ శాఖ అధికారి కే. జనార్ధన్ గ్రంథాల అభివృద్ధికి కృషి చేస్తున్న పరిస్థితులను తెలుసుకొని అభినందించారు. ఈ సమావేశంలో నక్కపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర రావు, బిఎస్ఎఫ్ శ్రీను, వేణుగోపాల్ రాజు (మీసాల రాజు) సామాజిక సేవా కార్యకర్త నక్కపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులు జి. సన్యాసిరావు (నానాజీ), స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ ఆదారి. నూకేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీలో మాట్లాడారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ సాహిబా అంజుమ్, స్థానిక యూనియన్ బ్రాంచ్ మేనేజర్ ఆదారి నూకేష్ లను సన్మానించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అమలకంటి శ్రీను, గుంటపల్లి బీడీసీ నిర్వాహకుడు జి. హరి వినాయక వీరబాబు, ప్రాథమిక పాఠశాల-1 ప్రధానోపాధ్యాయులు బి.శివప్రసాద్, ప్రాథమిక పాఠశాల-2 ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది వి.రమణమ్మ, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి విద్యార్థుల ఎంపిక !

(నక్కపల్లి, ప్రభాతవార్త)



జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు ఎంపికైన వారిలో కె.నాగతనూజ్, పి.రాకేష్, ఈ.విశాల్ విద్యార్థులు ఉన్నారు ఎంపికైన వారు ఈనెల 22వ తేదీ నుండి తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న ఉన్నారని తెలిపారు ఈ మేరకు అండర్ 17 క్యాటగిరి లో విశాఖపట్నం పోర్ట్ స్టేడియం లో జరిగిన పోటీలు లో ఏం. దిలీప్, కే. నాగ తరుణ్, కే .గణేష్, బి. నగేష్ ప్రభు కుమార్, పి. రోహిత్, విద్యార్థులు ఈనెల 27వ తేదీ నుండి నుండి వైయస్సార్ జిల్లా పులివెందులలో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం. పి విజయ, ఉపాధ్యాయులు టి. వి. రమణ, డి. శ్రీనివాస్, పి. వరలక్ష్మి, పి. శ్రీనివాస్, పీడీలు నీరజ, ధనలక్ష్మి అభినందనలు తెలియజేశారు.

## వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా




గొలుగొండ నవంబర్ 20, ప్రభాతవార్త

వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలో పనిచేస్తున్న వీఆర్ఏ లు కార్యాలయం ఎదుట నినాదాలు వినిపిస్తూ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. వీరికి మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 20000 మంది వీఆర్ఏలు రెవిన్యూ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. వీఆర్ఏలకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, గతంలో ప్రకటించిన డిఏ ని వెనక్కి తీసుకున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లగా పనిచేస్తున్న నామిని వీఆర్ఏ లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అలాగే విఆర్ఏలకు అక్రమంగా వేధిస్తున్న అదనపు విధులు నుండి మినహాయింపు ఇవ్వాలని,అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ వి రమణ మండల సెక్రెటరీ జి లక్ష్మణ్, ప్రెసిడెంట్ వి నూకరాజు, జ్యోతి,భవాని, సహచర సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు




(నక్కపల్లి, ప్రభాతవార్త)

స్థానిక సుబ్బారామిరెడ్డి కళ్యాణ మండపంలో వారం రోజుల పాటు ఏర్పాటు చేసిన అయ్యప్ప, శివ భక్తుల బిక్ష, అన్న సమారాధన కార్యక్రమం దాతల సహకారంతో గురువారంతో ముగిసింది. చివరి రోజు గురువారం తేట గుంట గ్రామానికి చెందిన వైరా హొటల్ యజమాని భూపాతి రాజు హనుమంత వీరవెంకట రాజు స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు. సుమారు 100 మంది భక్తులు ఈ బిక్ష కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ స్వాముల భిక్ష కార్యక్రమానికి ముందుకొచ్చిన దాత వైరా రాజుని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామ కృష్ణ, బిజెపి జిల్లా నాయకులు కోసూరు శ్రీను, తాలూక బ్రాహ్మణ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు డివి రామా రావు, శ్రీపాద ప్రణవ్ రామ్, పాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణ సత్కరించారు. వారం రోజులపాటు ఈ కార్యక్రమం దిగ్విజయం చేసేందుకు సహకరించిన దాతలకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్ళడం అలవర్చుకోవాలి

### ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్

పాయకరావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త



ప్రధానంగా విద్యార్థులు వారానికి ఒకసారి గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానాత్మక గ్రంథాల పఠనం అలవర్చుకోవాలని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ సూచించారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆఖరి రోజు గురువారం పట్టణంలోని గ్రంథాలయంలో ఇన్చార్జి గ్రంథాల అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో రిటైర్డ్ లైబ్రేరియన్ ఎవివియస్ఎస్ ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం విద్యార్థులు విధిగా గ్రంథాలయానికి వెళ్లి తమకు కావలసిన పుస్తకాలు చదివి విజ్ఞానం ఆర్జించడంతో పాటు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధి కారి జి.రమేష్ బాబు మాట్లాడుతూ చారిత్రాత్మిక గ్రంథాలకు నిలయంగా ఉన్న గ్రంథాలయాలను విద్యార్థి లోకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. విజ్ఞాన భాండాగారాలుగా విరాజిల్లుతున్న గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రాధాన్యతలను విశదీకరిస్తూ ఆయన, తాను చదువుకుంటున్న రోజుల్లో గ్రంథాలయాలలో పుస్తకాలు చదవడం వలనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి దరిమిలా మండల విద్యాశాఖ అధికారి స్థాయికి ఎదిగానంటే అలనాడు గ్రంథాలయాలలో గ్రంథాల పఠనమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన నెమరు వేసుకున్నారు. విద్యార్థులు ప్రధానంగా న్యూస్ పేపర్లు, మాస,వార పత్రికలు సహా విజ్ఞానాత్మక గ్రంథాల పఠనం అలవాటు చేసుకుని మంచి స్పీకర్ గా తయారవ్వాలని ఎంఈఓ రమేష్ బాబు సూచించారు. మరో ముఖ్య అతిథి స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం తన ప్రసంగంలో గ్రంథాలయాల ప్రాధాన్యత గురించి వివరించారు. తాను చదివేటప్పుడు గ్రంథాలయాలను ఎలా ఉపయోగించుకున్నదీ తెలియచేస్తూ ఆయన మంచి ఉద్యోగం సాధించాలంటే విద్యార్థులు విధిగా గ్రంథాలయాలకెళ్లి అందులో మంచి పరిజ్ఞానంతో కూడిన విజ్ఞానాత్మక గ్రంథాలను చదవాలని ఎస్ఐ పురుషోత్తం సూచించారు. గ్రంథాలయ విధి నిర్వహణ సహా గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రభుత్వ ఆదేశాల కనుగుణంగా వారోత్సవాలను చక్కగా నిర్వహించిన ఇన్చార్జి గ్రంథాల అధికారి వామన లక్ష్మణరావు ను వక్తలు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంచార్జ్ గ్రంథాల అధికారి లక్ష్మణరావు, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం సహా క్రమం తప్పకుండా గ్రంథాలయానికి నిత్య రీడర్ గా విచ్చేస్తూ సలహాలు సూచనలు అందజేస్తున్న సీనియర్ సిటిజన్,గ్రంథాలయ కమిటీ సభ్యులు ఎన్టి.సీతారామ మూర్తిలను వక్తలు తోట నగేష్, రిటైర్డ్ గ్రంథాల అధికారి ఎవివియస్ఎస్ ఎన్ మూర్తి,రత్నం మాస్టారు కంబంపాటి రమణ ప్రభృతులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సహా ప్రశంసా పత్రాలను అందజేశారు.

## అమర వీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి : సిపిఎం

వి.ఆర్.పురం,నవంబర్ 20,ప్రభాతవార్త



24న చింతూరు పట్టణంలో జరుగనున్న సిపిఎం అమర వీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వి.ఆర్.పురం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్ పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో 24 న జరుగనున్న అమరవీరుల సంస్మరణ సభను పురస్కరించుకొని, గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు కుంజా.కన్నయ్య ఆ పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడారు. అమర వీరుల సంస్మరణ సభకు గ్రామ గ్రామాన పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివెళ్లి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సున్నం.రాజులు, మండల నాయకులు పంకు.సత్తిబాబు, సోయం.చిన్నబాబు, పూనెం.ప్రతీఫ్ కుమార్, వీర్ల.నాగేశ్వరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసిన తెలుగు మహిళలు

అనకాపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు జిల్లా తెలుగు మహిళ అధ్యక్షు రాలు ఆదారి మంజు తెలిపారు. తెలుగు మహిళ జిల్లా కార్యవర్గ సమావేశం అనకాపల్లి పార్లమెంట్ కార్యాల యంలో గురువారం సాయంత్రం జిల్లా అధ్యక్షురాలు ఆదారి మంజు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మంజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కృషి ఫలితంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం దృష్టిలో తప్పకుండా అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రైతులకు పీఎం రైతు భరోసా పథకం 20000 రూపాయలు మూడు వాయిదాలలో చెప్పిన ప్రకారం రైతుల ఖాతాలో 7000 రూపాయలు జమ చేశారని, సూపర్ సిక్స్లో మహిళా సంక్షేమం కోసం ఉచిత గ్యాస్ సిలిండర్ సంవత్సరానికి 3 సిలిండర్లు ఇప్పటికే అమలు చేయడం జరిగిందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు సౌకర్యంగా ఉందని, నిరుద్యోగ యువతకి ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు ఆంధ్రప్రదేశ్లో అన్ని జిల్లాల్లో పెట్టుబడులు పెట్టే విధంగా 23 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించారని రెండు మూడు సంవత్సరాల్లో ఎం ఓ యు కుదుర్చుకున్న పెట్టుబడుదారులు తమ పరిశ్రమలను స్థాపించడానికి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్తృతంగా ప్రచారం చేసి విజయం సాధించడానికి ప్రతి మహిళ కృషి చేయాలని, మంజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి రమణమ్మ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ వేదుల సూర్యప్రభ, బత్తుల లక్ష్మి, కోతల రమణమ్మ, బీసెట్టి హేమ, కూరాకుల భారతి, శాంతి పాల్గొన్నారు.



## తిరుమలలో రాష్ట్రపతితో హోంమంత్రి 'అనిత'

(నక్కపల్లి, ప్రభాతవార్త)

కార్తీక మాసం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత కలసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆమెతోపాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఈవో ఉన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు...

### విజేతలకు బహుమతులు పంపిణీ

గొలుగొండ నవంబర్ 20, ప్రభాతవార్త



58వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ఎంఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎంతో విజ్ఞానంతో పాటు విషయ సూచిక, కథలు, చరిత్ర గురించి తెలిపే విషయాలు కథల రూపంలో పొందుపరిచి ఉన్నాయని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ద్వారా దేశ నాయకుల ప్రాముఖ్యతను వారు అందించిన సేవలను స్మరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం వ్యాచారచన, క్విజ్, చిత్ర లేఖను తోపాటు నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. సర్పంచ్ కసిపెల్లి అప్పారావు, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, రావికవతం ఎంఈఓ లింగంమూర్తి, జోగంపేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, స్థానిక ప్రధానోపాధ్యాయులు దాసు, గ్రంథాలయ అధికారిని వరలక్ష్మి, విద్యార్థినీ,విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : రూరల్ సీఐ రేవతమ్మ



గొలుగొండ నవంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ అన్నారు. స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో చట్టాలపై వివరించారు. విద్యార్థులు చట్టపరమైన అంశాలతో వాటి ద్వారా పొందే రక్షణపై అవగాహన పెరుగుతుందన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న నూతన చట్టాలను తెలుసుకోవాలని, మహిళలపై జరుగుతున్న దాడులపై అమలు జరుగుతున్న చట్టాలను కూడా వివరించారు. మహిళలపై జరుగుతున్న నేరాలకు పోక్సో చట్టం అమల్లో ఉందని వాటి ద్వారా కఠినమైన శిక్షలు అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు నిర్మాణాత్మకంగా ఆలోచించాలని తద్వారా భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే పోలీసులు ద్వారా పొందే సహాయం పై వివరించారు. విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో ఏ విషయాన్ని అయినా చాకచక్యంగా ఎదుర్కోవచ్చని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పి రామారావు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.


## ప్రత్యేక అలంకరణతో అయ్యప్ప స్వామి పీఠం.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)




కోటవురట్ల మండలం కోటవురట్ల పట్నంలో గతి 27 సంవత్సరాలుగా ఒకే చోట ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి దీక్ష పీఠం ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తుంది.! గురుస్వామి నక్కపల్లి మండల పరిషత్ ఏఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో దీక్ష చేపట్టిన స్వాములు ప్రతిరోజూ స్వామికి అత్యంత ప్రీతికరమైన పూలతో ఆయా రూపాలు కనిపించే విధంగా పీఠాన్ని అలంకరిస్తున్నారు. పీఠాన్ని దర్శించే భక్తులను, స్వాములను విశేషంగా ఆకట్టుకుంటుంది. వారంలో ప్రతిరోజు స్వామి వారి విశిష్టతను బట్టి పూల అలంకరణ చేస్తున్నారు. కోటవురట్ల పట్నంలో గత 27 సంవత్సరాల నుంచి ఒకే చోట పీఠాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీతారామరాజు" ప్రభాతవార్త"కు తెలిపారు.

## సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న యువకులకు కౌన్సిలింగ్ చేసిన పట్టణ ఎస్ ఎస్ సావిత్రి



ఎలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో వాహనాలను బుధవారం పట్టణ ఎస్సై సావిత్రి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనాలు ప్రమాద కరంగా నడుపుతూ ఉన్న వారిని, వాహనంపై ముగ్గురు వెళ్తున్న వారిని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకుని యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చి అపరాధ రుసుము విధించడమైన దని పట్టని ఎస్సై సావిత్రి తెలిపారు. ఎవరైనా లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే వారికి పదివేలు 35 రూపాయలు ఫైన్ విధించబడినని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరకు తీవ్ర గాయాలు..

ఎలమంచిలి, నవంబర్ 20, ప్రభాతవార్త:

జాతీయ రహదారి రేగుపాలెం జంక్షన్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం రేగుపాలెం వద్ద గల రైల్వే బ్రిడ్జి పైన తుని వైపు నుండి అనకాపల్లి డ్యూక్ బైక్ పై వెళ్తున్న పట్టణ పరిధిలో కొత్త ఎర్రవరం చెందిన సేనాపతి భాను సేనాపతి చరణ్ తేజ లారీని వెనుక నుండి గుద్దడం వలన అందరికీ తీవ్ర గాయాలు అయినవని, గాయాలతో ఉన్న వారిని హైవే అంబులెన్స్ లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ నుండి మెరుగైన వైద్యం చికిత్స నిమిత్తం విశాఖపట్నం మిడి కవర్ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిలో గణపతి శరణ్ తేజ్ తండ్రి సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేటలో ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి సేవా కార్యక్రమాలు

### తుని పట్టణం లెప్రసీ కాలనీలోని పేదలకు చీరలు దుప్పట్లు మిఠాయిల పంపిణీ

పాయకరావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్యసాయి నూరు వసంతాల జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక భగవాన్ శ్రీ సత్యసాయి భజన మండలి కన్వీనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆ కమిటీ సభ్యులు రెండో రోజు గురువారం పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి సేవా దినోత్సవ వేడుకల్లో భాగంగా భజన మండలి సభ్యులు సూరపు రాజు గృహం వద్ద ఈ ఉదయం ఓంకారం, సుప్రభాతం,నగర సంకీర్తన సహా సాయంత్రం భజన కార్యక్రమాల అనంతరం ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి చిత్రపటానికి హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా భజన మండలి సభ్యులు తుని పట్టణంలో గల లెప్రసీ కాలనీలోని పేదలకు చీరలు,దుప్పట్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం మాజీ డైరెక్టర్ దోమాడ సుందర్రావు, శ్రీ సత్య సాయి భజన మండలి సభ్యులు యజ్ఞవల్కశర్మ,రమణ రాజు, లక్ష్మీపతి రాజు, సూరప రాజు, శ్రీనివాస్, సాయి కుమారి, సాయి సరోజ, రాధా, జగన్నాథ రాజు, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## "సికిల్ సెల్ అనీమియా" వ్యాధితో సచివాలయ ఉద్యోగి మృతి..



గూడెం కొత్తవీధి నవంబర్ 20 (ప్రభాతవార్త)

మండలంలోని గూడెం కొత్త వీధి పంచాయతీ కొత్త గూడెం గ్రామనికి చెందిన కంకిపాటి అరుణకుమారి 28 సంవత్సరాల సచివాలయ ఉద్యోగిని చింతపల్లి మండలం చౌడుపల్లి సచివాలయం 2 లో వెటర్నరీ అసిస్టెంట్ గా సేవలందిస్తు సికిల్ సెల్ అనీమియా బారినపడి మృతిచెందారు.కొద్ది నెలలుగా అరుణకుమారి సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా అస్వస్థతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించేలోపే స్వగృహంలోనే మృతిచెందినట్లు వివరించారు. అరుణకుమారి మరణం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ సిబ్బంది మృతురాలి కుటుంబానికి అన్ని విధాల సహాయం అందిస్తామని తెలిపారు.అకాల మరణంతో కుటుంబసభ్యులు,గ్రామస్తులు తీవ్ర దిగ్రాంతికి గురయ్యారు. కుటుంబపోషణ కోసం ఉద్యోగంలో చేరి కుటుంబాన్ని సరిచేసేలోపే ఆమెను అనంతలోకాలకు తీసుకెళ్లడం పలువురి ని కలిసి వేసింది, ఆమె పార్థివ దేహాన్ని చూస్తూ పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని చెందారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురయితే వైద్య సేవలు అందేలా చూడండి : డా.పావని

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త



మంచు, చలి ఎక్కువగా ఉన్న రీత్యా విద్యార్థులు రొంప, దగ్గు, జ్వరాలకు గురైతే వెంటనే ప్రభుత్వ వైద్య సేవలు అందేలా చూడాలని జడ్డంగి పి. హెచ్. సి డా. పావని ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం వంచంగి, బలిజిపాడు గ్రామాల్లో గల ఎంపిపి పాఠశాలలను సందర్శించారు. రెండు పాఠశాలల్లో 80 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై పరీక్షలను చేశారు. ప్రతీ విద్యార్థి కాచి చల్లార్చిన నీటిని త్రాగేలా చూడాలన్నారు. న్యూమోనియాపై అవగాహన కల్పించారు. వంచంగి హెల్త్ సబ్ సెంటర్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కొచ్చా రాజబ్బాయి, సాగిన మల్లేశ్వరి, జంపా పాండురాజు, గుమ్మడి శ్రీరామూర్తి, చదల సత్యనారాయణ, విద్యార్థులు, యం. ఎల్. హెచ్. పి. సరస్వతి, ఎఫ్ ఎన్ ఓ పాప పాల్గొన్నారు.

## దివ్యాంగులకు శుభవార్త

**నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు స్కూటీల మంజూరు -జీవో నెం.10 ప్రకారం అర్హులైన దివ్యాంగుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం -విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.కవిత**



పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త

శారీరక విభిన్న ప్రతిభావంతుల రాకపోకల సౌలభ్యం, స్వయం ప్రతిపత్తిని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీవో యం. యస్. నెం.10 ప్రకారం జిల్లాలోని అర్హులైన దివ్యాంగు లకు నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు మూడు చక్రాల వాహనాలను (స్కూటీలు) మంజూరు చేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత ప్రకటించారు. ఈ వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హులు వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు నవంబర్ 25వ తేదీ. దరఖాస్తు చేసుకోవాలనుకునే దివ్యాంగులు ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.దరఖాస్తు తేదీ నాటికి 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపు ఉండాలి, సదరం ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళలో (లోయర్ లింబ్స్) వైకల్యం 70% లేదా అంతకంటే ఎక్కువ వికలత్వం కలిగి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా మూడు లక్షలు మించ కూడదు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. అభ్యర్థి పేరు మీద సొంతంగా రెండు/మూడు/నాలుగు చక్రాల మోటరైజ్డ్ వాహనం ఉండకూడదు. సహాయక పరికరం లేకుండా నడవగలిగే వ్యక్తులు ఈ పథకానికి అనర్హులు. వేతనం పొందుతూ కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు సంబంధిత ధృవీకరణ పత్రాన్ని తప్పక జతపరచాలి. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని, అర్హులైన అందరూ ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని కోరారు.

## ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న గిరిజన సంక్షేమ శాఖ డైరెక్ట్ ఆదేశాలు

**తక్షణమే ఉపసంహరించుకోవాలి -ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం జిల్లా అధ్యక్షులు వి.మహేశ్వరరావు డిమాండ్**

పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఐటిడిఏల పరిధిలో గల గిరిజన సంక్షేమ శాఖ యాజమాన్యం లోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు స్టడీ అవర్ పేరుతో పాఠశాలల్లో అర్థ రాత్రి 12 గంటలకు ముఖ హాజరు వేయాలని ఆదేశాలు జారీచేశారు ఈ ఆదేశాలు వాచ్మెన్ జాబ్ చార్ట్ ను తలపిస్తుందని దీంతో ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం దెబ్బ తింటుందని. ఉపాధ్యాయులకు మానసిక ఒత్తిడి గురిచేయడం వలన పాఠశాలకు నష్టం జరుగుతుందని. స్వేచ్ఛగా పాఠాలు బోధించే వాతావరణం కల్పించకుండ బోధనేతర పనులతో ఒత్తిడి తేవడం సమాజ హితం కాదు. కావున గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ తన ఆదేశాలను నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వి.మహేశ్వరరావు డిమాండ్ చేశారు.

## గిరిజనులకు ఉపాధి కల్పించడానికే హెూం స్టేలు : డిఆర్డిఏ పిడి మురళి

అరకులోయ, నవంబర్ 20, ప్రభాతవార్త



గిరిజనులకు ఉపాధి కల్పించడానికే హెూం స్టేలు ఏర్పాటు చేస్తున్నట్లు డిఆర్డిఏ పిడి మురళి అన్నారు. అరకులోయలోని వెలుగు కార్యాలయంలో గురువారం హెూం స్టే లబ్ధిదారులతో డిఆర్డిఏ పిడి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇది టూరిజం హెూం స్టే కాదని, డిఆర్‌డిఏ ద్వారా మహిళ సంఘాలకు ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇల్లులు ఖాళీగా ఉన్నవారు హెూం స్టేలకు కేటాయిస్తే ఉపాధి మెరుగు పడుతుందన్నారు. అందులో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించవలసి ఉందన్నారు. డిఆర్డిఏ ద్వారా పొందిన రుణాలు వాయిదాల ప్రకారం హెూం స్టే నిర్వాహకులు చెల్లించవలసి ఉంటుందన్నారు. గ్రామంలో కనీసం ఐదు నుంచి 8 హెూం స్టేలు యూనిట్‌గా కేటాయిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హెూం స్టేలో బసచేసిన టూరిస్టులకు సాంప్రదాయ వంటకాలు అందించి వాటి ద్వారా కూడా ఉపాధి పొందవచ్చు అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడానికి దారి చూపించడానికి ప్రభుత్వం హెూం స్టేలకు ప్రోత్సహిస్తుందన్నారు. ఇప్పటికే పూర్తి చేసుకున్న హెూమ్ స్టేలు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి ప్రారంభించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం అరకులోయ కొండవీదిలో లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న హెూమ్ స్టేలను డిపిఎం, ఏపిఎం వెలుగు సీసీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెలుగు డిపిఎం మార్టిన్, అరకులోయ,అనంతగిరి, డుంబ్రి గూడ, హుకుంపేట, మండలాల్లోని వెలుగు ఏ పి ఎంలు కృష్ణారావు, సాయిరాం, అప్పయమ్మ,సుందరమ్మ,వెలుగు సిసి చట్టు ఆనంద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఏ.ఎం.ఓ భాస్కరరావు



రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త

ప్రతీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏ.యం. ఓ.భాస్కరరావు మంగంపాడు గ్రామస్తులకు సూచించారు. గురువారం మారేడుబాక పంచాయితీ మంగంపాడు గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటా సర్వే చేశారు. ప్రతీ ఒక్కరూ దోమ తెరలను రాత్రి నిద్రించే సమయంలో వాడాలన్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమ లక్ష్యం పై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో యం.టి.ఎస్ పి. సోమరాజురెడ్డి, హెచ్. వి భూముల వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కోండ్ల రాజబాబు, యం. ఎల్. హెచ్. పి సరస్వతి, ఏ. ఎన్. యం. మడకం కన్నయ్యమ్మ, ఆశలు. వెంకటలక్ష్మి, వీరగన్నిక, కుమారి, సోమయ్యమ్మ పాల్గొన్నారు.

## నేడు కొండపల్లిలో మండలస్థాయి పారిశుధ్య కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 20, ప్రభాతవార్త



శుక్రవారం కొండపల్లి పంచాయితీలో గల రెండు గ్రామాల్లో మండలస్థాయి పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. మండలంలో కొండపల్లి పంచాయితీ పారిశుధ్య నిర్మూలనలో ఆదర్శ పంచాయితీగా ఎంపిక కావడం జరిగిందన్నారు. మండలంలో గల ఎంపిడిఓ, ఈ.ఓ.పి.ఆర్డీ, 19 పంచాయితీల్లో గల పంచాయితీ కార్యదర్శుల పర్యవేక్షణ లో గ్రీన్ గార్డులు, క్లాప్ మిత్రలు రెండు గ్రామాల్లో చెత్త లేకుండా చేస్తారన్నారు. మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఉంటుందని అన్నారు.

## లైసెన్స్ ఉన్న వ్యాపారులే కాఫీక్రయ విక్రయాలు చేయాలి..లేదంటే చట్ట రీత్యా చర్యలు

పాడేరు,నవంబర్20,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామ రాజు జిల్లా కలక్టర్, మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు కాఫీ బెర్రీ బోరార్ కీటకము ప్రభావితమైన ప్రాంతాలైన అరకు వేలి, డుంబ్రిగూడ, అనంతగిరి మండలంలోగల కాఫీ కొనుగోలు దారులు కాఫీ పండ్లు, కాఫి పార్చిమెంట్, చెర్రికాఫీ. ఎఫ్ పీఓ, ఎన్‌జిఓ కాఫీ వ్యాపారస్తులు ఈ సంవత్సరం (2025-26) నుండి పైన కాఫీ ఉత్పత్తుల క్రయ విక్రయాలపై షరతులు విధించడం జరిగింది. కావున కాఫీ ఉత్పత్తులు క్రయవిక్రయాలపై చేసే ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోని సంబంధిత అదికారుల నుండి అనుమతి పత్రం (లైసెన్సు) పొంది క్రయ విక్రయాలు జరపాలని ఆదేశించడం జరిగిందన్నారు. లైసెన్స్ లేకుండా క్రయ విక్రయలు జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు కాఫీ అసిస్టెంట్ డైరెక్టర్ గురువారం పేర్కొన్నారు.

## పుస్తక పఠనానికి గ్రంథాలయాలే ఆలంబన

**దేవస్థానం ఏఈఓ బి. వి.రమణమూర్తి -ముగిసిన 58 వ గ్రంథాలయ వారోత్సవాలు**



సింహాచలం, నవంబర్ 21, ప్రభాతవార్త

స్మార్ట్ ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు జీవితానికి పెన వేసుకున్న ఈ ఆధునిక కాలంలో పుస్తక పఠనానికి గ్రంథాలయాలే ఆలంబనగా నిలుస్తున్నాయని సింహా చలం దేవస్థానం సహాయ కార్యనిర్వాణా అధికారి బి వి రమణమూర్తి అన్నారు. ఈనెల 14న ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆడవివరం శాఖా గ్రంథాలయంలో గురువారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన సింహాచలం దేవస్థానం సహాయ కార్య నిర్వాహన అధికారి బివి రమణమూర్తి మాట్లాడారు. భౌతికంగా పుస్తకాన్ని చదవడం వల్ల మెదడు ఉత్తేజం చెందడమే కాకుండా, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గ్రంథాలయాల్లో ఆధునిక కాలం పుస్తకాలతో పాటు పాత తరం పుస్తకాలు కూడా లభించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శైలేంద్ర బాబు మాట్లాడుతూ గ్రంథాలయాలను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు ప్రతిరోజు గ్రంథాలయాలను సందర్శించడం దేవాలయాన్ని సందర్శించినంత ఫలితం ఉంటుందని చెప్పారు. స్థానిక కార్మిక నాయకులు సిహెచ్ఎస్ఎన్ రాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. అడవివరం శాఖా గ్రంథాలయ అధికారి ఎన్వి నరసింహ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో త్రినాథరావు, న్యాయవాది కె.రామక్రిష్ణ పాల్గొన్నారు.

## చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జోరుగా కోటి సంతకాల సేకరణ

గాజువాక,నవంబర్ 20,ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో గురువారం వైయస్సార్ స్టాచ్యు దువ్వాడ బ్రిడ్జి నందు జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వెలుగుల పరుశురాముడు, భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, నాగరాజు,రమణారెడ్డి, వెంకట్రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



గాజువాక,నవంబర్ 20,ప్రభాతవార్త

గాజువాక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ, బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమము గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు పాల్గొని ఈనాటి బాలలే రేపటి పౌరులు అని వారి భవిష్యత్తు పెద్దలు తీర్చిదిద్దాలి పెద్దలు కోరారు. ప్రజా కవులు సాహితీవేత్త టి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని హితవు పలికారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు 45 మందికి సర్టిఫికెట్లు బహుమతులు అందజేసారు. ప్రముఖులకు సన్మానం చేసారు. కవి,రచయిత చిత్రకళ విశ్లేషకులు కళారత్న పురస్కార గ్రహీత సుంకరి చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణ స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిని బి.సూర్య కళ వందన సమర్పణతో జనగణమనతో కార్యక్రమం ముగించబడింది.

## విజేతలకు బహుమతి ప్రధానం

ఆనందపురం, నవంబర్ 20, ప్రభాతవార్త




ఆనందపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. కార్యక్రమం గ్రంథాలయాధికారి బి వి ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఎంఈవో-2 కె.గంగరాజు, సర్పంచ్ చందక లక్ష్మి, భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత గ్రామంలో అందుబాటులో ఉన్న గ్రంథాలయంను తరచుగా సందర్శిస్తూ విజ్ఞానము పెంపొదించు కోవాలని కోరారు. సాంకేతికత ఎంత పెరిగినా పుస్తకాలు ద్వారా నేర్చుకున్నది ఎక్కువ కాలం గుర్తుంటుందని చెప్పారు. అందుకే అందరు పుస్తక పఠనం అలవర్చు కోవాలని సూచించారు. ఒక పుస్తకం 10మంది మంచి మిత్రులతో సమానమని ఇప్పుడు పుస్తకాన్ని తలవంచి చదివితే భవిష్యత్తులో పుస్తక పఠనం తల ఎత్తుకొనేలా చేస్తుందని తెలిపారు. ఈ ఏడాది ఉత్తమ పాఠకుడుగా ఎల్. ఉమా శంకర్ ను ఎంపిక చేసి అవార్డును బహుకరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిధుల ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగటి రాము, శ్రీనాధు నారాయణరావు, కొట్యాడ రెడ్డి బాబు, కొట్యాడ సత్యమూర్తి, దొంతల ఆదినారాయణ పి. త్రినాధరావు, పి. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం స్త్రీ విద్యతోనే సాధ్యం



గాజువాక,నవంబర్ 20,ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన సమాజం మహిళలంతా విద్యావంతులైనప్పుడే సాధ్యపడుతుందని ములగాడ మండల విద్యాధికారి ఎల్.బి. వెంకట్రావు అన్నారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన 58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ- గ్రంథాలయాలలో పుస్తకాలు చదవడం వల్ల సమస్యలను పరిష్కరించే శక్తి వస్తుందని, అది జీవితంలో విజయం సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ తెలుగుదేశం నాయకులు కాకి పోలిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను అంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్కాపురం ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్ మిస్ట్రెస్ అరుణ కుమారి, ఉపాధ్యాయులు డి. కృష్ణారావు, పి. ఈశ్వరరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలను, మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ

గాజువాక,నవంబర్ 20,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ నిర్వహించారు. వార్డు వైకాపా అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో గురువారం నడుపూరులో ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కాలేజిలను ప్రయివేట్ పరం చేయడం దారుణమని,ఇది ప్రజలు సహించరని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో గాజువాక వాణిజ్య విభాగ అధ్యక్షులు బెల్లాల పెంటి బాబు.గాజువాక ఇంటిలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు తలారి నాగేశ్వరరావు. వివియన్ మూర్తి.పీత సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణం

విశాఖపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త



విశాఖ పాత నగరంలో కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల 149 సంవత్స రాల చరిత్ర గలిగిన దేవాలయంను పునర్ని ర్మిస్తున్నట్టు దేవాలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు, కోశాధికారి దోమా వెంకట బాలాజికుమార్‌లు తెలిపారు. విశాఖ నగరంలో రోడ్డు విస్తరణలో భాగంగా 2023వ సంవత్సరంలో దేవాలయానికి సంబందించి సుమారు 16 అడుగుల్లో గల ఆలయ ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం కోల్పోయిన కారణంగా పూర్తి ఆలయం పునర్నిర్మించవలసినందువల్ల సుమారు ఏడు కోట్ల రూపాయలతో నగర ఆర్యవైశ్య లబ్దప్రతిష్టులు, వ్యాపార ప్రముఖులైన పైడా కృష్ణ ప్రసాద్, కంకటాల మల్లిక్ ల సంయుక్త ఆధ్వర్యాన ఆర్యవైశ్యుల విరాళాలతో పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ మహత్తర కార్యంలో భాగంగా శని వారం 22వ తేదీన ఆగమశాస్త్ర ప్రకారం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, మర్జనలు, మండపారాధన, ప్రధానకలశారాధన, త్రిశూలపూజ, కరణ్యాశములు, వాస్తుహెూమం, వాస్తు బలి, అమ్మవారి విగ్రహారాధన ఇత్యాది క్రతువులు నిర్వహించి 23వ తేది నాడు అమ్మవారి నిత్యపూజల కొరకు అమ్మవారి ఉత్సవ విగ్రహం బాలాలయంలో ప్రతిష్టాపన చేయుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నగరంలో గల ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## అభివృద్ధి పథంలో 98వ వార్డు పీవీ

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా భీమలి నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈరోజు విజినిగిరి పాలెం, గాంధీ నగర్ నందు 98వ వార్డ్ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విజినిగిరిపాలెం నందు జీవీఎంసీ సాధారణ నీధులు 19.70 లక్షలతో జరుగుతున్న బిటి రోడ్డు పనులను పరిశీలచడం జరిగింది. గాంధీ నగర్ మెయిన్ రోడ్ ఎదురుగా నందు జీవీఎంసీ సాధారణ నీధులు 19.86 లక్షలతో, రెండు పనులు మొత్తం 39.56 లక్షల జరుగుతున్న రోడ్‌లు, డ్రైనేజ్ పనులను పరిశీలచడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పివి మాట్లాడుతూ కాంట్రాక్టర్‌ను నాణ్యత పాటించాలని చెప్పడం జరిగింది. తమ ఏరియాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు కార్పొరేటర్ పివికు స్థానికలు ధన్యవాదములు తెలపడం జరిగింది. 98వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాస్, 218 బూత్ ఇంచార్జ్ బంటుబిల్లి వరాహ నరసింహం, మజ్జి కోటేశ్వరరావు, స్థానిక వాసులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలి



గాజువాక,నవంబర్20,ప్రభాతవార్త:

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. జీవీఎంసీ 75వ వార్డు ధర్మాల వీధి వద్ద వార్డ్ వైకాపా అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి పాల్గొని మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ప్రజల అభిప్రాయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవించి ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీలు కొనసాగే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని యెడల ప్రజల అగ్రహానికి కూటమి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు. గొందేసి మహేశ్వర్ రెడ్డి, గొందేశ వెంకటరమణారెడ్డి, నక్క వెంకటరమణ,గొందేసి పైడిరెడ్డి, ధర్మాల ఎల్లయ్య రెడ్డి, గొందేసి సుమన్ రెడ్డి,ములకలపల్లి వెంకటేష్, పెట్లా రెడ్డి, గేదల మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా కల్చర్ పౌండేషన్

గాజువాక,నవంబర్ 20,ప్రభాతవార్త




ఉక్కునగరం అరుణోదయ ప్రత్యేక బాలల స్కూల్ లో కల్చర్ ఫౌండేషన్ చైర్మన్ పేర్ల అప్పారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా బిజేపి గాజువాక ఇంచార్జ్, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గాజువాక ప్రాంతంలో ఉన్న చెవిటి, మూగ వంటి దివ్యాంగులకు కల్చర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడలో హాస్టల్ ఏర్పాటు చేసి,పలువురుకి ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా వంటి పథకాల ద్వారా యువతకు మెరుగైన శిక్షణ ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఉద్యోగాలలో కూడా కోటా ఉంది కాబట్టి ప్రత్యేక అవసరాలు పిల్లలకు ఉద్యోగావకాశాలు ఉన్నాయని అన్నారు. అరుణోదయ స్కూలు పెట్టి వంద మందికి పైగా విద్యార్థులకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అప్పారావు మాట్లాడుతూ తమ హాస్టల్ లో 45 రోజుల పాటు కంప్యూటర్,అకౌంట్స్,రిషప్షనిస్ట్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేట్ తో పాటు వారికి పలు సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు,స్కూల్ ప్రిన్సిపాల్ సావిత్రి,రమాదేవి, మాధవి, శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రూ.40లక్షలతో అభివృద్ధి పనులు

**అభివృద్ధి పథంలో 98వ వార్డు**

సింహాచలం, నవంబర్ 20,ప్రభాతవార్త

గుడ్ మార్నింగ్ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా భీమలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో విజినిగిరి పాలెం గాంధీ నగర్ ప్రాంతంలో 98వ వార్డ్ కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహం పర్యటించారు. జీవీఎంసీ సాధారణ నిధులతో విజినిగిరి పాలెం 19.70 లక్షలతో జరుగుతున్న బీటీ రోడ్లు పనులను, గాంధీ నగర్ మెయిన్ రోడ్ ఎదురుగా 19.86 లక్షలతో రోడ్లు, డ్రైనేజ్ పనులను పరిశీలచారు. కార్పొరేటర్ మాట్లాడుతూ గుత్తేదారుడు నాణ్యతమైన పనులు చేపట్టాలని, వార్డులో ఇప్పటికే 80 శాతం పనులు చేపట్టామని, వార్డులో ఎటువంటి సమస్యలు ఉంటే తమ వద్ద కు తీసికొని రావాలి అని అన్నారు. 98వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాస్, 218 బూత్ ఇంచార్జ్ బంటుబిల్లి వరాహ నరసింహం, మజ్జి కోటేశ్వరరావు మరియు స్థానికలు పాల్గొన్నారు.

## ఉత్పత్తితో జీతాలు ముడిపెట్టడం రద్దు చేయాలి

**-ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన**

గాజువాక,నవంబర్20,ప్రభాతవార్త




స్టీల్ ప్లాంట్ బీసీ గేటు వద్ద ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జీతాలను ఉత్పత్తితో ముడిపెట్టే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. స్టీల్ప్లాంటు స్థిరమైన భవిష్యత్తు కోసం ఆర్ ఐ ఎన్ ఎల్ ను సయిల్ లో విలీనం చేయాలని, అలాగే సొంత గనులు కేటాయించాలని సమాఖ్య నాయకులు కోరారు. ఈ కార్య క్రమంలో కార్మిక సంఘాల నేతలు అయోధ్య రామ్, మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


## ఎయిర్ పోర్ట్ పరిధిలో నవంబర్ 22న పవర్ కట్

మాధవధార, నవంబర్20,ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్‌లో దుర్గ పురం,కాకాని నగర్, ఎన్ఏ డి ఫీడర్ పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం నవంబర్ 22 శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు గురువారం తెలిపారు. దీంతో దుర్గపురం, కాకాని నగర్, విమాన్ నగర్, సాకేత పురం, మాధవధార, ఎయిర్ పోర్ట్ హెచ్‌పిసిఎల్, రాజీవ్ నగర్,అప్పయ్య నగర్ పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## వ్రిందాలో చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స


ఆరిలోవ, నవంబర్ 20, ప్రభాతవార్త



ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న వ్రిందా కాన్సర్ హాస్పిటల్‌లో ఓ చిన్నారికి విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో క్యాన్సర్ వైద్యులు డాక్టర్ వంశీధర్ పుత్రేవు మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా పాడేరుకు చెందిన 11 ఏళ్ళ చిన్నారి నాలుకకు సార్కోమా అనే క్యాన్సర్ సోకడంతో ఆ చిన్నారి కనీసం మంచినీరు కూడా తాగడానికి వీలుకాని పరిస్థితిలో బాధపడుతూ ఆసుపత్రికి చేరిందని దీంతో వైద్యులు ఆ చిన్నారి కి వైద్య పరీక్షలు చేసినంతరం ఆపరేషన్ చేయవలసిన అవసరం ఏర్పడడంతో ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. అయితే రోగి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో ఈ శస్త్ర చికిత్స ఉచితంగా చేసినట్లు డాక్టర్ వంశీధర్ తెలిపారు. హాస్పిటల్ వైద్యులు దాదాపు 7 గంటలు శ్రమించి నాలుకకు ఉన్న క్యాన్సర్ ను తొలగించి ఆ చిన్నారి చేతి నుండి తీసిన చర్మాన్ని నాలుకకు మలిచి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని సమావేశంలో డాక్టర్ వంశీధర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి వైద్యులు హరికృష్ణ, సత్యదీప్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టి.టి పోటీలలో గీతం విద్యార్థుల ప్రతిభ

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నిస్(టి.టి) పోటీలలో గీతం విద్యార్థులు విశాఖ జట్టు తరపున పాల్గొని ప్రతిభను చాటారు. ఈ పోటీలలో పురుషులు సింగిల్స్ విభాగంలో ప్రధమ స్థానం సాధించిన విశాఖ జట్టులో గీతం విద్యార్థులు కుశాల్ దాస్, సూర్య, రోహిత్ హల్‌దర్ ప్రతిభను కనబరిచి పతకాలు అందుకున్నారు. మహిళల సింగిల్స్ విభాగంలో పి.హసని కాంస్య పతకం సాధించారు. గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, శాప్ డైరక్టర్ ఎండి రమేష్‌కుమార్, జివిఎమ్‌సి స్పోర్ట్స్ డైరక్టర్ ఇ.అప్పలరాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గీతం అసిస్టెంట్ డీన్ అరుణ్‌కార్తిక్, ఏపి టేబుల్ టెన్నిస్ సంఘం సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్, జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వి.ఎస్.వై.శర్మ, వివిధ జిల్లా క్రిడాకారులు, కోచ్‌లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

21-11 pg 9.qxd OK:21-11 pg 9.qxd 1/1/02 6:11 AM Page 1



# చెలి

## పోలి పాడ్యమి విశిష్టత

పోలి పాడ్యమి.. కార్తీక అమావాస్య మర్నాడు వచ్చే రోజుని పోలి పాడ్యమి అంటారు. ఈ రోజు నుండి మార్గశిర మాసం ప్రారంభం అవుతుంది. కార్తీక మాసం శివుడిని పూజిస్తే.. మార్గశిర మాసంలో విషుమూర్తిని పూజిస్తారు. పోలి పాడ్యమి రోజున మహిళలు, యువతులు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి.. నీటి కొలనులు,



చెరువులు, నదుల్లో పసుపు కుంకుమలతో వదులుతారు. ఇలా ఎందుకు చేస్తారు ? దాని వల్ల కలిగే ఫలితాలేంటో తెలుసుకుందాం. కార్తీక మాసం పూర్తికాగానే గుర్తొచ్చే కథ పోలి స్వర్గం. ఇంతకీ ఆవిడ ఎవరు ? ఎందుకు పూజిస్తారు ? అంటే ఆసక్తికరమైన కథలు చెప్తుంటారు. ఇది అసలు సిసలైన తెలుగువారి ఆచారం. ఒక ఊరిలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కొడుకులు, కోడళ్లు ఉండేవారు. అందరిలోకెల్లా చిన్నాకోడలైన పోలి అనే మహిళకు చిన్ననాటి నుండి పూజలన్నా, వ్రతాలన్నా ఆసక్తి. కానీ.. ఆమె చూస్తే అత్తగారికి కంటగింపుగా ఉండేది. పూజలు చేయడంలో తనను మించి భక్తురాలు లేరని, ఆచారాలను పాటించే హక్కు తనకే ఉందన్న అహంభావాన్ని కలిగి ఉండేది. కార్తీక మాసంలో చిన్నకోడలు మినహా.. మిగతా కోడళ్లను కూడా తీసుకుని నదికి బయల్దేరేది. అక్కడ కోడళ్లతో కలిసి నదీ స్నానం చేసి.. దీపాలు వెలిగించి ఇంటికి వచ్చేది. తాను దీపం పెట్టి వచ్చేలోగా చిన్నకోడలు తనకంటే ముందుగా దీపారాధన చేస్తుందేమోనని ఇంట్లో ఉండే పూజా సామానులన్నింటినీ వెంట తీసుకెళ్లేది అత్తగారు. కానీ పోలి దీపం పెట్టకుండా చేసిన ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు. పెరటులోని పత్తి చెట్టు నుండి పత్తిని తీసి.. దానితో ఒత్తిని చేసేది పోలి. కవ్వానికి ఉన్న వెన్నను ఆ ఒత్తికి రాసి దీపం వెలిగించేది. ఆ దీపం ఎవరికీ కనిపించకుండా దానిపై ఓ బుట్టను బోర్లించేది. కార్తీక మాసమంతా ఇలా నిర్విఘ్నంగా దీపాలు వెలిగించింది పోలి. ఆఖరిరోజైన అమావాస్య రానే వచ్చింది. ఆరోజు నదీస్నానం చేసి.. దీపారాధన చేసేందుకు బయల్దేరింది అత్తగారు. వెళ్తూ వెళ్తూ పోలికి ఎక్కడలేని పనులన్నీ అప్పజెప్పి.. దీపాలు పెట్టే తీరిక లేకుండా చేసింది. కానీ పోలి ఎప్పటిలాగే ఇంటిపనులన్నీ ముగించుకుని దీపాన్ని వెలిగించింది. భారతదేశంలో భక్తులు అత్యధికంగా సందర్శించే ఆలయాలు ఎన్ని ఆటంకాలు ఎదురైనా నిర్మలమైన భక్తితో అందుబాటులో ఉన్న పూజా సామాగ్రితో తనను పూజించిన పోలి



భక్తికి మెచ్చి పుష్పక విమానాన్ని పంపుతారు దేవతలు. ఊరిజనమంతా చూస్తుండగానే పోలి స్వర్గానికి వెళ్లేందుకు ఆ విమానంలో ఎక్కుతుంది. తనకంటే ముందు పోలి స్వర్గానికి వెళ్లడం సహించలేని అహంకారి అత్తగారు.. పోలి కాలు పట్టుకుని కిందికి లాగుతుంది. మిగతా నలుగురు కోడళ్లు ఒకరి కాలు ఒకరు పట్టుకుంటారు. ఆగ్రహించిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ కిందికి నెట్టేస్తారు. పోలమ్మ స్వర్గానికి చేరుకుంటుంది. అందుకే మార్గశిర పాడ్యమి నాడు అరటి డొప్పలలో దీపాలు వెలిగించి..పోలిని స్వర్గానికి పంపుతూ నీటిలో వదులుతారు. అలాగే తమకు పసుపు కుంకుమలు ఇవ్వాలని, తమకీ స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకుంటారు. ఇదీ పోలిపాడ్యమి వెనుక ఉన్న నిజమైన కథ. □

## గర్భనిరోధక సాధనానికే సవాలు విసిరిన శిశువు

తానొకటి తలిస్తే దైవమొకటి తలనట్లు అయ్యింది బ్రెలిల్ కు చెందిన క్వైడీ అరౌజో డి ఒలివీరా అనే మహిళ పరిస్థితి. ఈమె ఇప్పుడే సంతానం వద్దు అనుకుని దాదాపు రెండు సంవత్సరాలుగా ఇంట్రా యూరెటైన్ డివైజ్" (ఐయుడి) లేదా 'కాపర్ కాయిల్' అని పిలిచే గర్భనిరోధక సాధనాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, ఆమె ప్రయత్నాలు విఫలమై పండంటి మగశిశువును ప్రసవించింది.



డెలివరీ రూమ్‌లో గర్భనిరోధక కాయిల్‌ను చేతిలో పట్టుకున్న ఆ బుడతడి ఫోటో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది. బ్రెల్ దేశం గోయియాస్, నెరోపోలిస్‌లోని సాగ్రాడో కొరాకో డి జీసస్ ఆసుపత్రిలో క్వీడీ అరౌజోడి ఒలివేరాకు ఆ బిడ్డ జన్మించింది. మిర్రర్ ఉదహరించిన నివేదికల ప్రకారం, నవజాత శిశువు రాగి టిని పిడికిలితో పట్టుకుని రావడాన్ని చూసి వైద్యులు ఆశ్చర్యపోయారు. సాధారణంగా ఐయుడి గర్భనిరోధక సాధనాలు తొంభై తొమ్మిది శాతానికి పైగా విజయవంతంగా గర్భాన్ని నిరోధిస్తాయని ప్రఖ్యాతి గాంచడం విశేషం. ఇలాంటి అరుదైన సంఘటనలు పది లక్షల మందిలో ఒకరికి జరిగే అవకాశం ఉంటుందని వైద్యుల అభిప్రాయం. ఐయుడి అంటే ఏమిటి అవి ఎలా పని చేస్తాయి గర్భాశయ పరికరం లేదా ఐయుడి అనేది గర్భధారణను నివారించడానికి గర్భాశయం లోపల ఉంచబడే ఇంగ్లీషు అక్షరం 'గి' ఆకారంలో ఉండే జనన నియంత్రణ పరికరం. వీటిలో రాగి ఐయుడి మరియు హార్మోన్ల ఐయుడి అని రెండు రకాలు ఉంటాయి. మాయో క్లినిక్ ప్రకారం, రాగి ఐయుడిలు రాగి అయాన్‌లను విడుదల చేయడం ద్వారా పనిచేస్తాయి. ఇది వీర్యకణాలు అండాన్ని చేరుకోవడాన్ని నిరోధిం ఫలదీకరణ ప్రక్రియ కష్టతరమయ్యే ప్రతికూల పరిస్థితులను కల్పిస్తుంది. మరోవైపు, హార్మోన్ల ఐయుడిలు ప్రొజెస్టిన్‌ను విడుదల చేస్తాయి. ఇది గర్భాశయ శ్లేష్మాన్నికగా చేసి, వీర్యకణాలను నిరోధించడానికి గర్భాశయ పొరను పలుచబరుస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం, ఐయుడి అనేది అందుబాటులో ఉన్న అత్యంత ప్రభావవంతమైన గర్భనిరోధక పద్ధతుల్లో ఒకటి. దీని కాల పరిమితి రకాన్ని బట్టి 5 నుండి 10 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఈ గర్భనిరోధక పద్ధతిని ఆశ్రయించిన మహిళ, గర్భం ధరించాలని నిర్ణయించుకున్నప్పుడు ఎప్పుడైనా సరే దీనిని సులభంగా తొలగించుకోవచ్చు.

**క్వైడీ గర్భిణీ అని తెలిసింది:** ఒక సాధారణ పరీక్షల సమయంలో క్వైడీ గర్భవతి అని తేలింది. అయితే, ఆ పరిస్థితులలో గర్భనిరోధక కాయిల్‌ను తొలగించడం వల్ల గర్భధారణ ప్రమాదంలో పడుతుందని, అబార్షన్‌కు దారి తీయవచ్చని వైద్యులు సూచిడంతో ఆమె దానిని అలాగే తన గర్భాశయం లోపల ఉంచుకునేందుకు నిర్ణయించుకుంది. దీని కారణంగా ఆమెకు రక్తస్రావం మరియు పరికరం పాక్షి కంగా వేరుపడటం వంటి సమస్యలు ఎదురయ్యాయి. కానీ చివరికి, గర్భనిరోధక కాయిల్ సహా మగశిశువు మాథ్యూస్ ప్రసవం సురక్షి తంగా జరిగిపోయింది.

**విజయ ట్రోఫీతో నవజాతశిశువు:** క్వైడీ ప్రసవం తరువాత, కాన్పు జరిపిన డాక్టర్ నటాలియా రోడ్రిగ్స్ గర్భనిరోధక ఐయుడిని గమనించారు, దానిని నవజాత శిశువు మాథ్యూస్ చేతిలో ఉంచారు. ప్రసూతి గదిలో డాక్టర్ తీసిన ఫోటోలో మాథ్యూస్ గర్భనిరోధక సాధనాన్ని తన చేతులలో ఒక ట్రోఫీలా పట్టుకున్నట్లు కనిపిస్తుంది. "నా ఉనికిని అడ్డుకోజాలని ఐయుడి నా విజయ ట్రోఫీతో నేను!" అన్న శీర్షికతో డాక్టర్ రోడ్రిగ్స్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఏమయితేనేం, తల్లి మరియు బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా మరియు సురక్షి తంగా ఉన్నారని నివేదించబడడంతో శుభం కార్డు పడినట్లయ్యింది.


**- యేచన్ చంద్ర శేఖర్**

**చెలి చిట్కా**

- మధుమేహవ్యాధి వున్నవారు జామ ఆకులను నానవేసిన నీటిని త్రాగిన మధుమేహ వ్యాధి నివారణ అగును.
- హాట్‌బాక్స్‌లో ఏ పదార్థాలు పోసినా నిండుగా వేయాలి.

## మృదువైన అధరాలకు ..

ఆరోగ్యంగా ఉండాలంటే తీపికి.. అందులోనూ ప్రత్యేకంగా పంచదారకు దూరంగా ఉండొచ్చు. కానీ ఆరోగ్యానికి చెరుపు పంచదార సౌందర్య పరిరక్షణలో మాత్రం పాత్ర పోషిస్తున్న నిపుణులు.. మరి అది ఎలాగో చూద్దాం.



**లేలేత అధరాలకు..** సాధారణంగానే పెదవుల మీద కొద్దిగా చక్కెర రాస్తే మృతకణాలు తొలగిపోయి మృదువుగా ఉంటాయి. మారతాయి. కొద్దిగా చక్కెర తీసుకుని పాలు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో రోజూ రాత్రి పూట పడుకొనే ముందు పెదవులకు మెల్లగా మర్దన చేసి అధరాలు మృదువుగా ఉంటాయంటున్నారు నిపుణులు.

**చర్మం పొడిబారితే..!** చర్మం పొడిబారి నిర్జీవంగా మారినప్పుడు చక్కెరను ఉపయోగించి తిరిగి దాన్ని సాధారం తీసుకురావచ్చుట. దీనికోసం కొద్దిగా చక్కెర తీసుకుని అందులో మీకు నచ్చిన ఎసెన్షియ కొన్ని చుక్కలు వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని కాసేపు మరి మర్దన చేసుకోవాలి. తర్వాత చల్లని నీటితో ముఖం శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడు చర్మం మళ్లీ కొత్త కళను సంతరించుకుంటుందంటున్నారు నిపుణులు. □

## ఈ వాసనకు పరారవుతాయి !



సాధారణంగా ప్రతి ఇంట దోమల బెడద ఉండేదే. అలాగని వాటిని అలానే వదిలేస్తే అనారోగ్యాల ముప్పు తప్పదు. రసాయనాలతో కూడిన రిపెల్లెంట్లు, కైల్స్ వాడితే మరెన్నో ఇబ్బందులు. బదులుగా ఈ సహజ అభ్యాసాన్ని ఉపయోగించి తరిమేయండి. మొక్కలు పెంచండి... ఇంటి చుట్టూ మొక్కల్ని పెంచితే దోమలు ఎక్కువగా వచ్చేవని కొందరు భయపడతారు. కానీ తులసి, లావెండర్, నిమ్మగడ్డి, లెమన్గ్రైమ్, అజిరేటమ్, క్యాట్నిప్, బంతి వంటి మొక్కల్ని నాటితే... వాటిని తరిమేయొచ్చు. ముఖ్యంగా నిమ్మగడ్డిలోని సిట్రనెల్లాల్ అనే రసాయనం దోమల సంతతి పెరగకుండా అడ్డుకుంటుంది. బంతిపూల వాసన... ఈగలు, దోమల్ని రానీయదు. తులసి నుంచి విడుదలయ్యే ఒలియో రెజిన్స్‌కి క్రిమికిట కాలను నియంత్రించే శక్తి ఉంటుందట. ఘాటు నూనెలతో... వేపనూనె, లవంగ నూనెల్లో ఏదైనా ఒకటి కొద్దిగా నీళ్లలో కలిపి కిటికీలు, తలుపు డోర్ల దగ్గర స్ప్రే చేయండి. అలానే రసం తీసిన నిమ్మ చెక్కలో ఆవనూనెతో దీపం పెట్టినా మీ సమస్య దూరమవుతుంది. కర్టెన్లూ, దీపాలు... కాంతిమంతమైన దీపాలకి బదులు కాస్త డిమ్ ఉండేవి నిద్రపోయే ముందు వేస్తే దోమల్ని అడ్డుకోవచ్చు. అలానే కర్టెన్లను శుభ్రం చేయాలి. దోమ తెరలు వేసుకోవడమూ తప్పనిసరి. □

## అమ్మాయిలూ పోటీపడండి..

**ఆడపిల్లకు జీవితంలో అడుగడుగునా సవాళ్లు ఎదురవుతూనే ఉంటాయి. వాటిని దాటాలంటే ఏ పనైనా చేయగల సామర్థ్యం పెంచుకోవాలి. శారీరకంగా, మానసికంగా స్థైర్యంగా ఉండాలి. అప్పుడే జీవితంలో ముందుకు వెళ్లగలుగుతారు.**



**'చదువుకుంటున్నా కదా!** నాకే పని చెప్పకు అమ్మ' అనే అమ్మాయిలు చాలామందే. 'చిన్నపిల్లవి... నీకెందుకి కష్టం. నేను చేసి పెడతానులే' అని గారాబం చేసే తల్లులు, సంపాదన, ఆస్తులు మాకేంటిలే అనుకునే మహిళలూ...

అందరూ జీవన నైపుణ్యాలు నేర్చుకోవడం తప్పనిసరి. ఎవరి కోసమో కాదు... మీకోసం మీరు అలవరచుకోండి. ఒకవేళ గతంలో మీకేవైనా అభిరుచులు ఉండి ఉంటే.. వాటికోసం ఇప్పుడు ప్రయత్నించండి. ఇవి మీకు ఆత్మసంతృప్తిని ఇవ్వడమే కాదు... ఆపత్కాలంలో అండగానూ ఉంటాయి.

**ధైర్యం, ఆత్మవిశ్వాసం, చొరవ...** ఇవి ఎవరూ తెచ్చివ్వరు. వాటిని మనమే ఆభర మార్చుకోవాలి. ప్రత్యేక అప్డేట్ అవ్వాలి. నలుగురూ ఏమను అన్న విషయం పక్కన పెట్టి మీకెంత స్పష్టత ఉందో ఆలోచించుకోవాలి. అప్పుడే వేయగలరు. ఆత్మన్యూనతను దాటి మార్పుని అంగీకరించగలుగుతారు. మీకోసం నిలబడగలుగుతారు. ఇది వ్యక్తిగత జీవితానికే కాదు. కెరియర్‌కి ఉపయోగపడుతుంది. జీవన ప్రయాణంలో ప్రతి ఒక్కరికీ సవాళ్లు ఎదురవు తూనే ఉంటాయి. వాటిని చూసి ధైర్యం కోల్పోవద్దు. అలాగని ప్రతిసారీ ఎవరో ఒకరు మీకు తోడుగా ఉండి వాటిని పరిష్కరిస్తారనీ అనుకోవద్దు. దాన్ని సాల్వ్ చేయడానికి ఉన్న మార్గాల్ని ఆలోచించండి. ఆ తర్వాత మీ వాస్తవిక సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి. మీ బలహీనతల్ని అర్థం చేసుకోండి. అప్పుడే ఎలా ముందుకు వెళ్లాలోన తెలుస్తుంది. ఈ క్రమంలో పొరపాట్లు జరిగినా మరోసారి సమీక్షించుకుని ముందడుగు వేస్తే కచ్చితంగా విజయం మీదే. □

# తెర

## ప్రొడక్షన్ నెంబరు 7 లాంచ్



మాయ, మానగరం, మాన్స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్ వంటి వరుసగా ఆరు విజయవంతమైన చిత్రాల తర్వాత పొటెన్షియల్ స్టూడియోస్ తమ ప్రొడక్షన్ నెంబర్ 7ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఈ చిత్రంలో జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన లోక స్టార్ కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో నాన్ మహాన్ అల్లా ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్, కీలక పాత్రలు పోషించనున్నారు. నూతన దర్శకుడు ధీరవియం SN దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ లో ప్రవీణ్ భాస్కర్ శ్రీ కుమార్ దర్శకుడితో పాటు స్క్రీన్‌ప్లే సంభాషణలు రాశారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ అందించారు. అరల్ ఆర్. తంగం ఎడిటర్‌గా, మాయాపాండి ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఇనాజ్ ఫర్హాన్ మరియు షేర్ అలీ కాస్ట్యూమ్స్ అందిస్తున్నారు.

## 'రాజు వెడ్స్ రాంబాయి'ప్రతి సీన్ కొత్తగా



అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. బుధవారం సాయంత్రం ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోహీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ మేము షార్ట్ ఫిలింస్ చేసేప్పుడు కొత్త వాళ్లకు ఏదైనా సపోర్ట్ దొరికితే బాగుండేది అనిపించేది. ఇప్పుడా సపోర్ట్ ఈటీవీ వారి రూపంలో యంగ్ టాలెంట్ కు దక్కుతోంది. వంశీ నందిపాటి గారితో క మూవీ చేశాను. ఆయన చెబితే ఆ మూవీలో స్ట్రాంగ్ కంటెంట్ ఉన్నట్లే. హీరో అఖిల్ బాగా నటించాడు, తేజస్వినీ మన పొరుగు అమ్మాయి అనేంత సహజంగా ఉంది. . మీరంతా సినిమా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

## లవ్ సాంగ్ ఒడియమ్మ

మ్యూజిక్ డైరెక్టర్ జీవి ప్రకాష్ లాంచ్ చేసిన సుడిగాలి సుధీర్, దివ్యభారతి, మొగుళ్ళ



చంద్రశేఖర్, జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ జి.ఓ.ఎ.టి. నుంచి బ్యూటీఫుల్ లవ్ సాంగ్ ఒడియమ్మ జైశ్నవ్ ప్రొడక్షన్ , మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ గారి నిర్మాణంలో... క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా మూవీ బి.వీ.తి.గి . ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశకి చేరుకుంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

## నెల 21 న 'కలివి వనం'

'కలివి వనం' సినిమా చూసిన వారందరూ ఒక కొత్త అనుభూతికి లోనవుతారు.. సీనియర్ నటుడు రఘు బాబువీకెండ్స్ రాగానే ప్రకృతిని ఆస్వాదించడం కోసం మనం ఫారెస్ట్ కి గాని,



రిసార్ట్ కి గాని వెళ్తున్నాం.కానీ..మీరు ఈ వీకెండ్ లో మా "కలివి వనం" సినిమాకి వస్తే.. ఒక ఫారెస్ట్ ఎన్విరాన్మెంట్లో మీరు ఎటువంటి అనుభూతి పొందుతారో మా సినిమా చూస్తే అదే అనుభూతిని మీరు కచ్చితంగా పొందుతారు.వృక్షో రక్షతి రక్షి తః అన్నారు పెద్దలు. ఇలాంటి మంచి సందేశాన్నిస్తూ వనాలను సంరక్షి ంచుకోవాలనే నేపథ్యంతో పూర్తి తెలంగాణ పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరించిన అరుదైన సినిమా కలివి వనం. ఈ చిత్రంలో రఘుబాబు, సమ్మెట గాంధీ, విజయలక్ష్మి ్మ, బిత్తిరి సత్తి, బలగం సత్యనారాయణ, మహేంద్ర నాథ్, సతీష్ శ్రీ చరణ్, అశోక్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. హీరో యిన్ గా నాగదుర్గ పరిచయమవుతోంది. కలివి వనం సినిమాను ఏఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజ్ నరేంద్ర రచనా దర్శకత్వంలో మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు నిర్మించారు.అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ నెల21న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది ఈ కార్యక్రమంలో నటులు రఘుబాబు , బిత్తిరి సత్తి గారు, సమెట గాంధీ గారు, హీరోయిన్ నాగదుర్గ, అమృతం సీరియల్ డైరెక్టర్ హరిచరణ్ తదితరు ప్రముఖులు పాల్గొన్నారు.


## చిరంజీవి కెరీర్‌లో 'కొదమసింహం' స్పెషల్



కొదమసింహం" సినిమా నాకు, రామ్ చరణ్ కు ఫేవరేట్ మూవీ, ప్రేక్షకులు ఈ సినిమా రీ రిలీజ్ ను తప్పకుండా థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తారు మెగాస్టార్ చిరంజీవి.. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో సక్సెస్, జానర్ పరంగా చూస్తే ఒక ప్రత్యేకమైనదిగా "కొదమసింహం" సినిమాను చెప్పుకోవచ్చు. చిరంజీవి నటించిన ఒకే ఒక కౌబాయ్ సినిమా ఇది. 1990, ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించిన "కొదమసింహం" సినిమాను ఈ నెల 21వ తేదీన 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్ తో సరికొత్తగా రమా ఫిలింస్ అధినేత కైకాల నాగేశ్వర రావు రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ప్రెస్ ప్రీమియర్ షో, ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో స్పెషల్ వీడియో ద్వారా మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ కొదమసింహం సినిమాలో నా స్టిల్ చాలా పాపులర్. నాకు ఫేవరేట్ ఫోటో అది. నాకు నచ్చిందని ప్రొడ్యూసర్స్ ఆ స్టిల్ ను ఫ్రేమ్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. మా ఇంట్లో ఇప్పటికీ ఈ ఫోటో ఉంది. నాకు కౌబాయ్ మూవీస్ అంటే ఇష్టం.

## రిలీజ్ కు రెడీ అవుతున్న 'అన్నగారు వస్తారు'

డిసెంబర్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న స్టార్ హీరో కార్తి, స్టూడియో గ్రీన్ కాంబో క్రేజీ మూవీ "అన్నగారు వస్తారు"..



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "వా వాతియార్" తెలుగు ప్రేక్షకుల ముందుకు "అన్నగారు వస్తారు" టైటిల్ తో రాబోతోంది. ఈ సినిమాను డిసెంబర్ లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. "అన్నగారు వస్తారు" చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా హీరో కార్తి నటిస్తున్న "అన్నగారు వస్తారు" సినిమా పాన్ ఇండియా స్థాయిలో మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. కార్తి కెరీర్ లో "అన్నగారు వస్తారు" మరో బ్లాక్ బస్టర్ మూవీ అవుతుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## నిబంధనలు పాటించండి.. కుటుంబాలను కాపాడుకోండి.. డిఎస్పి రాఘవులు



చీపురుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త..

జీవనోపాధి కొరకు నిత్యం రోడ్లమీద ఆటోలను నడుపుతూ జీవిస్తున్న ప్రతి ఒక్క ఆటో డ్రైవరు విధిగా నిబంధనలను పాటించి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు కోరారు. గురువారం నాడు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. డిఎస్పి మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావడం వలన ప్రాణాలు కోల్పోతే ఆయా కుటుంబాలు రోడ్డున పడతాయని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మద్యపానం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, రికార్డులు లేకుండా వాహనాలు నడపడం వంటివి చట్టరీత్యా నేర పరిధిలోకి వస్తాయి అన్నారు. ఆటోలలో పెద్దపెద్ద సౌండ్లతో ఎటువంటి అనుమతులు లేకుండా పాటల బాక్సులను ఏర్పాటు చేయకూడదన్నారు. నిబంధనను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా నిత్యం ప్రయాణాలు సాగించే ఆటో డ్రైవర్లు అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న పలు రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మారక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని, అక్రమ రవాణాలకు పాల్పడకూడదని కోరారు. సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుని సైబర్ నేరాల్లో ఇరుక్కోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు పోలీస్ సిబ్బంది పలువురు ఆటో డ్రైవర్లు యజమానులు పాల్గొన్నారు.

## ఏకగ్రతతో విద్యను అభ్యసించాలి.. ఎంపీడీవో సురేష్



చీపురుపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త

ప్రతి ఒక్క విద్యార్థి ఏకగ్రతతో విద్యను అభ్యసించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించగలరని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా చీపురుపల్లి శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదివిన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ఏకగ్రతతో చదివి భవిష్యత్తులో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బూసి నాయుడు, లైబ్రేరియన్ ఎం ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పాఠాలతో పాటు గ్రంథాలయంలో గల పుస్తకాలను చదువుకోవడం వలన భవిష్యత్తులో పోటీ పరీక్షలను సులువుగా ఎదుర్కో గలరన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుక



బాడంగి, నవంబర్ 20 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధీనంలో బాడంగి గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు,బాడంగి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ముఖ్య సభ్యులైన వై రవి బాబు ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు మరియు విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులైన రౌతు రామూర్తి నాయుడు, బాడంగి గ్రామ పంచాయతీ సర్పంచ్ కండి రమేష్,బాడంగి మండల అభివృధి అధికారి రామకృష్ణ, మండల విద్యాశాఖాధికారి రాజేశ్వరి, బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ, బాడంగి జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి విజయ కుమారి ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు ముందుగా సరస్వతి మాత చిత్ర పటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన ఘావించి ప్రార్థించడం జరిగింది. ముఖ్య అతిథి గా హాజరైన గ్రంథాలయ పరిషత్ సభ్యులు రౌతు రామ్మూర్తి గ్రంథాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రంథాలయ పరిషత్ సమావేశంలో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం

రామభద్రపురం, నవంబర్ 20 ప్రభాతవార్త



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా స్థానిక మండల విద్యాశాఖాధికారి అయిన ఏ.తిరుమల ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి మంచి పుస్తకాలు చదివి విజ్ఞాన వంతులు కావాలని, క్షరం కానిది అక్షరం అనియు,చిరిగిన చొక్కా అయినా తోడుక్కో-మంచి పుస్తకం కొనుక్కో! అని పిలుపు నిచ్చారు. మరియు స్థానిక చింతల వీధి మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రత్నాకర్ మాస్టారు, స్థానికపూడి వీధి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాసరావు గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ప్రతీ రోజు దేవుణ్ని సందర్శించి నట్టే గ్రంథాలయాన్ని సందర్శించాలని తెలియచేయడం జరిగింది. తదుపరి నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు అతిథులచే లైబ్రేరియన్ బి. సత్యవాణి బహుమతి ప్రధానం చేయించి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో ఘనంగా జరిగింది.

## జనసేన 'నెల్లిమర్ల' అధ్యక్షుడుగా నాని : ఉపాధ్యక్షుడుగా ఎం.ఎం నాయుడు



నెల్లిమర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త

జనసేన పార్టీ నెల్లిమర్ల నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడిగా ఆ పార్టీ నెల్లిమర్లకు చెందిన నాయకుడు రవ్వా నాని నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన ఎం. ఎం. నాయుడు, జనసేన యువత అధ్యక్షుడిగా నెల్లిమర్లకు చెందిన అప్పికొండ రవికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎంఎల్ఏ లోకం నాగ మాధవి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే నాగ మాధవి, పార్టీ నియోజకవర్గ నాయకుడు లోకం ప్రసాద్ పదవులు ఇవ్వడం ఆనంద కరమని అన్నారు. పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, నగర పంచాయతీలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని నాని, ఎం ఎం నాయుడు, రవికుమార్ పేర్కొన్నారు.

## అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నెల్లిమర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని మెప్మాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన విద్యావంతులైన మహిళలు విజయవంతం చేయాలని నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని సూచించారు. స్థానిక బైరెడ్డి సూర్య నారాయణ కళ్యాణ మండపంలో మెప్మా సీఎం ఎం గేదెల రాము ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమానికి బోధకులకు మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్ పర్సన్ సరోజిని మాట్లాడుతూ స్వయం సహాయక మహిళలు అందరూ శత శాతం అక్షరాస్యులు కావాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా తరగతులు నిర్వహించి నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిని డైరెక్టర్, జనసేన పార్టీ నగర పంచాయతీ ఉపాధ్యక్షుడు యం యం నాయుడు, కమిషనర్ టి జె రామ్,మెప్మా సీఎంఎం గేదెల రాము, ఆర్ పి లు, టిఎల్ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : జనసేన నాయకుడు జనా ప్రసాద్

నెల్లిమర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త



గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జనసేన పార్టీ నాయకుడు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనాప్రసాద్ అన్నారు. నెల్లిమర్లలోని శాఖా గ్రంథాలయంలో గురువారం జరిగిన 58వ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతులు ను పంపిణీ చేశారు. ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలతో పాటు పోటీ పరీక్షల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాల ని, పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథ్, రిటైర్డ్ ఆర్ ఎస్ ఐ బోర్ల నారాయణరావు, మత్స్యకార గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రంథాలయ నిర్వాహకుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి : వైసిపి ఎస్సీ సెల్ నేత రేగాన

నెల్లిమర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతి రేకించాలని వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాస రావు అన్నారు. వైసీపీ అధిష్ఠానం, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు ఆదేశాల మేరకు నెల్లిమర్ల మండలం సీతారామునిపేట గ్రామంలో గురువారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ కార్యక్రమం జరిగింది. రేగాన శ్రీనివాసరావు గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు.వైసిపి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రేగాన ఉదయ ప్రసన్నకుమార్, పార్టీ కార్యకర్తలు చిరంజీవి, రాము, వర్మ, సత్యం, పండు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర పంటల సాగుతో మేలైన లాభాలు



గరివిడి నవంబర్,20 ప్రభాతవార్త

జీడీ మామిడి పంటల్లో అంతర పంటలు సాగు తో మేలైన లాభాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్ర ఉద్యాన శాస్త్ర వేత్త డాక్టర్ ఎస్.శ్రీనివాసరాజు అన్నారు.ప్రధానంగా జీడీ మామిడి పంటల్లో అంతర పంటగా ఆనాస సాగుతో అధిక ఆదాయం సమకూరుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అంతర పంటల పై దృష్టి సారించాలని కోరారు. మండలం లోని ఎం.దుగ్గివలస లో చీపురుపల్లి ఉద్యాన అధికారి ఎం.అనూష ఆధ్వర్యంలో జీడీ మామిడి పంటలపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అనూష, శ్రీనివాసరాజు లు జీడీ మామిడి పంట యాజమాన్యం ,ఎరువులు వినియోగం,సస్య రక్షణ చర్యలు రైతులు చేపట్టాల్సిన అంశాలను వివరించారు. రైతుల సందేహాలను వారు నివృత్తి చేశారు.అలాగే ఉద్యాన వాన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు రమణమ్మ ,రైతులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి 10, 000 జరిమానా : ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు

రామభద్రపురం,నవంబర్,20 ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో పోలీస్ వారు వాహన తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో పట్టుబడ్డాడు. ఇతని పేరు అయ్యల సోమయాజుల అజయ్ కుమార్ ఎస్.ం మల్లేశ్వరరావు, 20 సం., గాడివీధి సాలూరు టౌన్ ఈ వ్యక్తికి సాలూరు కోర్టులో 10000 జరిమాన విధించారు. జెఎఫ్‌సిఎం మేజిస్ట్రేట్ హర్షవర్ధన్.

## లైబ్రరీలో స్టూడెంట్స్‌కు బహుమతులు ప్రధానం : రాధ



సాలూరు నవంబర్ 20 ప్రభాతవార్త

58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు లైబ్రరీయన్ రాధ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.అలాగే ఈ వారం రోజులు పలు పాఠశాల విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా గురువారం పట్టణ వేద సమాజం దగ్గర ఉన్న శాఖ గ్రంధాలయంలో ఆమె ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఎంఈఓ అప్పలనాయుడు,హెచ్ఎం టి.నాగేశ్వరరావు, రిటైర్డ్ టీచర్ అప్పారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారి చేతుల మీదుగా కబడ్డీ,డ్రాయింగ్,దేశభక్తి గేయాలు ఇంకా పద్యాలు పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతు విద్యార్థులకు లైబ్రరీ యొక్క ఆవశ్యకత అలాగే విజ్ఞానం ఎలా పెంపొందించాలో అనేక విషయాలపై అవగాహన కల్పించారు.స్కూల్ టీచర్స్,లైబ్రరీ పాఠక శ్రోతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలిపాడ్యమి పర్వదినం

గరుగుబిల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:



శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీ కోదండ రామ స్వామి దేవాలయములు పోలిపాడ్యమి పర్వదినం సందర్భంగా పవిత్ర నాగావళి నదిలో పడవలు (దీపములు) వదులుటకు వీలుగా నాగావళి నదీ తీర ప్రాంతం మరియు గుడి ప్రాంగణం నందు ప్రతీ సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయడం జరిగినది.

## ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలి : మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్

గరుగుబిల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:

ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదే విధముగా ప్లాస్టిక్ విని యోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి, ప్రత్యామ్నా య మార్గాలను అనుసరించాలని మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ మరి యు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రమైన గ్రామంపై మూడు రోజులు పాటు గ్రామపంచాయతీ సర్పంచ్లు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రారంభ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ మాట్లాడారు. పచ్చద నం మరియు పరిశుభ్రమైన గ్రామా లుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సర్పంచ్లు కలిశెట్టి ఇందుమతి, బోను చంద్రినాయుడు, ముడిలి దుర్గాప్రసాద్, బొత్స అప్పడు, గ్రామపంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు, తిరుపతి భాస్కర రావు, సూరు శ్రీనివాసరావు, మరిశర్ల భార్గవ్ రామ్, నీరస రవికుమార్, బొంతల వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం : జిల్లా పంచాయతీ అధికారి తమర కొండలరావు

గరుగుబిల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా పంచా యతీ అధికారి తమర్భ కొండలరావు వెల్లడించారు. మండల పరిధిలోని గొట్టి వలస గ్రామ పంచాయతీలో బుధవారం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావు గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ రామ్‌తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు గ్రామంలోని ఆయా వీధులలో పర్య టించి పరిసరాలను పరిశీలించడం తోపాటు పారిశుద్ధ్యం మెరుగుకు సంబం ధించి తగు సూచ నలు సలహాలను అందజేశారు. అదే విధంగా గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు పరిశీలన చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచు కుంటూ మిగిలిన వారికి స్ఫూర్తిగా ఉండాలని కోరారు. పక్కా కాలు వల్లో కూడికలు తొలగించిన అనం తరం దోమల నివారణకు బ్లీచింగ్, ఫినాయిలు వేయించడం జరుగు తుందన్నారు. రక్షిత మంచి నీటి పథకాలు, మంచినీటి బోరు బావుల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరుగుతుందన్నారు. ఈపరిశీలనలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మరిశర్ల భార్గవ్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 గర్ల్స్ వాలీబాల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన అరసాడ విద్యార్థిని సబ్బన కావ్య

బలిజిపేట నవంబర్ 20 ప్రభాత వార్త



బలిజిపేట మండలం అరసాడ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థిని షబాన కావ్య అండర్ గర్ల్స్ వాలీబాల్ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి ఈశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు బాలకృష్ణ లు విలేకరుల సమావేశంలో తెలిపారు మా పాఠశాల అందు విద్యార్థులకు కృషి పట్టుదల ఎంత ఉందని తెలిపారు అదేవిధంగా పి.వినేత జాతీయస్థాయి ఎంపిక వాలీబాల్ లో చెస్ చదరంగం క్రీడల్లో మా విద్యార్థులు ఎంపిక పై మాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు అదేవిధంగా విద్యార్థులు పట్టుదల కృషి ఉంటే ఎటువంటి దానినిన సాధించవచ్చు అని కొనియాడారు మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు చాలా అవకాశాలున్నాయి అవకాశాలని సద్విని చేసుకోవాలని కోరుకుంటున్నారు.

## ఆర్మీ జవాన్ కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

మెరకముడిదాం, నవంబర్ 20, ప్రభాతవార్త



మండలంలో గొల్లల వలస గ్రామానికి చెందిన అడ్డూరు దుర్గారావు అస్సాంలో ఆర్మీ జవాన్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాద వసత్తు మరణించడం జరిగింది. ఈయన గత ఏడాది అగ్ని వీర్ గా ఎంపికయ్యాడు. ఆయన స్వగ్రామమైన గొల్లల వలసలో గురువారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అతని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలము కున్నాయి. ఈ అంత్యక్రియల్లో చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, ఇన్చార్జ్ ఆర్డిఓ ప్రమీలా గాంధీ, మండల రెవెన్యూ తహసీల్దార్ ఆకుల సులోచన రాణి, బుధ రాయవలస స్టేషన్ ఎస్ఐ జె. లోకేష్ కుమార్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్మల్లిక్ నాయుడు, తాడ్డి సన్యాసిరాయుడు, కోట్ల మోతిలాల్ నాయుడు, చల్ల శ్రీరామ్ అధికారులు,నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిందాల్ రైతులకు ఎదురు దెబ్బ.. హైకోర్టు తీర్పు..

శృంగవరపుకోట,నవంబర్20,ప్రభాతవార్త..

జిందాల్ రైతులకు హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది.గత 18ఏళ్ల క్రితం మండలంలోని బొడ్డవరలో పరిశ్రమ ఏర్పాటుకు జిందాల్ సంస్థ రైతుల నుంచి భూములు తీసుకున్నారు.కొన్ని అనివార్య కారణాల వలన పరిశ్రమ ఏర్పాటు జరగలేదు.దీంతో గత ఐదు నెలలుగా సమస్యలు పరిష్కరించాలని రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతునే ఉన్నారు.అదేవిధంగా హైకోర్టులో కొంతమంది రైతులు జిందాల్ సంస్థపై పిటిషన్ దాఖలు చేశారు. గురువారం హైకోర్టులో జరిగిన విచారణ నిమిత్తం పరిశ్రమ ఏర్పాటుకు భూముల ఇచ్చిన రైతులకు జిందాల్ సంస్థ గతంలో నష్టం పరిహారం చెల్లించిందని ఇకపై వారికి నష్ట పరిహారం చెల్లించవలసిన అవసరం లేదని న్యాయ మూర్తి ఇచ్చిన తీర్పులో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

గజపతినగరం, నవంబర్ 20 ( ప్రభాతవార్త)



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక తాసిల్దార్ బి. రత్నకుమార్ అన్నారు. గురువారం స్థానిక రైతు సేవా కేంద్రంలో తాసిల్దార్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు పై మిల్లర్లు, వెలుగు, పిఎసిఎస్ సిబ్బంది కి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.ఏ, డీఈవోలు చేపట్టవలసిన ప్రొక్యూర్మెంట్ బాధ్యతలను వివరించారు.మిల్లర్లు రైతు సేవా కేంద్రాల ఇండెంట్లు ప్రకారం తక్షణమే గోనె సంచులను సరఫరా చేయాలని ఆదేశించారు. పిఎసిఎస్, వెలుగు సిబ్బంది రైతు సేవా కేంద్రాలకు అవసరమైన నాణ్యత విశ్లేషణ పరికరాలు, కాటాలు సరఫరా చేసి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, సి. ఎస్.డి.టి, పిఎసిఎస్, వెలుగు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, మిల్లర్లు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## మీడియా ప్రతినిధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

సమాజానికి నిరంతరం సేవ చేస్తున్న మీడియా ప్రతినిధుల ఆరోగ్య సంరక్షణ ముఖ్యమని, వారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి సహకారంతో జిల్లా ఆసుపత్రిలో మీడియా ప్రతినిధుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో మెడికల్, సర్జికల్, ఆర్థో, కంటి, డెంటల్, ఈఎన్టి, స్కిన్ చెకప్ తో పాటు ఈసీజీ, అల్ట్రా సౌండ్, ఎక్స్ రే, సీటీ స్కాన్ వంటివి ఉచితంగా చేస్తారని అన్నారు. నిరంతరం ఒత్తిడితో, క్షేత్ర స్థాయిలో పనిచేసే మీడియా ప్రతినిధులందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు అందించే దిశగా ఈ శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన విలేకరులు, ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్లు మరియు ఇతర ప్రతినిధులు అందరూ ఈ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయించి, వైద్య నిపుణులతో సలహాలు, సూచనలు పొందాలని, అవసరమైతే ఉచితంగా మందులను తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి జి.నాగభూషణ రావు, డా. టి.జగన్మోహన రావు, ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ఫ్రీగా సాలూరు మున్సిపాల్టీ : కమీషనర్ రత్నకుమార్

సాలూరు నవంబర్ 20 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపాల్టీని ప్లాస్టిక్ రహితంగా మున్సిపల్ కమిషనర్ టిటి రత్నకుమార్ ప్రకటించారు. గురువారం ఉదయం స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ నియమించిన నాలెడ్జి పార్ట్నర్ ఆలిండియా ఇనిస్ట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థల సంయుక్తంగా ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు నేటి నుండి ఆఫీస్ లో ఎటువంటి ప్లాస్టిక్ వినియోగించడం నిషేధమని క్లారిటీ ఇచ్చారు.అలాగే టౌన్ లో ప్లాస్టిక్ అమ్మకం,వినియోగం నిషేధం అమల్లో ఉంటుంది కాబట్టి అందరూ సహకరించాలని కోరారు. అంతేకాకుండా జరగబోవు కౌన్సిల్ మీటింగ్ లో ప్లాస్టిక్ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు ఇంకా వినియోగం వల్ల జరిగిన అనర్థాలను చర్చించి పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మేనేజర్ శివప్రసాద్, మున్సిపల్ శానిటేషన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలతో గ్రామాల అభివృద్ధి



దత్తరాజేరు నవంబర్ 21 ప్రభాతవార్త

గ్రామాల డ్వాక్రామహిళా సంఘాలు తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీవో కిషోర్ కుమార్ అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో రెండో రోజు దీం 5 పచ్చదనం మరియు పరిశుభ్రమైన గ్రామంపై. మహిళా సంఘాలకు వివోలకు విద్యా వాలంటీలకుశిక్షణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలలో చదువు రాని సభ్యులను విద్యా వాలంటీర్లు వారిని అక్షరాస్యులుగా తయారుచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం లక్ష్యం అన్నారు శిక్షణ తరగతులు చెప్పిన ఆచరించి గ్రామాల అభివృద్ధి కి ప్రతి ఒక్క సహకారం అందించాలన్నారు. ఇంటి ముందు చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. ట్రైనింగ్ శిక్షకులు శివరామకృష్ణ మహేష్ ఏ పిఎం రమణ పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులు.. 6 మద్యం సీసాలతో ఒకని పట్టివేత



గజపతినగరం, నవంబర్ 20 (ప్రభాతవార్త)

స్థానిక ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో గల మెంటాడ మండలం లోనీ వివిద గ్రామాలలో సీఐ జె. జనార్ధనారావు ఆధ్వర్యంలో గురు వారం ఎక్సైజ్ సిబ్బంది విస్తృత ధాడులు నిర్వహించారు. అమరా యవలస గ్రామంలో 6 మద్యం సీసాలతో ఎన్. అప్పలస్వామి అను వ్యక్తి పట్టుబడినట్లు సి.ఐ.జనార్ధన్ రావు తెలిపారు .అప్పలస్వామి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి. శాంతిలక్ష్మి , హెడ్ కానిస్టేబుల్ ఎం.డి.జె. భాషా, రాజు, కానిస్టేబుల్ అప్పారావు పాల్గొన్నట్లు తెలిపారు. గత ఏడాది అక్టోబర్ నెల నుండి ఇప్పటి వరకు తమ సర్కిల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 159 మంది బెల్టు షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేసి, 285.58 లీటర్ల మద్యం, 6.5 లీటర్ల బీరు స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.


## ప్లాస్టిక్ ను దశలవారీగా నిర్మూలించాలి :ప్రధాన పాత్ర వివోలు, ఎస్ హెచ్ జి మెంబర్లదే



మక్కువ నవంబర్ 20 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పచ్చదనం మరియు పరిశుభ్రమైన గ్రామము పై వెలుగు వివోలు, ఎస్ హెచ్ జి మెంబర్ల కు శిక్షణా కార్యక్రమం ఎంపీడీఓ ఎన్.అర్జునబి రావు ఆధ్వర్యంలో మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరిగినది..ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రముగా ఉంచడములో వివోలు, ఎస్ హెచ్ జి మెంబర్లు కీలక పాత్ర పోషించాలని, ఆయా వెలుగు సంఘాల ద్వారా ప్రజలను చైతన్యం చేయాలని, ప్లాస్టిక్ ను దశలవారీగా వాడకుండా చేయాలనీ ఆదేశించారు. రెండు రకాల చెత్తబుట్టలని ప్రతీ ఇంట్లో వాడాల ని సూచించారు .ఈ కార్యక్రమం లో ఏ. పి. ఎం జయకుమార్, డిప్యూటీ. ఎంపీడీఓ సూర్యనారాయణ, వెలుగు సీసీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు కంపోస్ట్ పిట్‌లు ఏర్పాటు చేసుకోవాలి



వేపాడ ,నవంబరు 20, ప్రభాతవార్త

రైతులంతా వారి కల్లాల వద్ద పశువుల వ్యర్థాలను నిల్వ చేసుకోవడానికి కంపోస్ట్ పిట్ ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ కోరారు. గురువారం వేపాడ గ్రామంలో కంపోస్టు పిట్ లు ఏర్పాటు , హార్టీ కల్చరల్ ప్లాంటేషన్ చేయడానికి సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీవో ఎస్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రైతులు కంపోస్టు పిట్ ఏర్పాటు చేసుకుంటే 600 రూపాయలు ప్రభుత్వం నుండి వస్తుందని, పలు రకాల పండ్ల మొక్కలు వేసుకుంటే శత శాతం రాయితీ వర్తిస్తుందని సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

గజపతినగరం ,నవంబర్ 20 (ప్రభాతవార్త)

ఈ నెల 21వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 132 కెవి గర్భం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు,నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా గజపతినగరం, జిన్నాం సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు బొబ్బిలి ఆపరేషన్ డివిజన్ కార్య నిర్వాహక ఇంజనీర్ బి.రఘు గురువారం తెలిపారు. గంగచోళపెంట, పత్రువాడ,కొత్త బగ్గాము, పాత బగ్గాము, బంగారమ్మపేట, భూదేవిపేట,దావాలపేట, బూడిపేట,కొనిస,మెంటాడ, మత్రివలస, సాలిపేట, చిట్టయ్య వలస, మధుపడ, మరుపల్లి, తమ్మారాయుడిపేట, గుడివాడ, ఎన్.జీ.ఆర్. పురం, కొత్త శ్రీరంగరాజ పురం, పాత శ్రీరంగరాజపురం, లింగాలవలస, జిన్నాం, లోగిస, కెంగువ, మల్లు నాయుడు పేట, రంగు పురం, రామన్నపేట, ఎం.వెంకటాపురం, గజపతినగరం, పురిటిపెంట, సీతారాం పురం, పిడిసిల, వేమలి, ముద్దురు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

## ప్లాస్టిక్‌ని నిషేధించాలి..



కురుపాం,నవంబర్20 ప్రభాతవార్త

ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీడీఓ జె.ఉమా మహేశ్వరి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద వెలుగు వివోఏలకు, మహిళా సంఘాల సభ్యులకు పచ్చదనం పరిశుభ్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ ఇచ్చారు.ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసు కుంటుందనిన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించకపోతే భవిష్యత్ తరాలకు ప్రమాదం తప్పదని న్నారు. అందువల్ల ప్రతి గ్రామం, ప్రతి ఇంటిలో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి వెలుగు సంఘాల మహిళలు కృషి చేయాలన్నారు

## నాగావళి నదిలో వ్యక్తి గల్లంతు

కురుపాం,నవంబర్ 20, ప్రభాతవార్త



కురుపాం మండలం బియ్యల వలస గ్రామానికి చెందిన ముండంగి అన్నపు రాయుడు(65 ) గురువారం గల్లంతైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే అన్నపు రాయుడు పార్వతీపురం పశువుల సంతకు వెళ్లి పశువులు కొనుగోలు చేసి స్వగ్రామానికి తిరుగు ప్రయాణంఅయ్యాడు. కల్లికోట దళాయిపేట మధ్యగా ప్రవహించే నాగావళి నదిని దాటుతుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయి అదృశ్యమైనట్లు బంధువులు తెలిపారు. కుటుంబ సభ్యులు వెంటనే కొమరాడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై నీలకంఠం సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు ప్రారంభించారు. నాగావళి నది తీరం వెంట అన్వేషణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.



## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త:
పాతపట్నం శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత గ్రంథాలయాధికారి కాళ్ల రాజు, గ్రంథాలయాధికారిణి డి.సాయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ జి.వేణు గోపాల్, ఎస్ఐ మధుసూదన్ రావు, మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఛత్రపతి, మహేంద్ర కళాశాల అధినేత శాసనపురి మధుబాబు, ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వైకుంఠరావు, పారిశెల్లి రామరాజు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో జరిపిన డ్రాయింగ్, వ్యాసరచన, డిబేట్, పాటలు మరియు కవితల పోటీలలో గెలుపొందిన వారికి అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయకులు గుడియా సోమేశ్వరరావు, ఉపాధ్యాయులు ఇప్పిలి మురళీకృష్ణ, పెద్దింటి ఆనందరావు, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



కంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త:
కంచిలి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాలకు వైద్య ఖర్చుల కోసం మొత్తం రూ.5,00,418లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అశోక్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు గురువారం అందజేశారు. జలంత్రకోట ఉమ్మిడి బోడమ్మకు రూ.1,11,300లు, జాడుపూడి - బోరిశెట్టి జగన్నాయకులుకు రూ.35,000లు, విజయమోహన్ కుమార్ రూ.33,501లు, అంపురం - బడియా చంద్రయ్యకు రూ.96,326లు, కొక్కిలిపుట్టుగ - భగవాన్ బిసాయికు రూ.1,15,275లు, బొగాబెణి- గుడియా బృందావతిలకు రూ.76,916లు చొప్పున అందజేశారు. అలాగే బొగాబెణి పంచాయతీ జెన్నాఘాయి గ్రామంలో ఇటీవల గుడియా బృందవతి అనే మహిళకు కరెంటు షాక్ తగలడం వల్ల ఎమ్మెల్యే బెందాళం అశోక్ చేతులు మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ రూ.77,985లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, గుమ్మడి వెంకటరావు, కొల్లి తుంబనాథం, పండి ప్రసాద్, గణప కామరాజు పాల్గొన్నారు.

## చిన్నారులకు మాతృమూర్తి యువజన సేవాసంఘం ఆర్థిక సహాయం



కవిటి, నవంబర్ 20 ప్రభాతవార్త
కవిటి మండలం బి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన చరణ్, అనన్యలు పసి వయస్సులోనే తల్లితండ్రులను కోల్పోయారు. విధి ఆడిన వింత నాటకంలో కిడ్నీ మహమ్మారి తల్లిదండ్రులిద్దరినీ కబళించింది. తినడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసు కున్న కుసుంపురం కేంద్రంగా పనిచేస్తున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం ఈ సమయంలో మన సాయం ఆ చిన్నారులకు అవసరం అని గుర్తించి తక్షణ సహాయం రూ.8000లు అందజేసింది. చిన్నారులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సురేష్, భాస్కర్, సర్వేశ్, ఆశిష్,గ్రామసర్పంచ్ ప్రకాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి సన్నిధిలో అన్నదానం



కోటబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త:
స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి సన్నిధిలో గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోజన సమయంలో దర్శించుకున్న సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ కోరాడ చిన్నగోవింద, సభ్యులు బొమ్మాళి ప్రసాద్‌పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

వీరఘట్టం, నవంబర్ 20 ప్రభాతవార్త :
వీరఘట్టం మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణుమూర్తి గురువారం విలేకరులకు తెలిపారు. వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ నందు ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ యార్డ్ నిర్వహణ వలన సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫీడర్స్‌కి విద్యుత్తును నిలుపుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇందులో 11 కేవీ వీరఘట్టం, 11 కేవీ బీటీవాడ, 11 కేవీ ఎస్.నర్సిపురం, 11 కేవీ కడకెళ్ళ ఫీడర్ పరిధిలో ఉన్నటు వంటి అన్ని గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున వీరఘట్టం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఈ విషయంలో విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## జనావాసాల మధ్య సెల్‌టవర్ ఏర్పాటు చేయవద్దు

-ఆందోళన వ్యక్తం చేసిన జే.ఆర్ వాసులు



రణస్థలం, నవంబర్ 20 ప్రభాతవార్త
ప్రజారోగ్యాన్ని దెబ్బ తీసే సెల్ టవర్‌ను జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని మండల కేంద్రం జే ఆర్ కాలనీ వాసులు గురువారం ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని 6వ వార్డుకు అనుకొని డబ్ల్యూఎంజి చర్చ్‌కు చెందిన స్థలంలో ఎయిర్ టెల్ సెల్ టవర్ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులపై కాలనీకి చెందిన మహిళలు, యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తే తద్వారా ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అందువలన జనావాసాల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేయడం మానుకోవాలని వారు కోరారు. సెల్ టవర్ ఏర్పాటు పనులు నిలుపుదల చేయకపోతే తీవ్రంగా వ్యతిరేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. సెల్ టవర్ ఏర్పాటు నిర్మాణ పనులను నిలుపుదల చేసేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.

## 15 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్



వీరఘట్టం, నవంబర్ 20 ప్రభాతవార్త
మండల కేంద్రం వీరఘట్టంలోని రెల్లి వీధి సమీపంలో గురువారం 15 లీటర్ల నాటు సారాతో వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై జి.కళాధర్ విలేకరులకు తెలిపారు. నాటు సారాను ఎవరైనా తయారు చేసిన, విక్రయించిన తమకు సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు. నాటు సారాను ఎవరైనా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే తమ సిబ్బందితో దాడులను ముమ్మరం చేశామని ఆయన అన్నారు.



## ఎగువ దార్లలో 600 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

సీతంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త
అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు గురువారం ఎగువ దార్లలో నాటు సారా తయారీకి అవసరమైన 600 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం చేయడం జరిగిందని సీతంపేట ఎస్సై వై.అమ్మన్నారావు తెలిపారు. కొండ శిఖర ప్రాంతంలో నాటు సారా తయారీ జరుగుతుందని, తయారీకి అవసరమైన పది ప్లాస్టిక్ డ్రమ్ములను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. నాటు సారా తయారీ అమ్మిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## యాంత్రీకరణ పద్ధతి ద్వారా మొక్కజొన్న సాగు



సరుబుజ్జిలి, నవంబర్ 20 ప్రభాతవార్త
సరుబుజ్జిలి మండలం వివిధ గ్రామాల్లో రబీ పంటలో అధిక రాబడి కలిగిన మొక్కజొన్న సాగు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కల్పించిన అవగాహన వల్ల పలువురు రైతులు డబల్ వీల్ మార్కర్ ఉపయోగించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధిస్తున్నారు. డబల్ వీల్ మార్కర్ ఉపయోగించడం వల్ల రైతుకు మొక్క ఖర్చు మిగలడంతో పాటు త్వరితగతిన సమయం కూడా ఆదా అవుతుంది. 10 రోజులు ముందుగానే పంట చేతికి అందుతుంది. దీనివల్ల రైతుకి సుమారు 5000 రూపాయలు ఖర్చు తగ్గడంతో పాటు రెండు తడులు నీటిని ఆదా చేయగలుగుతున్నారని ఈ విధంగా యాంత్రీకరణ పద్ధతిలో పంటలు సాగుకు ఎంతో ఆదాయమని సాగుకు చేయవచ్చని రెడ్డీస్ ఫౌండేషన్ సీనియర్ ఏరియా మేనేజర్ తవిటినాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు అత్తులూరు లావణ్య, పాతిన శ్రీనివాసరావు, సిర్వాల కుమారి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు తన క్యాంప్ కార్యాలయం రామయ్యపుట్టుగలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 19 మందికి సుమారు రూ.14,07,503లు అందజేశారు. (ప్రభాతవార్త-కవిటి)



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

సంతబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త
గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పాఠకులను ఉద్యోగులుగా తీర్చిదిద్దే దేవాలయాలని సంతబొమ్మాళి పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు అన్నారు. సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో 58వ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రంథాలయం అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులుకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అర్జునుడు, మండల టిడిపి యూత్ అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగురు రామారావు, ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు, కానూరు ఆనందరావు, వెంకటేష్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

ఆమదాలవలస, నవంబర్ 20 (ప్రభాతవార్త)



58వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు జిల్లా గ్రంథాలయ ఉద్యమ సంస్థ కన్వీనర్ మరియు బూర్జ మండల ఉపాధ్యక్షులు బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడానికి దేశవ్యాప్తంగా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థి దశ నుండి గ్రంథాలయము దినచర్యలో భాగం చేసుకోవాలని తెలియజేశారు. ఎంఈఓ కె.ఏ.రాములు మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు అశోక్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వీటీ చౌదరి మాట్లాడుతూ పుస్తక పఠనం వార్తాపత్రికలు చదవడం వలన నాయకత్వ నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. ఈ వారం రోజులు జరిపిన పాటల పోటీలు, క్విజ్, వ్యక్తిత్వ పోటీలు, వ్యాసరచన, రంగవల్లికలు చిత్రలేఖనంలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతుల గ్రహీతలకు రోటరీ క్లబ్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జలుమూరు వెంకటేశ్వరరావు, గ్రంథాల అధికారి అన్నెపు కోటేశ్వరరావు, రోటరీ డైరెక్టర్ చాపర విజయలక్ష్మి, రిటైర్డ్ హెడ్మాస్టర్ అంపోలు సూర్యారావు, రిటైర్డ్ తెలుగు మాస్టర్ తమ్మినేని సూర్యనారాయణ, శ్రీమతి పైడిభవాని, రోటరీ డైరెక్టర్ రాజా పంతుల ప్రదీప్, పైడి కిషోర్ మాస్టారు, ఎం జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త
బసవపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె.జీవన జ్యోతి అధ్యక్షతన బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బి.సంధ్య, శాంతమూర్తిలను ఘనంగా సన్మానం చేసారు. ఎంఈఓ సప్పటి శివరాం ప్రసాద్, చిట్టిబాబు, గ్రామ పెద్ద రామారావు, యూత్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న నాయకులు

కంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త:



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంల సందర్భంగా గురువారం కంచిలి గ్రంథాలయంలో జరిగిన సభలో కంచిలి జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలక్ష్మి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుమ్మడి రామదాసు, మాజీ ఎంపీటీసీ కొత్తకోటశేఖర్, హైకోర్టు లాయర్ రత్నాల సారధి చౌదరి, వైస్ ఎంపీపీ మునకాల వీరాస్వామి, బుడ్డెపు కామేష్ రెడ్డి హాజరయ్యారు.



## ట్రై సైకిల్‌ను ఇప్పించండి... మహాప్రభో!!

రాజాం, నవంబర్ 20 ప్రభాతవార్త
రాజాం పట్టణానికి చెందిన గొర్రెల తవుడమ్మ (30) చిన్నప్పట్నుంచి అవిటితనంతో జీవిస్తుంది. అవిటి తనం కావడంతో వాళ్ళ అమ్మ సహాయంతో ప్రతిరోజు దేవాలయాలకు వెళ్లి భిక్షాటన చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తుంది. ఆమె స్వగ్రామం సాలూరు అయితే బతుకు తెరువు కోసం రాజాం వచ్చేసింది. ప్రస్తుతం ఆమె సాకలి వీధిలో ఒక చిన్న ఇంట్లో తల దాచుకుంటుంది. ప్రతిసారి బిక్షాటనకు వెళ్లడానికి ఆటోలపై ఆధారపడాల్సి వస్తుందని తెలిపింది. ప్రతిరోజు బిక్షాటనకు బయటకు రావాలంటే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని తెలిపింది. నా బాధను అర్థం చేసుకొని దాతలు, స్వచ్ఛంద సంస్థలు కానీ, ప్రభుత్వాలు కానీ నాపై చొరవ చూపి ట్రై సైకిల్ మంజూరు చేస్తారని కోరుకుంటుంది.

## గోడకు విద్యుత్ మీటర్లు



రాజాం, నవంబర్ 20 ప్రభాతవార్త
రాజాం పట్టణంలో బొబ్బిలి రోడ్డులో పైడి తల్లి గుడి ఎదురుగా ఉన్న ఓ పాడు బడిన గోడకు విద్యుత్ మీటర్‌ను అమర్చారు. ఈ మీటరు ఓ వెల్డింగ్ దుకాణానికి చెందిందని బోగట్టా. అలాగే ఆ విద్యుత్ మీటర్ నుండి ఓ కూల్‌డ్రింక్ బండికి కరెంటు సరఫరా అవుతుంది. ఆ పాడు పడిన గోడకు అమర్చిన విద్యుత్ మీటర్ సమీపంలో మానసిక వికలాంగుల పిల్లలు పాఠశాల ఉండడం విశేషం. అసలే ఏది తెలియని స్థితిలో ఉన్న మానసిక వికలాంగుల పిల్లలు దాని దగ్గరలో పాఠశాల పిల్లలు ఏమైనా అది మరిచి ఆ మీటరు ను తాకితే విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. విద్యుత్ అధికారులు డబ్బులు ఇచ్చుకో మీటర్ పుచ్చుకో అనే దోరణితో ముందుకెళ్తున్నట్లు తెలుస్తుంది. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ఆ విద్యుత్ మీటర్లను వేరే చోటుకు తరలించాలని స్థానికులు చెప్తున్నారు.



## ప్రతీ ఇంటికి తాగునీటి సరఫరాయే లక్ష్యం

రణస్థలం, నవంబర్ 20 ప్రభాతవార్త
ప్రతీ ఇంటికి తాగునీటి సరఫరాయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని రణస్థలం పంచాయతీలో గురువారం జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే కార్యక్రమానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు, సీనియర్ నాయకులు డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథం నాయుడు, బెండు మల్లేశ్వరరావు, మజ్జి వెంకటరమణ, కెల్ల హేమంత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

సరుబుజ్జిలి, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలో 58వ గ్రంధాలయాల వార్షికోత్సవాలు ముగింపు సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపీడీఓ పావని, ఈఓపిఆర్‌డి రామారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పావని మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ద వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి కే.యర్రమ్మ, స్థానిక ఎంపీటీసీ ఇల్లాకల ప్రకాష్, టీడీపీ మండల యువత అధ్యక్షులు దవల సింహాచలం, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇల్లాకల ప్రభాకర్, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైటింగ్ పనులతో ప్రమాదాలు

ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త
స్థానిక బాహుదానది నుంచి పురుషోత్తపురం వరకు 48 లక్షల రూపాయల నిధులతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సుడా ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు. ఇందుకు గాను ఎలక్ట్రికల్ కేబుల్ వేసేందుకు డివైడర్ నుంచి గత పది రోజులుగా గోతులు తవ్వుతున్నారు. ఎటువంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకుండా ముందస్తు చర్యలు లేకుండా గోతులు తవ్వుతుండడంతో విషయం తెలియక పాదచారులు, వాహన చోదకులు ప్రమాదాలకు గురౌతున్నారు. వెంటనే ప్రమాద నివారణ చర్యలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు



## ఎమ్మెల్యే చొరవతో వండువ గ్రామ రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు

-ఎమ్మెల్యే జయకృష్ణను సత్కరించిన గ్రామ ప్రజలు

వీరఘట్టం, నవంబరు 20 ప్రభాతవార్త
ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కృషి ఫలించింది. ఇటీవల మండలంలోని వండువ గ్రామ రైతుల సమస్యను జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా రెండు విడతలకు చెందిన అన్నదాత సుఖీభవ నిధులు విడుదలై రైతుల అకౌంట్లో జమయ్యాయి. వండువ గ్రామానికి చెందిన భూములు ఇనామీ భూములుగా ఉండటంతో వారికి అడంగల్ గాని వన్ బి గాని వచ్చిన దాఖలాలు లేవు. దీని కారణంగా మొదటి విడతగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కాకపోవడంతో ఎమ్మెల్యే జయకృష్ణ దృష్టికి రైతులు తీసుకువచ్చారు. దీనికి ఆయన తీవ్రంగా స్పందించి నేడు ఈ నిధులు విడుదల అయ్యేలా చేశారు. దీంతో గ్రామంలోని సుమారు 600 మంది రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందారు. దీంతో ఆయా రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. రైతులందరూ గురువారం వీరఘట్టంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి దుశ్శాలువలతో సత్కరించారు. ఎమ్మెల్యేతో ఆనందాన్ని పంచుకున్నారు. తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జయకృష్ణకు జీవితాంతం రుణపడి ఉంటామని వారంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్ వండువ గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

# శ్రీకాకుళం వార్త



## జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో పాతపట్నం మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ



పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త:
పాతపట్నం మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విద్యార్థిని మజ్జి ప్రీతి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు సెట్ శ్రీ, శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలులో కథా రచన విభాగంలో ప్రతిభ చూపి తృతీయ బహుమతి పొందారు. ముఖ్యంగా విద్యార్థిని హిందీ భాషలో కథను వ్రాసి ఉత్తమ ప్రతిభ చూపించడం పట్ల మోడల్ కళాశాల ప్రిన్సిపల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. గురవారం పాఠశాల అసెంబ్లీలో మజ్జి ప్రీతికు ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను ప్రిన్సిపాల్ రత్నకుమారి మరియు తరగతి ఉపాధ్యాయులు అప్పలరాజు చేతుల మీదుగా బహుకరించారు.

## ఆరు ట్రాక్టర్ల ఇటుక విరాళం



పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త:
పాతపట్నం శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు వీరారపు సీతారామస్వామి ఆరు ట్రాక్టర్లు ఇటుక లోడ్లును గురువారం విరాళంగా ఇచ్చారు. దాతలు అభివృద్ధి కార్యక్రమములో పాలు పంచుకోవాలని ఆలయ కమిటీ ఛైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనుమంచిపల్లి శ్రావణి, ఉమాశంకర్ మిశ్రో, ఆలయ సిబ్బంది సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థి నిజాయితీ

### 2 తులాల గోల్డ్ చెయిన్ బాధితునికి అప్పగింత

ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి గొల్లవీధికి చెందిన రోహిత్ పూరి అనే విద్యార్థి తన నిజాయితీని చాటుకున్నాడు. తనకు దొరికిన రెండు తులాల గోల్డ్ చెయిన్‌ను బాధితునికి అప్పగించాడు. అదే వీధికి చెందిన మాజీ సైనికోద్యోగి దక్కత విశ్వనాధ రెడ్డి మెడలో ఉన్న గోల్డ్ చెయిన్ పడిపోయింది. రెండు రోజులుగా వెతుకుతున్నా దొరకలేదు. అదే వీధికి చెందిన లోకనాథ్ పూరి కుమారుడు రోహిత్ పూరి తనకు దొరికిన గోల్డ్ చెయిన్‌ను అతనికి అప్పగించాడు. సుమారు 3లక్షల రూపాయలు విలువ చేసే గోల్డ్ చెయిన్‌ను అప్పగించడం పట్ల ఎమ్మెల్యే బెందాళం అశోక్ తన నివాసంలో విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి ఉన్నారు.

## కొండపోలమ్మ కాలనీ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక



ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త
మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 20వ వార్డు కొండపోలమ్మ కాలనీలో సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. కొండపోలమ్మ సమాఖ్య నూతన ఎన్నిక ప్రక్రియ వార్డు ఇన్‌చార్జ్ సుభాష్ రౌళో సూచనల మేరకు నిర్వహించారు. సీఓ సంతోష్‌కుమార్, ఆర్‌సి రవికుమార్‌లు ఎన్నిక నిర్వహించారు.

## విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎంఈఓ



సీతంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సీతంపేట శాఖా గ్రంథాలయంలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం ముగింపు కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, డ్రాయింగ్ ముగ్గులు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి ముడిదాన ఆనందరావు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు ఎం.శివకుమార్, అభిమన్యు, వెంకట రత్నం, గౌరీ శంకర్ స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్‌బాబు, సహాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బొలిశెట్టి నాగమణి కుటుంబ సభ్యులకు పరామర్శ



పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, ప్రస్తుత జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ సతీమణి బొలిశెట్టి నాగమణి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో విశాఖపట్నంలోని వారి గృహమునందు స్వర్గస్తురాలైన ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని పాతపట్నం నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు బి.నారాయణమూర్తి తెలియజేసారు.

## సిటిజన్ ఈకేవైసీ తప్పనిసరి

ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త
మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పౌరులందరూ సిటిజన్ ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని చెప్పారు. 2019 హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఉండి ఇప్పటి వరకు ఈకేవైసీ కాని వారు వార్డు సచివాలయం సిబ్బంది మొబైల్ అప్లికేషన్‌లో ఈకేవైసీ చేసుకోవాలని, ఆధార్ నెంబర్‌కు లింక్ ఉన్న మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటిపి ద్వారా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల బదిలీకి ఈకేవైసీ తప్పనిసరి అని తెలిపారు.

## అచ్చుతాపురంలో వైకాపా కోటి సంతకాల సేకరణ



పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త:
పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని అచ్చుతా పురంలో గురువారం వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యం లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను తీసుకువస్తే చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందని ద్రాక్షగా మార్చిందని ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, వైకాపా నాయకులు ఏనుగుతల సూర్యం, నారాయణరావు, వరదరాజు, మోహన్, ఫాల్గుణ, వంశీ, వైకాపా శ్రేణులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## చీటింగ్ మరియు నకిలీ అపాయింట్మెంట్ లెటర్స్ కేసులో వ్యక్తి అరెస్టు

పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త:
పాతపట్నం మండలం బొమ్మిక గ్రామానికి చెందిన యడ్ల ప్రవీణ్ కుమార్, సాయికుమార్‌లకు ఉద్యోగాలు వేయిస్తానని సారవకోట మండలం చిన్న గుజ్జువాడ గ్రామస్తులు ప్రస్తుతం శ్రీకాకుళం విశాఖ ఏ కాలనీలో నివాసం ఉంటున్న కొండాల లోకేశ్వరరావు అనే వ్యక్తి నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్స్ తయారు చేసి బాధితులు వద్ద నుండి 8 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసిన కేసులో సదరు కొండాల లోకేశ్వరరావును అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా పాతపట్నం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారని పాతపట్నం ఎస్ఐ కె.మధుసూదనరావు తెలిపారు.

